JEE ADV. - 2022
ఆలిండియా ఓపెన్ కేటగిరీలో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!
ఓపెన్ కేటగిరీలో 10లోపు నారాయణ టాప్ ర్యాంకులు
1 2 4 8 10
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-9-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 223, పేజీలు : 12 వెల : 6.50

JEE ADV. - 2022
జెఈఈ అడ్వాన్స్‌డ్ ఆలిండియా ఓపెన్ కేటగిరీలలో
10లోపు 5 ర్యాంకులతో,
100లోపు 23 ర్యాంకులతో,
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

## JEE-ADV. 2022 OPEN CATEGORY

ఆలిండియా 1st & 2nd ర్యాంక్స్
టాప్ 10లో 5 ర్యాంకులు, అంటే 50% టాప్ 10 ర్యాంకులు.
టాప్ 12లో 7 ర్యాంకులు అంటే 60% టాప్ 12 ర్యాంకులు.
టాప్ 100లో 23 ర్యాంకులు అంటే 23% టాప్ 100లో ర్యాంకులు

జాతీయస్థాయిలో
ఒక్క నారాయణ కే ఇది సాధ్యం
వేరెవ్వరికి అందనిది ఈ విజయం
నారాయణతో పోటీపడ్డ అందరికీ ఇది గుణపాఠం



1st AIR
RK. SHISHIR
HT.No: 1033118
OPEN CATEGORY
2 YRS. CLASSROOM PROGRAMME
NARAYANA SCHOOL STUDENT

I am Shishir. I secured AIR 1 in IIT JEE Advance. I am really proud and happy of this achievement. I was happy after seeing the delight in my parents faces. This is possible due to Narayana, their microschedule, error analysis are very crucial. They even have very good teaching and administrative staff. The teachers made me understand the concepts in a very easy and simple manner. They taught the value of hard work and how to solve hard questions. I am really greatful to Narayana. They have made me acheive a wonderful rank.
R.R. Shishir
Shishir

I am Lohith Reddy Polu. I secured second rank in JEE Advanced 2022. I have studied in Narayana from class 11 and I received my school education from Viswabharathi, Gudivada. I owe my success to my parents and teachers. I use to study for 10-12 hours during my preparation. I strictly followed the Instructions given by my teachers and mentors. Teachers provide a major role in my success. They teach everything from basics. I always kept my goal to get better rank than my Brother who secured AIR 5 in JEE Advance 2021. Writing more number of Exams helped me greatly throughout my preparation.
Lohith

2nd AIR
LAKSHMI SAI LOHITH REDDY
HT No. 6077384
OPEN CATEGORY
2 YRS. CLASSROOM PROGRAMME

OPEN CATEGORY
2 YRS. CLASSROOM PROGRAMME
4 AIR
NARAYANA SCHOOL STUDENT
V. SAI SIDDHARTH
HT No. 6092069

OPEN CATEGORY
2 YRS. CLASSROOM PROGRAMME
8 AIR
NARAYANA SCHOOL STUDENT
DEERAJ K
HT No. 6091299

OPEN CATEGORY
2 YRS. CLASSROOM PROGRAMME
10 AIR
NARAYANA SCHOOL STUDENT
GNANA MAHESH
HT No. 5044295

## అన్ని క్యాటగిరీలలో నారాయణ సాధించిన ఆలిండియా 10 లోపు ర్యాంకులు 18

1 1 1 2 2 2 4 4 4 5 5 6 7 7 8 8 10 10

## కొన్ని సంస్థలు జోన్ వారి ఫలితాలు ప్రకటిస్తున్నాయి తల్లిదండ్రులారా మోసపోవద్దు

JEE ADV. 2022 ఓపెన్ క్యాటగిరి 100 లోపు ర్యాంకులు

| AIR | Name | HT No. |
|---|---|---|
| 11 | DEEVYANSHU MALU | 5021237 |
| 12 | NANDAN MANJUNATH | 6082339 |
| 17 | ARIHANT VASHISTA | 1072753 |
| 21 | HARISH KUMAR | 2021562 |
| 26 | OJAS MAHESHWARI | 1072025 |
| 33 | M VENKATA SAI MUKHESH | 6092383 |
| 40 | BOYA HAREN SATHVIK | 1036088 |
| 43 | KUKUDALA SAI ADITYA | 6085407 |
| 44 | AVANAGANTI AKSHATH REDDY | 6081157 |
| 58 | KANISHK SHARMA | 4033132 |
| 59 | SAMBHAV JAIN | 2044235 |
| 61 | ANUMALASETTY VARSHITH | 6025095 |
| 74 | HARSHAL SINGH SINDAL | 1072486 |
| 77 | ANIKET CHATTOPADHYAY | 6087454 |
| 79 | MAHESH KUMAR V | 1027329 |
| 81 | ARNAV JAIN | 1074360 |
| 82 | T S S BRUHADEESWAR REDDY | 6079224 |
| 86 | PAIDEMARRY SAI KAMAL | 6076339 |

NUMBER OF STUDENTS QUALIFIED 3402

SRAMAYEVA JAYATHE
నారాయణ విద్యాసంస్థలు

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice


JEE ADV. 2022 ఆల్ కేటగిరీ 100 లోపు ర్యాంకులు
1 SHISHIR R.K HT No. 1033118
1 V SAI SIDDHARTHA HT No. 6092069
1 OJAS MAHESHWARI HT No. 1072025
2 LAKSHMI SAI LOHITH REDDY P HT No. 6077384
2 GNANA MAHESH.VETCHA HT No. 5044295
2 B.GIRISH HT No. 6086033
4 V SAI SIDDHARTHA HT No. 6092069
4 AKSHATH REDDY A HT No. 6081157
4 VISHAL NAIKMALOTH M HT No. 6090048
5 U.ASHISH RANA HT No. 6137244
5 P. MANI RAJ HT No. 6076234
6 B HAREN SATHVIK HT No. 1036088
7 K SAI ADITYA HT No. 6085407
7 DHYEYA VAKKALAGADDA HT No. 6036010
8 DHEERAJ K HT No. 6091299
8 SNEHITH REDDY PODDUTURI HT No. 6078017
10 GNANA MAHESH.VETCHA HT No. 5044295
10 G V KRISHNA SAI SURESH HT No. 6036358
11 DEEVYANSHU MALU HT No. 5021237
11 MITHILA BANOTH HT No. 6086034
12 NANDAN MANJUNATH I HT No. 6082339
12 CH.PAVAN KUMAR HT No. 6025173
14 T SHREYAS REDDY HT No. 6082309
15 SRI RAM S HT No. 6089476
17 ARIHANT VASHISTA HT No. 1072753
17 M.SAI NIKHIL HT No. 6094074
19 CH.VARUN HT No. 6122136
21 HARSH KUMAR HT No. 2021562
21 MADHAV VUTKOORI HT No. 6084363
21 A.AMRESHWAR HT No. 6078003
22 SOURABH SUNIL ARGE HT No. 6097126
26 OJAS MAHESHWARI HT No. 1072025
26 M. LOKESH HT No. 6130160
28 ARPIT ANIL AGRAWAL HT No. 2043425
33 VENKATA SAI MUKHESH M HT No. 6092383
33 KRISH JOHNSON HT No. 1034190
38 KRISHNA TEJA SANDEEP V HT No. 6092038
38 J.UDAY KARTHIK HT No. 6089421
40 B HAREN SATHVIK HT No. 1036088
40 SAI BHANU TEJABADUGU B HT No. 6025222
40 MOURYA HT No. 7006004
43 SAI ADITYAK K HT No. 6085407
43 PANKAJ NATHV V HT No. 6086059
43 SAI DISHANTH BANOTH HT No. 6076241
44 AKSHATH REDDY A HT No. 6081157
44 VENKATESH AKULA HT No. 6079382
44 JATIN CHOWHAN HT No. 6076254
45 M PRAVEEN HT No. 6079460
49 TAPATYESH PANCHAJANYA J HT No. 6034217
54 BLOOMY KATTUPALLI HT No. 6036381
58 KANISHK SHARMA HT No. 4033132
59 SAMBHAV JAIN HT No. 2044235
59 ANUDEEP GANNOJU HT No. 6076325
60 JWALA LIKHITHA REDDY M HT No. 6039160
61 VARSHITH.A HT No. 6025095
61 S.RISHITHA HT No. 6100189
62 CHAITANYA SAI TEJA GANIPA HT No. 5051069
66 R.SREEVASTHAV HT No. 6130035
67 ABRAR SYED HT No. 6092214
69 DILEEP KUMAR SIRIPURAM HT No. 6098128
69 ANGATI JOHN BANYAN HT No. 6037436
74 HARSHAL SINGH SINDAL HT No. 1072486
76 BANOTH RAKESH HT No. 6115105
77 ANIKETH CHATTOPADYAY HT No. 6087454
77 B.SHIVANI HT No. 6090039
79 V MAHESH KUMAR HT No. 1027329
79 NAGA SASIBHUSHAN Y HT No. 6023042
81 ARNAV JAIN HT No. 1074360
81 SAI SPOORTHI MUNNANGI HT No. 6037427
82 T S S BRUHADEESWAR REDDY HT No. 6079224
82 M BHAVESH CHOWDARY HT No. 6033122
84 YASWATH SAI.VALETI HT No. 5050028
84 C V PAVANEESWAR REDDY HT No. 6079040
86 P.SAI KAMAL HT No. 6076339
86 SARAT VAMSI D HT No. 5048305
86 AMRUTH RAJ MEDIKONDA HT No. 6033300
87 PRIYANKA.AMITI HT No. 5047095
88 A.SRIKAR HT No. 6079101
91 TOUSIF AHAMADP P HT No. 6025153
94 PRAVEEN KUMAR REDDY P HT No. 6037005
96 SAI SRINIVAS SRIKANTAM HT No. 6038342
97 JEEVAN.M HT No. 6023020
97 VISLAVATH. VIJAYENDRA HT No. 6093355
98 VISWA SAI HAVISH R HT No. 6036266
99 D V V JAYANTH KUMAR REDDY HT No. 6076284
100 ARAVIND GAVINIKADI HT No. 6090094
many more...
BELOW 10 ALL CAT. 18
BELOW 100 ALL CAT. 92
BELOW 1000 ALL CAT. 612
INDIA'S BIGGEST TALENT HUNT EXAM
NSAT
NARAYANA SCHOLASTIC APTITUDE TEST
• APPEAR • ASSESS • ACHIEVE
for classes I to XII students
N-SAT OFFLINE EXAM
12 & 20 NOV 2022
N-SAT ONLINE EXAM
OCT 2022 26 27 28 29 30
2 3 4 5 6 NOV 2022
*WIN A TRIP TO NASA *5 STUDENTS WILL WIN A TRIP TO NASA
JEE-MAIN & ADV.
REPEATER / LONGTERM
NEW BATCH
CLASSES COMMENCE
ON 15-9-2022
SCAN QR CODE
FOR TOPPERS
TESTIMONIALS
UPTO 100% SCHOLARSHIP*
NO EXAMINATION FEE
SCHOLARSHIP* WORTH OF CRORES
BOARDS BOOSTER CAPSULE for CLASSES VII - XII
OLYMPIAD CAPSULE for CLASSES VII - IX
NTSE CAPSULE for CLASS X
SRAMAYEVA JAYATHE
నారాయణ
విద్యాసంస్థలు
Call: 1800 102 3344
SUBSCRIBE
www.narayanagroup.com
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice
drusya




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-9-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 223, పేజీలు : 12 వెల : 6.50






ఆసియాకప్ విజేత శ్రీలంక -'ఆట'లో


## తెలుగు సినీ నటదిగ్గజం

# కృష్ణంరాజు ఇకలేరు



### ప్రధాని, కెసిఆర్, జగన్, చిరంజీవి ప్రభృతుల నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 11:** రెబల్ స్టార్ కృష్ణంరాజు మరణం పట్ల రాజకీయ ప్రముఖులు,సినీనటులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సినీనటుడిగానే కాకుండా,కేంద్ర మంత్రిగా కృష్ణంరాజు తనదైన ముద్ర వేశారని రాజకీయ ప్రముఖులు కొనియాడారు. కృష్ణంరాజు నటకౌశలాన్ని రాబోయే తరాలు గుర్తుంచుకుంటాయని సమాజసేవలోనూ ఆయన ముందుండేవారని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ఆయన కుటుంబ సభ్యులకు సం తాపం తెలిపారు. కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు గవర్నర్ తమిళిసై ప్రగాఢ సానుభూతి తెలిపారు. రెబల్ స్టార్ కృష్ణంరాజు మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం తెలి పారు. కృష్ణంరాజు పార్థీవ దేహా నికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బం డి సంజయ్ నివాళులర్పిం చారు. పార్టీకి నిస్వార్థంగా

≫10

**దాదాపు 5 దశాబ్దాలుగా చలన చిత్ర 'రెబల్ స్టార్'**

భక్తకన్నప్ప, మనవూరి పాండవులు, అమరదీపం, బొబ్బిలి బ్రహ్మన్న వంటి హిట్ చిత్రాలతో ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం

దీర్ఘ అస్వస్థతతో ఆస్పత్రిలో కన్నుమూత

నేడు మెయినాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**హైదరాబాద్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త:** టాలీవుడ్ ప్రముఖ నటుడు రెబల్ స్టార్ కృష్ణంరాజు (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 3.25కు తుది శ్వాస విడిచారు. కృష్ణంరాజు మధుమేహం, పోస్టు కొవిడ్ సమస్యతో బాధపడుతున్నారని, కార్డియాక్ అరెస్ట్ వల్లచనిపోయారని డాక్టర్లు వెల్లడించారు.కాగా కృష్ణంరాజు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరులో 1940లో జనవరి 20న

≫10



ఆదివారం కెజిహెచ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి విడదల రజని

# డాక్టర్లూ! 'టైమ్' పాటించండి

### కెజిహెచ్‌లో క్యాజువాలిటీ, భావనగర్ వార్డుల్లో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి రజని

**ఆరోగ్య మిత్ర నర్సులు 24x7 అందుబాటులో ఉడాలని సూచన**

**విశాఖపట్నం, సెప్టెంబరు11, ప్రభాతవార్త :** వైద్యులందరూ సమయ వేళలు పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులందరినీ అత్యుత్తమ వైద్య సేవలందించాలని జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం వైద్య విద్యశాఖా మంత్రి విడదల రజని వైద్యులకు సూచించారు. ఆదివారం సాయంత్రం మంత్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ లతో కలిసి కేజీహెచ్ ఆసుపత్రిలో అకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా క్యాజువాలిటీ వార్డుకు చేరుకుని ఓపి సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యాజువాలిటీ వార్డులో కలియ తిరు గుతూ అక్కడఉన్న అత్యవసర రోగులను, వారికి అందుతున్న సేవలను అడిగి

≫10

# ఇంటింటికి రక్షిత నీరు

**•నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ •24 నాటికి గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి •ఆక్వా రంగం అభివృద్ధికి చర్యలు: సిఎం జగన్**



**విజయవాడ,సెప్టెంబరు11 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాల్లో మంచినీటి సమస్యల పరిష్కారణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా చర్యలను చేపట్టింది. కార్యచరణ చేపట్టింది. ప్రతి ఇంటికి కుళాయి సదుపాయాన్ని కల్పించడంతో పాటు, సురక్షితమైన నీటి అందించేందుకు ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టింది.ఇప్పటికే జలజీవన్ మిషన్ కింద మంచి నీటి సదుపాయాల కోసం రూ.8,417 కోట్లును ఆయా ఆర్థిక సంవత్సరాల వారి పూర్తి చేసేందుకు అడుగులు వేస్తోంది.2024 నాటికి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేస్తోంది.అవసరమైన చోట రక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటు చేసింది. మంచినీటి వ్యవస్దను పటిష్ఠం చేసే క్రమంలో సీఎం జగన్ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.పంచాయతీలు,మున్సి పాలిటీలు,నగరపాలక సంస్థల్లో మంచినీటి సరఫరాపై దృష్టి పెట్టాలని ఆదేశాలు ఇస్తున్నారు.రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి ఎద్దడి అనేది తలెత్తకుండా ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ ప్రణాళిక అమలులో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.


కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇందులో సగం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తుంది.రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 95,66,332 ఇళ్ళు ఉండగా వీటిలో 31,93,400 ఇళ్ళకు మాత్రమే ఇప్పటి వరకు మంచినీటి కుళాయిలున్నట్లు అంచనా!.మిగిలిన 63,72,932 ఇళ్ళకు వచ్చే ఆర్థికసంవత్సరాల్లో జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి సాకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పథకానికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ వద్ద ఇప్పటికి రూ.976 కోట్లు అందుబాటులో ఉన్నట్లు సమాచారం., ఈపథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడిగా మరో రూ.1,581 కోట్లు కేటాయించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో కలిపి వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకానికి రూ.8,417 కోట్లు కేటాయింపులు జరుగుతాయని అధికారిక అంచనా.మొత్తంగా ఈ పథకానికి రూ.10,974 కోట్లు వ్యయం చేయాల్సి వుంటుంది. ఇందుకు అనుగుణం చేపడుతున్న చర్యలన్ని ప్రణాళికా బద్ధంగా జరగాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు.గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా లేనందు వలన ప్రజలు తప్పని సరి పరిస్దితులు కలుషిత నీరు తాగుతున్న పరిస్థితులకు స్వస్తి చెప్పాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు,జలజీవన్ మిషన్ పరధిలోనే కాకుండా మంచినీటి వ్యవస్దను మరింత పటిష్ఠంగా అమలు చేసే దిశలో ఇరిగేషన్ ప్రాజెక్టులను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల్లో ఎట్టి పరిస్దితుల్లో మంచినీటి ఎద్దడి ఉండకూడదన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే అధికంగా ఉన్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎక్కడిక్కడ ప్రత్యామ్నయ మంచినీటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.

మంచినీటి బోర్లను అదనంగా వేయాలన్నారు. రిపేర్లులో వున్న బోరుల స్ధానంతో కొత్తవి అందుబాటు లోకి తీసుకుని రావడంతో పాటుగా, హెడ్స్ లేని బోర్లుకు వాటిని ఏర్పాటు చేయాలన్నారు. సంప్‌వేల్స్‌ను క్లోరినేషన్ చేయించాలన్నారు.కరోనా వైరస్ మళ్లీ అధికమవుతున్నట్లుగా నివేదికలు వస్తున్న నేపథ్యంలో వ్యాక్సినేషన్ ప్రక్రియను ముమ్మరం చేయాలన్నారు. గ్రామీణ ప్రాథమిక వైద్యఆరోగ్య వ్యవస్దను పటిష్ఠంగా అమలులోకి తీసుకుని రావాలన్నారురక్షిత మంచినీటి పథకాల అభివృద్ధి,మంచినీటి నిల్వల పనులు సత్వరం జరగాలని.పల్లెప్రాంతాల్లో ప్రతి ఇంటికి మంచినీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలులో జాప్యం జరుగకూడదన్నారు.గ్రామీణ ప్రాంతంలో మంచినీటికి కటకట ఉండకూడదనే లక్ష్యంతో రూ.10,974 కోట్లును కేటాయించినట్లు వివరం

≫10

## అసెంబ్లీలో బిఎసి సభ్యుల నియామకం

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ బీఏసీ సభ్యులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నియమించారు.సభా నిర్వహణ, చర్చాంశాలు తదితరాలపై బిఏసి అసెంబ్లీ సమావేశాలకు సందర్భంలో నిర్ణయం తీసుకుంటుంది. స్పీకరు అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. కీలకమైన ఈ కార్యనిర్వాహణ సలహా కమిటీ సభ్యులుగా గతంలో కురసాల కన్నబాబు, అనిల్ కుమార్ వ్యవహరించే వారు.మంత్రిమండలి మార్పు నేపథ్యంలో వారి స్దానంలో కొత్తగా మం త్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,.జోగి రమేష్‌లకు సీఎం జగన్ అవకాశం కల్పించారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 15 నుంచి ప్రారంభమవు తాయి. శాసనసభ 15వ తేది ఉదయం 9గం టలకు,శాసన మండలి ఉదయం 10గంటలకు శాసనమండలి ప్రారంభమవుతాయి అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి.



## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 61.36 కోట్లు |
| మరణాలు | 65.16 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 5072 |
| మరణాలు | 7 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 88 |
| మృతులు | 0 |

# జెఇఇలో తెలుగు కళ

### టాప్ టెన్‌లో ఐదుగురు తెలుగు విద్యార్థులే

### ఆలిండియా 2, 4, 6, 8, 10 ర్యాంకులు

**బాంబే జోన్‌కు చెందిన విదార్థి శిశిర్‌కి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్**

**అడ్వాన్స్డ్ ఫలితాలు ప్రకటించిన ఐఐటి బాంబే**

**నేటి నుంచి జోసా రిజిస్ట్రేషన్లు ప్రారంభం**

**23 ఐఐటిల్లో 16,598 సీట్లకు కౌన్సెలింగ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జెఇఇ)-2022 అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తాచాటారు. టాప్-10లో ఐదుగురు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్‌లను సాధించారు. ఆలిండియా 2, 4, 6, 8, 10 ర్యాంకులను సాధించారు. ఆలిండియా 2వ ర్యాంక్‌ను పోలు లక్ష్మిసాయి లోహిత్‌రెడ్డి, 4వ ర్యాంక్‌ను వంగపల్లి సాయి సిద్ధార్త్, 6వ ర్యాంక్‌ను పోలిశెట్టి కార్తికేయ, 8వ ర్యాంక్‌ను కె దీరజ్, 10వ ర్యాంక్‌ను జ్ఞాన మహేష్ సాధించారు. ఇక ఆలిండియా మొదటి ర్యాంక్‌ను బాంబే జోన్‌కి చెందిన ఆర్‌కే శిశిర్ సాధించాడు. బాలికల విభాగంలో ఢిల్లీ జోన్‌కి చెందిన తనిష్క కబ్రా ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించింది. జెఇఇ-2022 అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఐఐటీ బాంబే ఆదివారం ప్రకటించింది. జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలువిడుదలైన నేపథ్యంలో నేటి(సోమవారం) నుంచి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, కేంద్ర ప్రభుత్వ ఆర్తిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం జాయింట్ సీట్ అలకేషన్ అధారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనుంది. దేశంలోని 23ఐఐటీల్లో మొత్తం 16,598 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో బాలికలకు 1567సీట్లను సూపర్ న్యూమరరీ కింద కేటాయిస్తారు. ఐఐటీల్లో అత్యధికంగా మెకానిక్ ఇంజనీరింగ్‌లో 2129 సీట్లు అందబాటులో ఉన్నాయి. దేశ వ్యాప్తంగా ఆగస్టు 28న జెఇఇ-2022 అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు 1,60,038 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో పరీక్షకు 1,55,538 మంది హాజరయ్యారు. వారిలో 40,712 మంది అర్హత సాధించినట్టు ఐఐటీ బాంబే ప్రకటించింది. ఫలితాల్లో బాంబే జోన్‌కి చెందిన ఆర్‌కే శిశిర్ 360 మార్కులకుగానూ 314 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంక్‌నుసాధించాడు. బాలికల విభాగంలో ఢిల్లీ జోన్‌కి చెందిన తనిష్క కబ్రా 360 మార్కులకు గానూ 277 మార్కులను సాధించి ఆలిండియా మొదటిర్యాంక్‌ను సొంతం చేసుకుంది. పరీక్షకు బాలురు 1,24,914 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,21,930 మంది పరీక్షకు హాజరయ్యారు.. వారిలో 34,196 మంది అర్హత సాధించారు. ఇక బాలికల విషయంఓ 35,124 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 33,608 మంది పరీక్షకు హాజరయ్యారు.

23 ఐఐటీల్లో 16,598 సీట్లు, 31 ఎన్ఐటీల్లో 23,994 సీట్లు.. 26 ఐఐఐటీల్లో 7126 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 6,759 సీట్లుఅందుబాటులో ఉన్నాయి. వీటిలో మహిళలకు సూపర్ న్యూమరరీ కోటా కూడా అమలు కానుంది. ఐఐటీల్లో 1,567 సీట్లు.. ఎన్ఐటీల్లో 749 సీట్లు, ఐఐఐటీల్లో 625 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఆర్కిటెక్చర్ కోర్సులకు సంబంధించిన అభ్యర్థులు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టుకు 11,12 తేదిల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంటుంది. వీరికి సెప్టెంబర్ 14న ఏఏటీ పరీక్షను నిర్వహించనున్నారు. వారి ఫలితాలను సెప్టెంబర్ 17న విడుదల చేయనున్నారు.

# కొండపై గదులు గగనమే!




### పెరిగిన సిఫార్సు లేఖల తలనొప్పి

### 50 శాతం ఆన్‌లైన్ ముందస్తు బుకింగ్

**భక్తుల కోసం తిరుమలలో ఏడువేలుపైగా గదులు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు పెద్దపీటవేస్తున్నామని చెప్పే ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి పెద్దలు అందుకు భిన్నంగా రోజువారీగా భక్తులకువసతి కల్పనలో సిఫార్సు లేఖలుపదుల సంఖ్యలో పంపుతుండటంతో అధికారులకు తలనొప్పి వ్యవహారంగా తయారైంది. ఉన్న తక్కువ గదుల్లో చాలావరకు పాలకమండలి పెద్దలు 30మంది వరకు ఒక్కొక్కరు ఐదారు సిఫార్సు లేఖలు తమ అనుచరులకు ఇచ్చేస్తుండటంతో ఏమి చేయాలనే అంతర్మధనం టిటిడి అధికారుల్లో వ్యక్తమవుతోంది. వదలమంటే పాముకు కోపం కరవమంటే కప్పకు శాపం అనేచందంగా టిటిడి వసతికల్పన విభాగం అధికారుల తీరుమారిందనే అసహనం వ్యక్తమవుతోంది. వచ్చిన ప్రతి భక్తుడు కూడా టిటిడి పాలకమండలితోబాటు ప్రజాప్రతినిధులు, రాజ్యాంగపరిధిలోని ఉన్నతాధికారుల నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తుంటారు. తమకు మంచి గది కేటాయిస్తే చాలని భక్తులు ఆశిస్తుంటారు. అయితే తొలిప్రాధాన్యతగా పాలకమండలి పెద్దల సిఫార్సులకే టిటిడి అధికారులు గదులు కేటాయించేందుకు తలమునకలవుతుంటారనేది టిటిడి వర్గాల్లో చర్చసాగుతోంది. తిరుమలలో మొత్తం 7వేలకు పైగా గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు, ముఖ్యులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో 670గదులు, ముఖ్యులతోబాటు సామాన్య భక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్‌ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో భక్తులకు కేటాయించారు. ఇక మిగిలిన గదులు రోజు తిరుమలకు వచ్చిన భక్తుల్లో పాలకమండలి పెద్దల సిఫార్సు లేఖలకు తొలిప్రాధాన్యతనివ్వాల్సి వస్తోందనే చర్చ ఉంది. ఇక కేంద్ర,రాష్ట్ర మంత్రులతో బాటు ఇతర ఉన్నతాధికారుల సిఫార్సు లేఖలకు రెండవ ప్రాధాన్యతగా ఉంటుంది. ఇతర రాష్ట్రాలకుచెందిన మంత్రులు,ఎమ్మెల్యేలు, ఉన్నతా ధికారుల లేఖలు కూడా గదుల కోసం తీసుకువస్తుంటారు. అవసరాన్ని

≫10

# ఆర్‌టిసి బస్సును ఢీకొన్న ఇన్నోవా




ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఇన్నోవా

### ఇద్దరు అక్క, చెల్లెళ్ల మృతి; ముగ్గురి పరిస్థితి విషమం

**తలుపుల, సెప్టెంబరు11 ప్రభాతవార్త:** మండలపరిదిలోని బత్రేపల్లి సమీపంలో గల రెక్కమాను క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.కదిరి నుండి పులివెందుల గండికోటకు విహారయాత్రకు వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందినవారు ఇన్నోవా కారులో వెళ్తుండగా రెక్కమాను వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఇద్దరు మృతి చెందగా,ముగ్గరి పరిస్థితి విషమం కావడంతో బెంగుళూరుకి తరలించారు.స్వల్ప గాయాలెన వారిని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వివరాలలోకి వెళితే కదిరి పట్టణం 24వ వార్డుకు చెందిన 10మంది విహార యాత్రకు కడప జిల్లా గండికోటకు వెళ్తుండగా తలుపుల మండలం బత్రేపల్లి సమీపంలోని రెక్కమాను క్రాస్ వద్ద పులివెందుల నుండి కదిరికి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో తహశిన్(10),సల్మా (20) అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురు సఫా,అహమ్మద్,హుస్సేన్‌కు తీవ్ర గాయాలు కావడంతో బెంగుళూరుకు తరలించారు.మిగతా వారికి స్వల్ప గాయాలు కావడంతో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్,ఐ మగ్బుల్‌బాష తెలిపారు.

వార్త

వాదనలో మహాబలమైన సాధనం మౌనం.

-డబ్ల్యు ఎమర్సన్

# నియంత కిమ్ మరోసారి 'అణు'సవాల్!

ప్రపంచదేశాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ఆధునిక నియంతగా ప్రాచుర్యం పొందుతున్న ఉత్తర కొరియా అధినేత కిమ్‌జాంగ్‌ఉన్ ఎట్టకేలకు అణ్వాయుధాలపై తన వైఖరిని ప్రకటించేసారు. అమెరికాతో తమకు యుద్ధభయాలున్నాయని, ఏక్షణంలో అయినా తమపై దాడిచేసి ఆక్రమించుకునే ప్రమాదం లేకపోలేదని అందువల్లనే యుద్ధం అంటూ వస్తే అణ్వాయుధాలను ప్రయోగించేందుకు అందుకు పార్లమెంటు ఆమోదం కూడా అవసరం లేకుండా తమ దేశ రక్షణకోసం అణ్వాయుధాలను ప్రయోగించేవిధంగా పార్లమెంటులో ఆమోదింపచేసుకున్నారంటే కిమ్ భవిష్యత్తులో తమ దేశ పరిరక్షణ పేరిట తనకు శత్రుదేశాలుగా భావిస్తున్న వాటిపై వీటిప్రయోగం చేసినా ఆశ్చర్యపోనవసరంలేదు. పైగా అమెరికా లాంటి శక్తివంతమైన దేశాన్ని ఎదుర్కొనాలంటే అణ్వాయుధాలు తప్పనిసరి అని బహిరంగంగానే ప్రకటించారు. ఓపక్క పొరుగుననే ఉన్న దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న ఈ నియంత అధ్యక్షుడు చివరకు అమెరికాకు సైతం హెచ్చరికలు జారీచేసి అణ్వాయుధ సంపత్తిని పెంచుకోవడం ప్రారంభించారు. దేశంలో ఆర్థికవ్యవస్థ నిర్వీర్యం అవుతోంది. నిత్యావసరాలకోసం ప్రజలు సతమతం అవుతున్నారు. అయినా కూడా కిమ్ తన మొండిపట్టును వీడటంలేదు. అణ్వాయుధాలను ఎప్పటికప్పుడు బలోపేతం చేస్తున్నాడు. ఖండాంతర క్షిపణులు సైతం ప్రయోగించేందుకు వెనుకాడబోమని అమెరికాను దృష్టిలో ఉంచుకునే ఆయన హెచ్చరికలు చేస్తున్నారు. ఓపక్క ఇటు రష్యా,అటు చైనాలతో దోస్తీని కొనసాగిస్తున్న కిమ్ ఉక్రెయిన్‌పై దండయాత్రలో కూడా రష్యాకే మద్దతిచ్చి అమెరికా, ఇతర నాటోదేశాలకు కంట్లో నలుసుగా మారారు. కిమ్ దుందుడుకు చర్యలను కట్టబెట్టేందుకు అణ్వాయుధ వ్యాప్తిని కట్టడిచేసేందుకు అమెరికా చర్చలకు సైతం ముందుకువచ్చింది. దక్షిణకొరియాలో అమెరికా రాయబారిగా పనిచేసిన సుంగ్‌కిమ్‌ను దూతగా నియమించింది. అమెరికా తరపురాయబారిగా ఆయన్నే ప్రకటించింది. ఈ చర్చలు ప్రారంభం కావడానికి ముందే కిమ్ మరికొన్ని క్షిపణులను ప్రయోగించారు. వీటన్నింటినీ దక్షిణకొరియా సముద్రజలాలే లక్ష్యంగా చేసుకుని ప్రయోగించారు. అందుకు కారణం కూడా లేకపోలేదు. దక్షిణ కొరియా సముద్రజలాల్లోనే అమెరికా మిలిటరీ స్థావరాలున్నాయి. సైన్యంతోపాటు అత్యాధునిక ఆయుధ సంపత్తిని అక్కడ మొహరింపచేసిన సంగతి తెలిసిందే. గతంలో ట్రంప్‌తో జరిగిన రెండు విడతల చర్చల్లోకూడా ఈ స్థావరాలను మొత్తం ఖాళీచేయాలని కిమ్ షరతు విధించారు. రెండు విడతలుగా జరిగిన ట్రంప్ కిమ్ చర్చల్లో అణ్వాయుధ తయారీని నిలిపివేయాలన్న ప్రధాన షరతులు ఉన్నాయి. అలాగే ఉత్తరకొరియాపై ఆంక్షలు ఉపసంహరించేందుకు అణ్వాయుధ తయారీయే కీలకమని కూడా అప్పట్లో ట్రంప్ ప్రకటించారు. దక్షిణకొరియా మధ్యవర్తిగా ఆదేశాధినేత మూన్‌జాయ్ ఇన్ దౌత్యంతోనే ఆనాడు రెండువిడతలుగా చర్చలుజరిపారు. అణ్వాయుధ వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతోనే ఈచర్చలు జరిగినా కిమ్ విధించిన షరతులకు అటు అమెరికా అంగీకరించకపోవడం, ఆమెరికా విధించిన ఆంక్షలకు కిమ్ దిగిరాకపోవడం వంటివాటితో దాదాపుగా యధాతథ స్థితికి రెండుదేశాలు వచ్చాయి. దాదాపుగా ఉత్తరకొరియాను ప్రపంచ వాణిజ్య దేశాల నుంచి ఏకాకిని చేసేవిధంగా అమెరికా ఆంక్షలు ప్రకటించింది. అంతేకాకుండా పొరుగుననే ఉన్న దక్షిణ కొరియాతో ఉన్న స్నేహబంధాన్ని తనకు అనువుగా మార్చుకుని తీరం వెంబడి సైనిక స్థావరాలు, వైమానిక స్థావరాలు, నౌకా స్థావరాలను ఏర్పాటు చేసింది. తరచూ దక్షిణకొరియాతో కలిసి చేసే మిలిటరీ కవాతులు కూడా కిమ్‌జాంగ్‌కు ఆగ్రహం రప్పించాయనే ఇప్పటికీ చెపుతుంటారు. ట్రంప్, కిమ్‌లమధ్య జరిగిన చర్చల్లో తీవ్ర ప్రతిష్టంభన నెలకొని తిరిగి ఎవరి దారి వారు చూసుకోవడంతో ఇపుడు యధావిధిగా కిమ్ మళ్లీ తన అణ్వాయుధ సంపత్తిని పెంచుకోవడంపై దృష్టిసారించారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఏకంగా పార్లమెంటులోనే బిల్లును ఆమోదింప చేసుకుని ఏక్షణంలో యుద్ధం వచ్చినా ఎంత పెద్ద దేశం అయినా సరే జవాబిస్తామంటూ కిమ్ హెచ్చరికలు చేస్తున్నారు. యుద్ధం అంటూ వచ్చిందంటే వెనువెంటనే అణ్వాయుధాలు ప్రయోగిస్తామని, అందుకు అనుగుణంగా ఎలాంటి పార్లమెంటు అనుమతులు అవసరం లేకుండానే ప్రయోగించేందుకు వీలుగా బిల్లును ఆమోదింపచేసుకున్న కిమ్ వైఖరిని చూస్తుంటే ఇరుగుపొరుగుదేశాలే కాదు తాను కన్నేసిన ఏదేశం పైన అయినా సరే యుద్ధం సాకుతో అణ్వాయుధ ప్రయోగాలు చేస్తాడన్న ఆందోళనలు పెరుగుతున్నాయి. బిల్లును ఆమోదింపచేసుకున్న సంతోషంలో కిమ్ అమెరికాపై తన ఆందోళనను కూడా వ్యక్తంచేసారు. తమ దేశాన్ని ఆక్రమించుకోడానికి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ఆధ్వర్యంలో అమెరికా దాడులుచేసే ప్రమాదం పొంచి ఉందని ఎంతోశక్తివంతమైన అమెరికా వంటి అగ్రరాజ్యాలను ఎదుర్కొనాలంటే అణ్వాయుధ అమ్ములపొదిని సుసంపన్నం చేసుకోవడం ఒక్కటే తక్షణ కర్తవ్యమని చెపుతూ అందుకు అనుగుణంగానే తాము అణ్వాయుధాలను రూపొందించుకుంటున్నట్లు వెల్లడించారు. పైగా తాము ఈ అణుసముపార్జనకు ఒకవిధంగా అమెరికాయే ప్రోత్సహిస్తోందంటూ ఎదురు దాడికి దిగారు. మొత్తంగా చూస్తే ఈరెండుదేశాల మధ్య ఉన్న వైరం ప్రపంచదేశాలకు ముప్పుగా మారబోతోంది. అణు సంపత్తిని పెంచుకుంటూపోతుండటం ఎందుకోసం అటు విచ్ఛిన్నం కోసమా, లేక వాణిజ్యం కోసమా అన్నది ఈ రెండుదేశాలే స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతోకొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### కాంగ్రెస్ జోడో యాత్ర

**ఎట్టకేలకు** కాంగ్రెస్‌పార్టీఒక మంచి నిర్ణయంతీసుకుని, రాహుల్ ఆధ్వర్యంలో భారతదేశ యాత్ర చేపట్టింది. ఇంతవరకూ అధినేత రాహుల్ గాంధీ దశాబ్దమున్నర కాలంగా అప్పుడప్పుడూ మెరుపు యాత్రలు, విహార యాత్రలు చేయడం తప్పించి సీరియస్‌గా ప్రజలతో నడిచింది లేదు. ఇప్పుడు కన్యాకుమారి నుండికాశ్మీర్‌దాకా 12రాష్ట్రాలు, రెండుకేంద్రపాలిత ప్రాంతాల్ని స్పృశిస్తూ ఐదునెలలపాటు, 3500కిలోమీటర్లు పాదయాత్రకు బయలుదేరడం అభినందనీయం. తద్వారా ప్రజల సమస్యలేమిటో ప్రత్యక్షంగాచూడడం అన్న ప్రాథమిక బాధ్యత నెరవేరుతుంది. వాటిపై ఒకరాజకీయ పార్టీగా ఎలా స్పందించాలి.తాము చూపించే పరిష్కారం మార్గాలేమిటి అన్న వాటిపై ఆ పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంది. ప్రజలు పూర్తి విశ్వాసం కనపర్చినావాటిని ఓట్‌పవర్‌గా మార్చుకోవడం, అలా మార్చుకోగల పటిష్టమైన పార్టీనిర్మాణం చేసుకోవడం ఇంకో రాజకీయ గమ్యంఆపార్టీకి. ఏదైనాప్రజలకుచేరువకావడంప్రాథమిక అంశం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### రద్దీ కూడలిలో బస్‌షెల్టర్స్ ఎక్కడ?

**నాలుగు** రోడ్లు కలిసే రద్దీ కూడలి అయిన బండ్లగూడ జాగిర్ చౌరస్తాలో ఇటీవలనే ట్రాఫిక్ సిగ్నల్స్‌ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను ట్రాఫిక్ పోలీస్ వారు నియంత్రిస్తున్నారు. దీనితో ప్రమాదాలు నివారించడం సంతోషించదగిన విషయం. అదే కూడలిలో రోడ్‌కిరువైపుల ఉన్న బస్‌షెల్టర్లు తీసివేసి చాలా రోజులు అవుతున్నా ఇంతవరకు బస్‌షెల్టర్లు నిర్మించలేదు. ప్రయాణికులు ఎండలో వానలో చలిలో నానా అవస్థలు పడి బస్ కొరకు నిరీక్షించుతున్నారు. లంగర్‌హౌజ్ నుండికాశీ మందిర్ వరకు బస్‌షెల్టర్లు లేకపోవడం గమనించదగిన విషయం.దీనికి వచ్చిపోయే అధికారులు చూసినా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్ షెల్టర్లు వెంటనే నిర్మించి ప్రయాణికులకు సౌకర్యం కలిగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

-పూసాల సత్యనారాయణ, వెస్ట్‌ఎండ్ కాలనీ

### పోలీసు శాఖ సిగ్గుపడాలి

**అమరావతి** రైతుల పాదయాత్రకు రాష్ట్ర పోలీసులు అనుమతి నిరాకరించడం సబబుకాదు. ఇది ప్రజల ప్రజాస్వామిక హక్కును కాలరాయడమే. ఒకపాదయాత్రను పర్యవేక్షించలేని పోలీసులురాష్ట్రంలో శాంతిభద్రతలను ఎలాకాపాడుతారు. ఇందుకు నిజంగా పోలీసులు సిగ్గుపడాలి. రాష్ట్ర గవర్నర్‌గారు వెంటనే జోక్యం చేసుకుని ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అతిథి అధ్యాపకుల గోడుపట్టదా?

**విద్యాసంవత్సరం** ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా అతిథి అధ్యాపకుల వెతలుతీరడం లేదు. రెగ్యులర్ లెక్చరర్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని గెస్ట్ లెక్చరర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రెగ్యులరైజ్ మాట దేవుడెరుగు. ఉన్నఉద్యోగాలను కూడా రెన్యూవల్ చేయకపోవడంతో మనోవేదనకు గరవుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోకాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్, గెస్ట్‌లెక్చరర్‌వంటి పోస్టులు ఉండవని, వారందరిని రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీప్రత్యేక రాష్ట్రం వచ్చి ఎనిమిదేళ్లయినా కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీకే అతీగతీ లేకపోతే ఎలా అని గెస్ట్ లెచ్చరర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిజి.పిహెచ్‌డి విద్యార్హతలు ఉన్నా తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తారనే ఆశతో అరకొర వేతనాలు ఇస్తున్నా గెస్ట్‌లెక్చరర్లు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో అధ్యాపకుల కొరత ఉండడంతో గెస్ట్ లెక్చరర్లు వారు లేని లోటును భర్తీ చేస్తున్నారు.

-కామిడిరెడ్డి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### హేతుబద్ధత లేని తీర్పు

**అమరావతి** రాజధాని ఉద్యమానికి రాష్ట్రపాలకులు అడుగడుగునా ప్రజాస్వామ్య విరుద్ధంగా ఆటంకాలు కల్పిస్తున్నారు. రైతుల పాదయాత్రకు రాష్ట్ర హైకోర్టు అనుమతి ఇచ్చినా అది 600 మందికి పరిమితం చేయడంలో హేతుబద్ధత లేదు. భూములు ఇచ్చిన రైతులు దాదాపు ముప్పైవేలమంది అయితే పాదయాత్రకు అరువందల మందికే పరిమితం చేయడం విచిత్రంగా ఉంది. గతంలో ప్రతిపక్షనేతగా జగన్‌మోహన్ రెడ్డిగారు చేసిన పాదయాత్రకు లేనిపరిమితులు,నిబంధనలు, రైతుల పాదయాత్రకు విధించడం ద్వంద్వ ప్రమాణాలకు అద్దంపడుతున్నది. ఈవిపరీత పోకడలు ప్రజాస్వామ్యానికి కళంకంఅని చెప్పాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గత ప్రభుత్వంపై నిందలు పలాయన వాదమే?

**రాష్ట్రంలో** వివిధ నదులపై నిర్మించిన సాగునీటి జలాశయాల గేట్లు మరమ్మతులకు నోచుకోక వరదనీటి ఒత్తిడికి కొట్టుకుపోతుంటే, గత ప్రభుత్వంలోనూ మరమ్మతులు చేయించలేదని జలవనరులశాఖమంత్రి చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. పలాయనవాదం. గత ప్రభుత్వంలో నిపుణుల సలహాలను, సూచనలను అమలు చేసి నష్టనివారణ చర్యలు బాధ్యతాయుతంగా నిర్వర్తించారు. చేతగాని, బాధ్యతలేని, బుకాయింపు మాటలతో ప్రజల్లో చులకనవటం తప్ప ఒనగూడే ప్రయోజనం శూన్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆదివాసుల పోడు గోస తీరేదెన్నడు?

**దశాబ్దాలుగా పోడు భూములను నమ్ముకుని బతుకీడుస్తున్న ఆదివాసీలను తల్లిగర్భం నుండి పేగును వేరుచేసినట్లుగా తమ భూములను అప్పనంగా గుంజుకుంటుంటే వారు బతకడం ఎలా? పోలీసులు, అధికారులు ఆదివాసీల గుడిసెలను ధ్వంసం చేయడం, సాగుభూముల్లో ట్రెంచ్ ఏర్పాటు చేయడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కుల చట్టం ప్రకారం న్యాయం జరగకపోతే భవిష్యత్‌లో కుమరంభీమ్, ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తితో జల్ జంగల్ జమీన్ నినాదంతో మరో పోరాటానికి ఆదివాసీలు సన్నద్ధం కాకముందే పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలి.**

గుమ్మడి గాంధీ

ఆదివాసులకి అడవికి అన్యోన్య బంధం ఉంది. వారికి అడవే ఒక గృహసీమ. వనవాసులకు పుట్టిల్లయిన అడవిలో సకల ప్రాణుల మధ్య అడవి తల్లి వెచ్చని ఒడిలో తన జీవిత గమనాన్ని సాగిస్తున్నారు.ఒకరి హక్కులను ఒకరు గౌరవించుకుంటూ, తమ అడవి నివాసాలలో వారసత్వ హక్కుదారులుగా జీవిస్తున్నారు. చేప జీవనానికి నీరు ఎలాగో ఆదివాసులకు అడవి అలాంటిది.పచ్చని ప్రకృతి గురించి, ఆకాశంలో ఎగిరే పక్షి విహారం దాకా, భల్లూకం,పెద్దపులి లాంటి క్రూర మృగాల అడగులు సవ్వడిని బట్టి పాద సాముద్రిక చరితను ఆదివాసీలు మాత్రమే గుర్తించగలరు. వివిధ జాతుల జంతువులను, పక్షులను, వన మూలికల గల మొక్కలను, సూక్ష్మ కీటక జాతుల పేర్లురాయలేకపోయినా మౌఖికంగా చెప్పగలడు. ఆకు పసరుతో, వన మూలికలతో అద్భుతమైన వైద్యాన్నిఅందిస్తూ అపరధన్వంతరికి సైతం తీసిపోని విధంగా నాటువైద్య శాస్త్రవేత్తలుగా వ్యవహరిస్తూ ఆప్రక్రియనుగోప్యంగా ఉంచుతారు. వీరు చరిత్రకందని అపరశక్తులు కలవారు. ఆనాది నుంచి ఆటవిక జీవనం కలిగిన అడవి దివిటీలు. అడవిని ప్రేమిస్తూ,అడవినే ఆరాధిస్తూ కేవలం దుంపగడ్డల కోసం దుస్సేరుపొద చుట్టు షికారు చేసి, కర్ర పలుగు సాయంతో భూతల్లి గర్భాన్ని తొలిచి, ఆ భూమాతను క్షమించమని అడిగే రీతిలో ఘనమైన భూమి పండుగ, భువనమంత వినిపించే తన కొమ్ము బూరలతో కొలిచి నిరూపిస్తాడు. ఏ ఒక్క ఆదివాసీ కూడా పరిమితికి మించి చెట్టును గొడ్డలికి బలిచేయడు. ఎందుకంటే ఆదివాసీ ఎల్లప్పుడూ ప్రకృతి బిడ్డే. తొమ్మిది నెలలు కడుపున మోసిన తల్లి కంటే తన జీవన ప్రామాణిక వయస్సువరకు తనకు అన్నితానై సాకే అడవిని అమ్మగా ఆరాధిస్తాడు. అడవికి ఏరకమైన ఆపదవచ్చినా స్పందిస్తాడు.అడవికి సుస్తి చేస్తే అలమటిస్తాడు. చొరబాటుదారుల కన్ను అడవిపై పడితే విల్లంబులు ఎక్కుపెట్టి ప్రతిఘటిస్తాడు. ఎందుకంటే అడవి వనవాసీలపురిటి ఇల్లు. బ్రెజిల్ దేశ రాజ్యాంగం ప్రకారం ఆదిమవాసులకు అడవులపై పూర్తి హక్కులు ఉంటాయి. ఆ ప్రాంతంలోకి ఇతరులు అడుగు పెట్టడం నిషేధం. 1998 నుంచి ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తోంది. సుమారు 8070 హెక్టార్ల వరకు ఉండే ఆప్రాంతంలో ఇలా నిషేధాజ్ఞలు విధించడం, స్వదేశీయులను కూడా అక్కడ అడుగుపెట్టవద్దని నిర్బంధించడంపై చుట్టుపక్కల ప్రాంతాల వారినుంచి ఎన్నో నిరసనలు ఎదురయ్యాయి. ఈ అడవుల్లోని అపారమైన ఖనిజ సంపద, గనుల తవ్వకాలపై కన్నేసిన మాఫియా శక్తులు,అడవులను ఆక్రమించుకుని వ్యవసాయ యోగ్యంగా మార్చుకోవాలనుకుంటున్న స్థానికులు, అడవి జంతువులను వేటాడే అంతర్జాతీయ స్మగ్లర్లు అమెజాన్ అడవీ ప్రాంతంలోని ఆదిమవాసుల ఉనికికే ప్రమాదకరంగా మారుతున్నారు. కాబట్టి ఆ దేశంలో ఆదివాసీలను అటవీ రక్షకులుగా గుర్తించి వారికి హక్కులు కల్పించింది. ఇప్పుడిప్పుడే అభివృద్ధివైపు పయనిస్తున్న ఆదివాసీలు బతుకుతెరువు కోసం పూర్వం నుంచి సామూహిక వ్యవసాయం చేస్తున్నారు. ప్రకృతితో పోరాడుతూనే మరో పక్క ఆధిపత్య వర్గాలతో, ప్రభుత్వ వ్యతిరేక శక్తులతో పోరాటం చేయాల్సిన పరిస్థితి దాపురించింది. ఆదివాసీలు మనుగడ కోసం చేస్తున్న ఈ పోరాటానికి అడ్డంకులు ఏర్పడటం గర్హనీయం. దట్టమైన అడవి ఉన్న చోటనే సారవంతమైన భూసారం ఉంటుందని



పోడుకు ఉపక్రమిస్తాడు. ఇది ఒక విరుద్ధమైన చర్య అయినప్పటికీ, అడవికి నష్టం కలగకుండా అతిజాగ్రత్తగా నేలమీద ఫలసాయం కోసం చేసే శ్రమ ఆరాటం ఆదివాసీలది. పోడు ఆదివాసీల జీవితం తప్ప భూమిని బూర్జువా, బడా పెట్టుబడిదారుల్లాగా ఆక్రమించుకునే 'భూ బకాసురులు'కాదు. తరతరాలుగా అడవిని నమ్ముకుని జీవిస్తున్న అటవీ సంరక్షకులు భూమిపుత్రులు. ఆదివాసీల జీవనాధారం వ్యవసాయం కాబట్టి కేవలం జీవనం కోసమే నిర్ణీత ప్రదేశంలో చదును చేసి జొన్నలు, సజ్జలు, కొర్రలు లాంటి చిరుధాన్యాలు,వారికి అవసరమైన కూరగాయలు పండిస్తారు. పూర్వం ఏమాత్రం నాగలిని ఉపయోగించుకుండా చిన్న గొడ్డలి సాయంతో అడవిని కొట్టి సాగుచేసే పద్ధతిని ఇక్కడిఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పోడు అని పిలుస్తారు. మధ్యప్రదేశ్‌లో 'పెండ' లేదా 'బేవార్' అని ఈశాన్య భారతదేశంలో 'జూమ్' అని అంటారు. వీటన్నింటి మధ్య కొద్దిపాటి వ్యత్యాసాలు ఉన్నప్పటికీ నాగా, నిషి లేదా కొండ తెగల వాసులు కర్రల సాయంతో నేలను చదును చేస్తారు. కొందరు గోదావరి పరివాహక ప్రాంతంలో చిన్నకర్రల సాయంతో, నేలకు రంధ్రాలు చేస్తూ చిరుధాన్యాలు చల్లుతారు. మొత్తం ఆసియా ఖండంలోని ఆదివాసీలలో ఈ మూస పద్ధతి కొనసాగుతోంది.దాదాపు 17వశతాబ్దం నుండి కేవలం అడవులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు మరోఉపాధి లేకపోవడంతో ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అటవీ ఉత్పత్తులైన బంక, తేనె, ఇప్పపువ్వు, చిల్లగింజలు, వంట చెరకులను పోగుచేసుకుని అమ్ముకుంటున్న ఆదివాసులు క్రమేపీ పోడువ్యవసాయంపై దృష్టి పెట్టారు.అడవిలో నీటివసతి ఉన్నచోట చిన్నచిన్న పొదలు, మొక్కలను చదును చేసి వ్యవసాయం చేసుకోవడం ఆరంభించారు. భూమి ధరలు పెరుగుతున్నందున గిరిజనేతరుల ఆక్రమణ మొదలయ్యాయి. స్థానిక నాయకుల ప్రమేయంతో బినామీల పేర పోడు విస్తీర్ణం అమాంతం పెరిగింది.తెలంగాణలో మొత్తం అడవి విస్తీర్ణం 26,90,370 హెక్టార్లు ఉన్నట్లు ప్రభుత్వలెక్కలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇందులో పోడు వ్యవసాయం పేర 2,94,693 హెక్టార్ల అడవి ప్రాంతం ఆక్రమణలో ఉన్నట్లుతెలుస్తోంది.అందులో గిరిజనేతరుల భూమి ఎక్కువ ఉండటంతో తరచు పోడు వివాదం చెలరేగుతున్నది. పైగా ఈ భూములపైన రెవెన్యూ, ఫారెస్టు శాఖల సమన్వయం లేకపోవడం కూడా పోడువివాదాలకు దారితీస్తున్నది. రెవెన్యూ,ఫారెస్టు అధికారులు రాజకీయ నాయకులకు అనుకూలంగా మసలడంవల్ల పోడు వివాదానికి అంతంలేదు.ప్రతీసారి పాలక పక్షానికి, ప్రతిపక్షాలకు పోడు ఒకరాజకీయ అస్త్రంగా మారడంతో ఆదివాసీల గోడు పట్టించుకునే నాధుడేలేడు. పోడు భూమి తరతరాలుగా వస్తున్న ఆదివాసీల వారసత్వ సంపద. అటవీహక్కుల చట్టం ప్రకారంగా పట్టాలు ఇవ్వకపోవడంతో అటవీశాఖ అధికారులకు, ఆదివాసీలకు మధ్య వివాదాలు రోజురోజుకు ముదిరి నిరసన చేపట్టినప్పుడలాల లాఠీ చార్జీలు కాల్పులు జరుగుతున్నాయి. రాళ్లదాడులు, చెట్లకు కట్టేసి కొట్టడాలు వంటివి ఈ మధ్యకాలంలో వారి పొలాల వద్ద జరుగుతున్న సంఘటనలు మరో ఇంద్రవెల్లి ఘటనను తలపిస్తున్నాయి.దశాబ్దాలుగా పోడు భూములను నమ్ముకుని బతుకీడుస్తున్న ఆదివాసీలను తల్లిగర్భం నుండి పేగును వేరుచేసినట్లుగా తమ భూములను అప్పనంగా గుంజుకుంటుంటే వారు బతకడం ఎలా? పోలీసులు, అధికారులు ఆదివాసీల గుడిసెలను ధ్వంసం చేయడం, సాగు భూముల్లో ట్రెంచ్ ఏర్పాటు చేయడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కుల చట్టం ప్రకారం న్యాయం జరగకపోతే భవిష్యత్‌లో కుమరంభీమ్, ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తితో జల్ జంగల్ జమీన్ నినాదంతో మరో పోరాటానికి ఆదివాసీలు సన్నద్ధం కాకముందే పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలి. ●

# పేర్ల మార్పు ప్రగతికి సూచికా!

రావుశ్రీ

ఇటీవల అనేక నగరాలు, పట్టణాలకు పేర్లు మార్చడం ద్వారా దశ, దిశ మారుతుంది అని చెబుతున్నారు. ఇదివాస్తవం కాదని గ్రహించాలి. చిన్న చిన్న వర్షాలకు కూడా నగరాలు పట్టణాలు వరదల్లో చిక్కుకొని తల్లడిల్లుతున్నాయి. తాజాగా బెంగళూరు పరిస్థితి కళ్లముందే కదలాడుతూ ఉంది. ముంబయి, చెన్నై, హైదరాబాద్ వంటినగరాలు తరచూ వర్షాల వలన విలవిల్లాడుతున్నాయి. ప్రజలు తీవ్రమైన ఇక్కట్లు పడుతున్నారు. కావున పేర్లమార్పు ద్వారా అభివృద్ధి జరగదు అని గమనిస్తూ, వాస్తవంగా నగరాలఅభివృద్ధికి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో పట్టణాభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేసి, రాబోయే అవసరతలను దృష్టిలో ఉంచుకుని నవీన నగరాలుగా తీర్చిదిద్దడానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. సెనెక్స్, నిఫ్టీ సూచికలు ఎన్నివేల పాయింట్లుపైకి పెరుగుతున్నా,ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మనదిఐదవ స్థానం సాధించినా, బిలియనీర్ల జనాభా పెరుగుతున్నా, వాస్తవ భారతీయ సామాన్యప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నవి అనేదే ప్రధాన అంశం. దేశంలో ఒకపక్క 28 కోట్ల ప్రజల ఆకలికేకలు, మహిళలు బాలికల్లో పౌష్టికాహార లోపం, నిరుద్యోగంతో యువత సతమతం, ఆకాశాన్ని అంటుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరం. మరోపక్క అందరికీ అందని ద్రాక్షవలే విద్యా,వైద్యం, సామాజిక అంతరాలు, లైంగికదాడులు, ద్రవ్యోల్బణం పడగవిప్పి నాట్యం చేస్తూ నూటికి డెబ్బైశాతం జనాభా అనేక ఇబ్బందులుపడుతున్న సందర్భంలో, సంఖ్యలు,సూచికలు పెరిగినా, వివిధ ప్రాంతాలు, పట్టణాలు, రాష్ట్రాల పేర్ల మార్పుతో వచ్చే ప్రయోజనం ఏమిటి అనేది ప్రజాస్వామ్య,అభ్యుదయ భావాలు కలిగినవారికి వస్తున్న, వేధిస్తున్న మిలియన్ల డాలర్ల ప్రశ్న. అదే సమయంలో సామాన్య ప్రజలకు కలిగే లాభంఏమిటి?దేశ సంపదతో సుమారు27శాతం పైబడిన సంపద కేవలం ఒకశాతం ధనికులవద్ద ఉన్నంతకాలం, దేశంలో వాస్తవ అభివృద్ధి,జీవన ప్రమాణాలు ఎండమావి వలే ఉంటాయి అనేది వాస్తవం. ఐక్యరాజ్యసమితి ఆశించే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఆమడదూరంలో ఉంటాయి. కావున పాలకులు ఎల్లప్పుడూ ప్రజల కనీస అవసరాలైన ఆహారం, నీరు, నీడ, విద్య,వైద్యం అందేటట్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేటట్లు, దిగుమతులు తగ్గి, ఎగుమతులు పెరిగేటట్లు, దేశం స్వయం సమృద్ధి సాధించినప్పుడు మాత్రమే దేశాభివృద్ధి శాశ్వతంగా ఉంటుంది అని గ్రహించాలి.1920లో బ్రిటిష్ వారి కాలంలో మనదేశ రాజధాని కలకత్తా నుండి న్యూఢిల్లీకి మార్చిన సందర్భంగా పాలనా ప్రదేశాన్ని కింగ్స్‌వే నామకరణం చేయగా, స్వాతంత్ర్య అనంతరం దానిని రాజ్‌పథ్‌గా మార్చినారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తిరిగిఈ ప్రాంతాన్ని కర్తవ్యపథ్‌గా పేరుమార్చి తన ప్రాబల్యాన్ని పెంచుకునే ప్రయత్నంచేస్తున్నారు. ముఖ్యంగా మొగలుల,ముస్లిం,బ్రిటిష్ పాలకుల నిర్మాణాలు,నగరాల పేర్లను మార్చడంద్వారా తమ ఐడెంటిటీ పెంచుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎన్నో చారిత్రక ఘట్టాలు, చరిత్ర పుటల నుంచి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే భాషాపరంగా ముంబయిని ముంబైగా కలకత్తాను కోల్‌కతాగా, మద్రాసును చెన్నైగా ఒరిస్సాను ఒడిశాగా మార్పులు వచ్చాయి. ఇక ప్రస్తుత కేంద్రప్రభుత్వం తనఐడెంటిటీని విస్తృత పరచుకోవడానికి ఇంకా అనేక నగరాలు,పట్టణాలు ప్రదేశాల పేర్లు మార్చే పనిలో నిమగ్నమయ్యారు.ఒక దేశ ప్రగతికి అనేక సోపానాలు కలిసి ఉంటాయి. వివిధ వ్యక్తుల, దేశాల ప్రభావం, సంస్కృతి సంప్రదాయాల ప్రభావం ఉంటుంది అనిగ్రహించాలి.అటువంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్పులకు పూనుకోవాలి. కావున చరిత్ర ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రయత్నాలు చేయరాదు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్షాలు లేకుండా పాలన చేయాలనుకోవడం నిజంగా నిరంకుశ పాలనకు నిదర్శనం. ●

# ప్రజలకు చేరువ చేసిందెవరు? నిషేధిస్తున్నదెవరు?

చలపాక ప్రకాష్

ఇటీవల కాలంలో కేంద్రప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడుకను నిషేధించింది. అలాగే గతవారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు ఒక బహిరంగ సభలో ఫ్లెక్సీ బ్యానర్లను ఎవర్నీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిషేధిస్తున్నట్లు ప్రకటించేసి ఆశ్చర్యపరిచేశారు. ఇది ఎంతవరకు సబబు అన్నది ఒక ప్రశ్న? అయితే భవిష్యత్ తరాలకు ఇబ్బంది కలగచేసే ఈ ప్లాస్టిక్ ఫ్లెక్సీభూతాన్ని నిషేధించడం ఎంతమాత్రం తప్పుకాదు.కాని ఏదైన కొత్త ఉత్పాదన కనిపెట్టినప్పుడు దాని ప్రయోజనాలు వెనుక మంచి, చెడలను పరిశీలించి, పరిశోధించిన తరువాతే దానిని మార్కెట్‌లోకి ప్రవేశపెడతారు. దాని మంచి, చెడులను కూలంకషంగా పరిశోధించి, అది ప్రజలకు హాని కలిగించనిరీతిలో ఉన్నప్పుడే మార్కెట్లో ప్రవేశపెట్టడానికి వినియోగిస్తారు. ఆ ఉత్పత్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ దానికి సర్టిఫైచేసి లైసెన్స్ ఇచ్చేందుకు అధికారిక ప్రత్యేక పర్యవేక్షణా శాఖలను నియమిస్తాయి ప్రభుత్వాలు. ప్రజల చెంతకు అతి తక్కువ ధరలలో, అందరికీ అందుబాటులోకి తెచ్చి, పూర్తిగా వాటికి అలవాటు పడిపోయి తరువాత చాలాకాలానికి ఆ ఉత్పత్తులు సృష్టించే విషాన్ని గ్రహించి నాలుక కర్చుకొని ఇంత వరకు వచ్చిన ఉత్పత్తులను ఒక్కసారిగా నిషేధిస్తూ ప్రకటించడాన్ని ఏమనాలి? ఇది ఎవరి తప్పిదం? ఉదాహరణకి చెప్పాలంటే ఒకప్పుడు మార్కెట్‌లోకి అంగళ్లకు వెళ్లే మనిషి చేతిలో గుడ్డ సంచో, లేక వైర్‌బుట్టో ప్రత్యేకంగా తీసుకొనివెళ్లేవారు. వారుకొన్న సరుకులను అందులో పెట్టుకొని తమ ఇళ్లకువచ్చేవారు. కాని ఈ ప్లాస్టిక్ కవర్లు ప్రవేశపెట్టిన తరువాత మార్కెట్‌కు వెళ్లే మనిషికి సంచులు, బుట్టలు తీసుకెళ్లే బాధలేకుండా అప్పటివరకు ఉన్న పాత అలవాట్లను కూకటివేళ్లతో పెకిలించేసినంత పనిచేసింది. ఒకప్పుడు బుట్ట, సంచి అన్నవి ఉండేవట అని చెప్పుకునేంత విధంగాకాలంలో కొంగ్రొత్త మార్పుకు తీసుకు వచ్చేసింది. ఒక సగటు మనిషి ఒక సంచి కొనాలన్నా, ఒక బుట్ట కొనాలన్నా కనీసం ఇరవై నుంచి అరవై రూపాయల వరకు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుంది. కానిప్లాస్టిక్ కవర్లురాకతో అంతపెద్దఖర్చును తగ్గించేసి కేవలం అర్థ రూపాయో, రూపాయో మాత్రమే అయ్యేంతగా తగ్గించేసింది. అంటే అతిచౌకగా లభ్యమవుతున్న కవర్లు వాడుక వలన అప్పటి వరకు బజారుకు వెళ్లే మనిషి సంచులు, బుట్టలు తీసుకెళ్లే పరిస్థితిని పూర్తిగా అలవాటు తప్పించేసింది. అదీకాక బజార్లో కొన్న సరుకులకు ఆ షాపులవారు ఉచితంగా ఇవ్వడం ప్రారంభించడంతో ఇక బజారుకెళ్లే మనిషికి ఎన్నిఅంగళ్లలో ఎన్నిసరుకులు కొంటే అన్నికవర్లు ఉచితంగా లభిస్తుండటంతో కవర్ల వాడుక పూర్తిగా ఇబ్బడిముబ్బడిగా సాగుతున్నది. అప్పటివరకు పెళ్లిళ్లలో ఫంక్షన్లలో మంచినీరు తాగేందుకు సిల్వర్ గ్లాసులు, స్టీల్ గ్లాసుల వాడకం ఉంటే దానిని ప్లాస్టిక్ గ్లాసులు వాడుకవచ్చి పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఇలా అనేక రకాల ప్లాస్టిక్‌ఉత్పాదనలు రూపాంతరం చెంది వాటివాడుక వల్ల కవర్లు, ప్లాస్టిక్ గుట్టలు గుట్టలుగా పేరుకుపోయి భూగర్భంలోకి కలవలేని పరిస్థితిలో పర్యావరణానికి కాలుష్యం తెచ్చిపెట్టి మానవ మనుగడకే ప్రశ్నార్థకంగా ఉత్పన్నమయ్యే పరిణామాలకు ఎదురుకావడంతో ఇప్పుడు కేంద్రం నిద్రలేచింది.భూమిలోకి కలువని విధంగా రూపొందించిన కొన్ని రకాల తక్కువ మైక్రో మోతాదు కలిగిన ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించింది. ఈ నిషేధిత ప్రకటనలు పలుమార్లు ప్రయోగించినప్పటికీ కొన్ని సందర్భాల్లో చూసీచూడనట్లు ప్రవర్తించింది. ఎప్పటికప్పుడు ఇక నుంచి పూర్తి నిషేధంఅంటూ అనేకసార్లు నిషేధ అస్త్రం ప్రజలమీద ప్రయోగిస్తూ ఉన్నది. కవర్లు అమ్మే దుకాణాలను భారీ అపరాధ రుసుములు



వడ్డించింది.కవర్లు వాడుతున్న ప్రజలపై కొన్ని ప్రాంతాలలో నామమాత్రపు ఫైన్‌లు వసూలు చేసి కవర్లు వాడకుండా భయపెట్టింది. మళ్లీ కొన్నిరోజులకు అంతా మామూలే. షాపుల్లో ప్లాస్టిక్‌అమ్మడం, అవి ప్రజలు వాడుతూ ఉండటం, ప్రభుత్వాలు నిషేధిస్తూ ప్రకటనలు చేయడం సర్వసాధారణమైపోయి ఈమాటలు ఎవరూ పట్టించుకోలేని విధంగా పలుచన అయిపోతున్నది. ప్లాస్టిక్ అమ్మే షాపులపై కొనివాడే ప్రజలపై అసలు పలుమార్లు ఇలా ప్రభుత్వం నిషేధాజ్ఞలు ప్రయోగించేకంటే, ఏకంగా ప్లాస్టిక్‌ను ఉత్పత్తిచేసే కర్మాగారాల లైసెన్సులను రద్దుచేసి తయారీ కాకుండా ఆపగలిగితే ఇక ప్లాస్టిక్ సృష్టే జరగదు కదా. ప్రజలకు వాటి ఉత్పత్తులు లభ్యం కానప్పుడు ప్రజలే వాటి స్థానంలో ప్రత్యామ్నాయంచూసుకుంటారు కదా అందరి వాదనగా ఉన్నదిప్పుడు. సాధారణ మనిషే ఇలా ఆలోచించగలిగినప్పుడు దీనిని ఆచరణలో పెట్టి ప్రజలలో మార్పు తీసుకురావలసిన ప్రభుత్వాల ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ కర్మాగారాలను ఎందుకు పూర్తిగా నిషేధించే సాహసం చేయడం లేదు. దీనివెనుక బడా కంపెనీల నుంచి పాలకులు పొందే లబ్ధి ఏమిటి అన్న దురాలోచనలకు దారి తీసే పరిస్థితులు కలుగుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు ఫ్లెక్సీ బ్యానర్లని, కటౌట్లని నిషేధిస్తూ బహిరంగ ప్రకటన చేయడం వెనుక స్వప్రయోజనాలున్నాయన్న విమర్శలు తాండవిస్తున్నాయి.గతంలో ఫ్లెక్సీలను వాడకుండా కేవలం సాహిత్య సభలలో వాడే బ్యానర్లను గుడ్డ బ్యానర్లే వాడాలని కంకణం కట్టుకున్నారు.ఫ్లెక్సీల వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ముందుగానే పసిగట్టిన వాళ్లలో రచయితలు ముందే ఉన్నారు.ఫ్లెక్సీల వలనగుడ్డ బ్యానర్లు రాసే వాళ్ల ఉపాధి కోల్పోతారని, కనుక ఫ్లెక్సీల వాడకూడదని తీర్మానించుకునే వాళ్లమే ఇప్పుడు ఫ్లెక్సీలను వాడవలసిన పరిస్థితికి దిగజారామంటే దాని వెనుక ఎంత సామాజిక మార్పు జరిగిందో అర్థంచేసుకోవడం చాలాకష్టం. ఈ గుడ్డ బ్యానర్లురాసే ఆర్టిస్టుల దగ్గర మరెందరో సహాయ ఆర్టిస్టులు ఉపాధి కలిగి ఉండేవారు. కాలంలో వచ్చిన మార్పు, ఫ్లెక్సీలరాక కొత్త చేర్పుతో అప్పటికీ బ్యానర్లు రాయించాలంటే వారం,రెండు వారాల కాలం పడితే, ఈ ఫ్లెక్సీల రాకతో కేవలం నిమిషాలలో మనకి నచ్చిన ఫొటోలతో, ఫోజులతో,చిన్నసైజు నుండి అతిభారీ సైజులో బ్యానర్లు క్షణాలలో తయారు కావడం అందరికీ అందుబాటులోకి వచ్చేసినట్లయింది. తయారీకి అయ్యేధర విషయంలో కూడా అది అతి చౌకగా కేవలం వందనుండే లభిస్తుండడం,అదీ నచ్చిన రీతిలో ఫొటోలతో సహా కలర్‌లలో ప్రచురితమవుతుండడం వలన ఇక గుడ్డ బ్యానర్లు రాసే ఆర్టిస్టులకు కాలం చెల్లిపోయినట్లయింది.కాని తక్కువ సమయంలో తక్కువ ధరతో తయారయ్యే ఈ ఫ్లెక్సీలు రాకతో వీరి జీవనోపాధికి గండి కొట్టబడి, పూర్తిగా ఈ ఆర్టిస్టులు కనుమరగయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది.ఇప్పుడు ఈ కాలంలో ఇటువంటి ఆర్టిస్టుతో బ్యానర్ రాయించాలని,పర్యావరణ రక్షణకు తోడ్పడాలని ప్రయత్నిద్దామన్నా కనుచూపు మేరలో ఆర్టిస్టుల జాడా కనిపించట్లేదు. ఇటువంటి సందర్భంలో ఇప్పుడు ముఖ్యమంత్రి ఫ్లెక్సీలను నిషేధిస్తూ ప్రకటన చేయడం వలన బ్యానర్లు వాడే వారికి ప్రత్యామ్నాయం కనిపించక ఆగమ్యగోచర పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. తక్కువసమయంలో చౌక ధరలలో దొరికుతున్నాయని ప్రజలకు అలవాటు చేసిన ప్రభుత్వాలు ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా నిషేధించడం ఎంతవరకుఫలప్రదం కాగలుగుతాయి అన్నది ప్రశ్నార్థకం.పర్యావరణానికి ముప్పువాటిల్లే ఇటువంటి వాటిపై లోతుగా పర్యవేక్షణ లేకుండా ప్రజలకు అలవాటు చేసేసి, ఇప్పుడు ప్రజలపైనే నిషేధాజ్ఞలు ప్రయోగించడం ప్రభుత్వాల వైఫల్యాలు కావా. అవి వీరి తప్పిదాలు కావా? ఇటువంటి సమాజానికి పర్యావరణానికి ముప్పువాటిల్లే ప్రయోగాలు చేసినవారు వాటిఉత్పత్తులను గుడ్డిగా మార్కెట్‌లో ప్రవేశపెట్టిన పాలకుల చేష్టలు ద్వంధవైఖరి. వీరిలో ఎవరు శిక్షార్హులు? కొన్న వాడా? తయారీదారా?అని కనుగొన్నవాడా? మార్కెట్‌లోకి గుడ్డిగా ప్రవేశపెట్టినవాడా? ఎవరు? ●

# హైదరాబాద్‌ను మెచ్చిన ఎలిజబెత్




బ్రిటన్‌ను అత్యధిక కాలం పరిపాలించిన రాణి రెండో ఎలిజబెత్‌కు హైదరాబాద్ సందర్శించారు. అప్పట్లో ప్రభుత్వ అతిథ్యం, ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు ఎంతో ముగ్ధురాలయ్యారు. ఆహ్లాదంగా ఉన్న హైదరాబాద్ తనకు చాలా నచ్చిందని, ఈ పర్యటన కలకాలం గుర్తుండిపోతుందని చెప్పారు.

1983లో ఢిల్లీలో జరిగిన 48వ కామన్వెల్త్ సదస్సు ప్రారంభోత్సవానికి రాణి రెండో ఎలిజబెత్ భారత్‌కు వచ్చారు. పదిరోజుల పర్యటనలో హైదరాబాద్‌లోనే మూడు రోజులున్నారు. 1983 నవంబరు 18 రాత్రి ఆమె తన భర్త ప్రిన్స్ ఫిలిప్‌తో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వచ్చారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, గవర్నర్ రాంలాల్ ఘనస్వాగతం పలికారు. రాణిని చూసేందుకు వచ్చిన జనంతో బేగంపేట విమానాశ్రయ పరసరాలు కిక్కిరిసిపోయాయి. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాణి దంపతులకు విడిది ఏర్పాటు చేశారు. మరుసటి రోజు ఆమె బిహెచ్ఇఎల్‌లో టర్బోమెషినరీ ల్యాబ్‌ను ప్రారంభించారు. పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో గ్రామీణులు బతుకమ్మలతో ఆమెకు స్వాగతం పలికారు. సాయంత్రం గోల్కొండ కోట సమీపంలోని కుతుబ్‌షాహీ సమాధులను చూశారు. దారిపొడవునా నిలబడిన జనాన్ని చూసి కాన్వాయ్ నుంచే ఆమె చేతులు ఊపుతూ అభివాదం చేశారు.

**పెళ్లిరోజు ఇక్కడే.....** రాణి దంపతుల పెళ్లిరోజు అయిన 1983 నవంబరు 20న బొల్లారం సమీపంలోని ఎంతో ప్రాదాన్యం కల్గిన హోలిట్రినిటీ చర్చిలో ప్రార్ధనలు చేశారు. అనంతరం మేడ్చల్ సమీపంలోని దేవరయాంజాల్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సీతారాముల దేవాలయంలో పూజలు చేశారు. ఓ కాలనీలో బయోగ్యాస్ ప్లాంట్‌ను పరిశీలించారు. 21న రాణి దంపతులకు బేగంపేట విమానాశ్రయంలో నాటి గవర్నర్ రాంలాల్ దంపతులు, ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మండలిలో ప్రతిపక్షనేత రోశయ్య, మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి వీడ్కోలు పలికారు.

**ప్రత్యేకంగా మీడియా సెంటర్...** రాణి పర్యటనను కవర్ చేసేందుకు ఆమె వెంట 37 మంది బ్రిటన్ పత్రికా విలేకరులు, మరో 50 మంది దేశ, విదేశ జర్నలిస్టులు హైదరాబాద్ వచ్చారు. వీరికోసం రిడ్జ్ హోటల్‌లో ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా వేగంగా వార్తలు పంపేందుకు వీలుగా 4 ఇంటర్నేషనల్ ట్రంక్‌లైన్లు, టైపురైటర్లు ఏర్పాటు చేశారు. బెనారస్‌లోని విజయనగరం భవన్‌ను ఆమె సందర్శించారు. ఆమెకు పూసపాటి వంశీయుడు పూసపాటి విజయరామ గజపతిరాజు స్వాగతం పలికారు. విజయనగరం సంస్థానం, పరిపాలన గురించి వివరించినట్లు విజయనగరంలోని అశోక్ బంగ్లా వెల్లడించింది. ఆమె మృతికి నివాళి అర్పిస్తూ, అప్పటి విశేషాలను గుర్తు చేసుకుందాం. ❑

# ఒంటి చేత్తోనే విజయం..



ఉవ్వెత్తున ఎగిసిపడే సముద్రపు అలలను మచ్చిక చేసుకుని మరీ విన్యాసాలు చేస్తోందంటూ చిన్నప్పుడే ప్రశంసలు అందుకుంది తను. సర్ఫింగ్‌లో తారగా ఎదుగుతున్న సమయంలో షార్క్ దాడి కూడా ఆమెని ఆపలేకపోయింది. ఒక్క చేత్తోనే ప్రపంచ ఛాంపియన్ అయి చూపించింది. ఆమె జీవిత కథతో విడుదలైన చలనచిత్రం ఎందరిలోనో స్ఫూర్తిని నింపింది. ఆ విజేత 33 ఏళ్ల బెథాని హామిల్టన్.

బెథాని హామిల్టన్ ఎనిమిదేళ్ల వయసులోనే సర్ఫర్‌గా తానేంటో నిరూపించుకుంది. 10 ఏళ్లు వచ్చేసరికి ఓ పెద్ద సంస్థ స్పాన్సర్ షిప్ సాధించింది. వాళ్లది అమెరికాలోని హవాయి దీవి. ఆ రోజు స్నేహితురాలు అలానాతో కలిసి సర్ఫింగ్ చేస్తూ, విశ్రాంతి తీసుకున్న బెథానిపై టైగర్ షార్క్ దాడి చేసింది. అలానా అప్రమత్తమై, ఒడ్డుకు పరుగెత్తి తండ్రిని పిలుచుకొచ్చి బెథానీని కాపాడింది.

**గుర్తించలేకపోయా..** షార్క్ దాడి చేయడం గుర్తించలేకపోయా అంటుంది బెథాని. 'ఆ రోజు సర్ఫింగ్ బోర్డుపై పడుకుని నీటి మీద తేలుతున్నా. టైగర్ షార్క్ ఒకటి నా భుజాన్ని సర్ఫింగ్ బోర్డుని పక్క భాగాన్ని కలిపి కొరికేసింది. నాకేమీ అర్థం కాలేదు. ఆకస్మాత్తుగా నా చుట్టూ నీళ్లన్నీ ఎర్రగా కనిపించే సరికి భయం వేసింది. నా భుజానికి సర్శలేదు. అప్పుడు నా చేయి లేదని గుర్తించా. ఆసుపత్రికి తరలించే లోపే 60 శాతం రక్తం పోయింది. మెలకువ వచ్చేసరికి ఆసుపత్రిలో ఉన్నా. అదే రోజు నాన్న మోకాలికి శస్త్ర చికిత్స చేయడానికి ఏర్పాట్లు చేశారు. సమయానికి వైద్యులు ఉండటంతో నాకు వెంటనే చికిత్స అందింది. నేనింక ఏమీ చేయలేనని అందరూ అనుకున్నారు. వారి అభిప్రాయం తప్పు అని చెప్పాలనిపించింది. అప్పటికి నా వయసు 13 ఏళ్లే. నా పట్టుదలతో వైకల్యాన్ని ఓడించాను. ధైర్యాన్ని నింపుకొన్నా గాయం మానిన వెంటనే మూడు వారాలకే సముద్రంలోకి అడుగుపెట్టా. మొదట్లో షార్క్ వస్తున్నట్లు భయం వెంటాడేది. ఈసారి దానికి దొరక్కూడదు అని చెప్పుకొనేదాన్ని. ఒంటి చేత్తో సాధన చేయడానికి సర్ఫింగ్‌బోర్డును పొడవుగా, దళసరిగా చేయించుకున్నా. ఒంటి చేత్తో బ్యాలెన్స్ చేయడానికి చాలా కష్టపడ్డా. చివరకు విజయం సాధించా. ప్రమాదం జరిగిన 26 రోజులకే ఓ పోటీలో కూడా పాల్గొన్నా. షార్క్ దాడిలో పాడైన నా సర్ఫింగ్‌బోర్డు, దుస్తులను కాలిఫోర్నియాలో మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచారు' అని చెబుతుంది.

**తన గురించి..** వికలాంగుల్లో స్ఫూర్తి నింపేందుకు తననే ఓ ఉదాహరణగా చూపించాలనుకుంది బెథాని. దాంతో సర్ఫింగ్ పోటీల్లో పాల్గొంటూనే, వేదికలపై ప్రసంగించడం మొదలుపెట్టింది. తన అనుభవాలన్నింటినీ 'సోల్ సర్ఫర్' పేరుతో పుస్తకంగా తెచ్చింది.




తర్వాత మొత్తం 8 పుస్తకాలు రాసిందీమె. ప్రపంచంలోనే ఉత్తమ మహిళా సర్ఫర్లలో ఒకరిగా ఎదిగింది. ఈమె జీవితకథ 'సోల్ సర్ఫర్ సినిమాగా విడుదలైంది. ఆడమ్‌తో కలిసి ఏడడుగులు నడిచింది. తను ఇద్దరు పిల్లల బాధ్యతలన్నీ తానే చూసుకుంటోంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌కు 20 లక్షల మందికిపైగా ఫాలోవర్స్ ఉన్నారు. ప్రపంచంలోనే రిప్ కర్ల్ కప్ పోటీల్లో పాల్గొన్న తొలి మహిళగా, 6 సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా, టాప్ ర్యాంక్ మహిళా సర్ఫర్‌గా నిలిచింది. 'ఫ్రెండ్స్ ఆఫ్ బెథానీ' సంస్థను స్థాపించి లక్ష్యానికి వైకల్యం అడ్డుకాదంటూ అందరిలో స్ఫూర్తిని నింపుతోంది. ❑

# ఆభరణాల్లో వినాయకుడు









శుభకార్యాన్ని ప్రారంభించాలంటే వినాయకుడిని కొలుస్తాం. చేపట్టిన కార్యాన్ని శుభప్రదం చేయడానికి ముందుండి నడిపించే ఆ విఘ్నాధిపతి ఇప్పుడు పడతుల ఆభరణాల్లోనూ కొలువయ్యాడు. అందమైన నగల్లో రాళ్లు, ముత్యాలు, పగడాలు వంటి నవరత్నాల నడుమ లంబోదరుడు ఆసీనుడై ఆశీస్సులు కురిపిస్తున్నాడు.













**చెలి చిట్కా**

తరిగిన బంగాళ దుంపలు రంగు మారకుండా ఉండాలంటే ఆ ముక్కలపై కొద్ది వెనిగర్ చల్లండి.

## ఆరోగ్య భాగ్యం

# ఋతువుల మార్పుతో వ్యాధులు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

సముద్రం భూమి పీడన వ్యత్యాసం వల్ల మన దేశంలో 6 ఋతువులు ఏర్పడతాయి. ప్రతి ఋతువు 2 నెలల కాలవ్యవధి కల్గి ఉంటుంది, ఋతువుల్నే సీజన్స్ అని అంటారు.

**వసంత ఋతువు:** చెట్లు చిగురించి పూలు పూస్తాయి. ఇది మార్చి 20 నుండి మే 20 వరకు ఉంటుంది. వాతావరణ ఉష్ణోగ్రత 20 డిగ్రీ నుండి 30 డిగ్రీ.సె ఉంటుంది.

**గ్రీష్మ ఋతువు :** అధిక వేడి 40-45 డిగ్రీ.సె. ఉంటుంది. ఇది మే 20 నుండి జూలై 20 వరకు ఉంటుంది.

**వర్ష ఋతువు :** ఇది జూలై 20 నుండి సెప్టెంబరు 20 వరకు ఉంటుంది. చాలా వేడి, తేమ కల్గి అధిక వర్షాలు పడతాయి. ఉష్ణోగ్రత 20-35 డి.సె. ఉంటుంది. **శరదృతువు :** ఇది సెప్టెంబరు 20 నుండి నవంబర్ 20 వరకు ఉంటుంది. తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది.

**హేమంత ఋతువు :** ఇది నవంబరు 20 నుండి జనవరి 20వరకు ఉంటుంది. ఉష్ణోగ్రత 20-25 సె.ఉంటుంది. **శిశిర ఋతువు:** ఇది ఆకురాలే కాలం. ఇలా ప్రతి ఋతువులో కలిగే వాతావరణంలోని మార్పుల కనుగుణంగా అనేక వ్యాధులు ప్రబలుతుంటాయి. వీటినే సీజనల్ డిసీజెస్ అని అంటారు. ఇవి చిన్న జలుబు- దగ్గు నుండి ప్రాణాంతకరమైన వ్యాధులు స్ట్రోక్ మయోకార్డియల్ ఇన్ఫెక్షన్, బ్రెయిన్ ఫీవర్ వరకుంటాయి. ఇది సీజనాలిటీ మీద ఆధారపడి ఉంటుంది. దీన్ని బట్టి ఋతు వుల్ని ఒక కాలంగా పరిగణించడమైనది. ఇది 100 నుండి 120 రోజులుంటుంది. ఇవి అరబిక్ పదం ఆనసూన్ నుండి వచ్చింది దీని అర్థం సీజన్. ఒక కాలం - 2 ఋతువులు**అవి.** 1. వేసవి కాలం : మార్చి నుండి జూన్ వరకు 25- నుండి 40 డిగ్రీ.సె ఉష్ణోగ్ర ఉంటుంది. దీన్నే ప్రీమాన్‌సూన్ అంటారు. వేసవిలో వచ్చే వ్యాధుల్ని ప్రీ మాన్ సూన్ డిసీజెస్ అని అంటారు. **వర్షాకాలం :** జూన్ నుండి అక్టోబర్ వరకు 15-35 డిగ్రీ.సె ఉష్ణోగ్రత ఉంటుంది. దీన్నే మాన్‌సైన్ అం టారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్ని మాన్‌సూన్ డిసీజెన్ అని అంటారు.

**చలికాలం :** నవంబరు నుండి మార్చి వరకుండి 5-25 డిగ్రీ.సె. ఉష్ణోగ్రత ఉంటుంది. దీన్నే పోస్ట్ మాన్‌సూన్ అంటారు. చలికాలంలో వచ్చే వ్యాధుల్ని పోస్ట్‌మాన్‌సూన్ డిసీజెస్ అంటారు. **వేసవికాలం :** ఇది ఇంగ్లీష్ పదం ఎస్‌యుఎంఆర్, ప్రోటోజెర్మ నిక్ పదం ఎస్‌యుఎంయుఆర్, ఇండోయు రోపియన్ ఎస్‌యుఎంఎం ఇఆర్ నుండి వచ్చింది.దీన్నే సుమ్మి, సమ్, సమ్ సమ్,సన్‌షైన్ అని అంటారు. దీని అర్థం వేడి అని ఇది వసంత ఋతువు ఆకురాలేకాలం మధ్య వస్తుం ది. వేసవిలో పగలు ఎక్కు వగా ఉండి రాత్రి తక్కువగా ఉంటుంది. వేడగాలలు, వేసవి తాపం ఎక్కువగా ఉంటుంది. అధిక చెమట బండి అని ఆవిరి అయ్యే ప్రక్రియలో భాగంగా శరీరాన్ని చల్లపరుస్తుంది. చెమట రూపం నీరు, లవణాలు పోవడం వల్ల ఎనర్జీ తగ్గి డీహై డ్రోషన్, వడదెబ్బ వస్తుంది. చర్మంపై చెమటకు, దుమ్ము, ధూళికి మలినాల వల్ల చెమట కాయలు, సెగగడ్డలు, చర్మ వ్యాధులు వస్తాయి. కలుషిత నీరు వల్ల టైఫాయిడ్, జాండీస్ వస్తుంది. దోమల వల్ల గాలి ద్వారా వ్యాపించే ఇన్ఫెక్షన్స్ వల్ల ఫ్లూ, విరేచనాలు, తల నొప్పి, నీరసం, ఫుడ్ సాయిజనింగ్, ఆహార పదార్థాలు వేడికి త్వరగా చెడిపోవడం వల్ల గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్స్, మలబద్ధకం, మొలలు, కండ్ల కలక, పొంగు, గవడబిళ్లల వాపు, చికెన్‌పాక్స్ వంట వ్యాధులు పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తాయి. వేసవిలో ఎంటరో వైరస్ వల్ల, జలుబు, దుమ్ము, ధూళి వల్ల, ఎలర్జిటిక్ వ్యాధులు వస్తాయి. వేసవి వ్యాధుల్నే సమ్మర్ డిసీజెస్, ఇన్ఫెక్షువస్ డిసీజెస్ అంటారు. ప్రతి సంవత్సరం 10-15 మిలియన్స్ మంది వేసవిలో అనేక తరుణ వ్యాధుల నండి అంటు వ్యాధుల వరకు బాధపడు తుంటారు. ❑

# మినుప లడ్డు

**కావలసినవి:** మినపప్పు- అరకేజీ, పచ్చికోవా తురుము- ఒకటీస్పూను, బాదం పప్పుల పొడి-ఒకటీ స్పూను, పంచదార నీళ్లు-3 టీస్పూన్లు, ఏలకుల పొడి -అరటీస్పూను, నెయ్యి- ఒక టేబుల్ స్పూను, గార్నిషింగ్ కోసం బాదం పప్పులు-కొద్దిగా

**తయారీ :** మినపప్పుకు తగినన్ని నీళ్లు జతచేసి ఆరు గంటలు నానిన తరువాత, నీళ్లు వడకట్టి, పక్కన ఉంచాలి. స్టౌ మీద బాణలిలో నెయ్యి వేసి కరిగిచాలి. మినపప్పు జత చేసి సన్నని మంట మీద బంగారు రంగులోకి వచ్చేవరకు ఆప కుండా కలుపుతుండాలి కోవా తురుము జతచేయాలి. బాదం పప్పుల పొడి జత చేయాలి పంచదార నీళ్లు ఏలకుల పొడి జత చేసి ఆపకుండా కలిపి దింపి చల్లార్చాలి. ఉండలుగా చేసి, బాదం పప్పులతో అలంకరించాలి.



# పిల్లలతో ఇలా ఆడేయండి..

**ఆరోగ్య మనో, ఉత్సాహం నింపడానికనో.. పిల్లల్ని స్కూలు నుంచి వచ్చాక కొద్దిసేపు ఆడుకోనిస్తాం. బయటేమో వర్షాలు. తడిస్తే జలుబు, జ్వరాలంటూ ఇబ్బంది పడతా రని మన భయం. వాళ్లకేమో నీళ్లలో ఆడటమంటే సరదా. అలాగని ఇంట్లోకూర్చొని ఆడుకోమంటే బోర్ అనేస్తుంటారు. అలాంటప్పుడు ఈ మార్గాల్ని అనుసరించేయండి.**

- ఎంత నచ్చి కొనుక్కున్నా ఒకే బొమ్మలతో రోజూ కూర్చొని ఆడమంటే వాళ్లకి మాత్రం ఏం ఉత్సాహముంటుంది? కాబట్టి, ఎక్కువసేపు కూర్చోబెట్టే ఆటలపై దృష్టిపెట్టండి. ఒక డబ్బాలో కొన్ని పదాలను రాసి చిన్న చీటిలుగా చేయండి. డ్యాన్స్, ఎక్సర్‌సైజ్, ఆలోచనకు పదునుపెట్టే ఏదైనా పని చేయడం, పొడుపు కథలు.. ఇలా భిన్న అంశాలకు ప్రాధాన్యమివ్వండి. వ్యాయామం, బుర్రకు పదును, చదవడం.. ఇలా బోలెడు విషయాలకు చోటిచ్చినట్టవుతుంది. అయితే మీరూ భాగస్వాములవ్వడం తప్పనిసరి.
- జిగ్‌సా పజిల్స్.. ఒక ఫొటో లేదా పెయింట్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి ఉంటుంది. వాటన్నిటినీ ఒకచోట చేరిస్తే కానీ దాని అందం తెలీదు. సమయం తీసుకోవడమే కాదు. బోలెడు విషయాల్నీ నేర్పిస్తుంది. పూర్తిచేయడానికి ఏకాగ్రత, ఓపిక నిశిత పరిశీలన వంటి ఎన్నో లక్షణాలు కావాలి. అవన్నీ అలవడతాయి. మీరూ ఓ చేయి వేస్తే.. ఇంకాస్త ఉత్సాహంగా పూర్తిచేస్తారు.
- బొమ్మలతో కూడిన పజిల్స్ దొరుకుతున్నాయి. బొమ్మకు తగ్గ స్పెల్లింగ్ చేర్చడం, రంగులు వేయడంలాంటి భిన్న రకాలను ఎంచుకుంటే సరి. ఇద్దరు ముగ్గురుండి కలిసి పూర్తిచేస్తే బోలెడు కాలక్షేపం పైగా ఆలోచనతోపాటు భావప్రకటన నైపుణ్యాలూ మెరుగుపడతాయి.
- రంగు రంగుల క్లేని తెచ్చి నచ్చిన వాటిని రూపొందించమనండి. లేదూ మీరే పిండిలో రంగులు కలిపిచ్చినా సరే. ఆ చిన్న మెదళ్లలో ఎంత సృజనాత్మకత ఉందో తెలుస్తుంది. వాళ్లకు తెలియలేదా.. మీరే ఫలానా నువ్వు, పండు, జంతువును చేయమని చెప్పండి. ఉత్సాహంగా చేసేస్తారు. మీరూ వాళ్లతో పోటీపడి చేస్తే ఇంకా మంచిది. అయితే రసాయన రహితమైన వాటిని ఎంచుకోవడం మాత్రం మర్చిపోవద్దు.



# నిత్యాగ్నిహోత్రం

**హోమం, యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాటకలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞాయాగాదులు, హోమాలు నిర్వహించడం చాలా తక్కువైపోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినాల్లోనే చేయడం చూస్తున్నాము. హోమాలు, యజ్ఞయాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిడు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయు లు, అనార్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞయాగాదులు చేసినదానితో సగం పుణ్యకార్థం, అందుకే 'అన్నం పరబ్రహ్మస్వరూపం' అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూటకాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించినట్లే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞయాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లూ ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిధులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞయాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్చారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శుచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు. ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్ఠ సమయాల్లో చేయరాదు. చేసినప్పటికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. అయితే ఇప్పుడూ పరిస్థితుల్లో నూటికి అరవై నుండి డబ్బై శాతం మందికి వంట చేయడం తప్పడంలేదు. ఇప్పటికీ ఉమ్మడి కుటుంబాల్లో పెద్దవారు బహిష్ఠ వచ్చిన స్త్రీలను వంట చేయనివ్వరు. అలా చేయడం కాస్త యిబ్బందిగానే ఉంటుంది. కానీ ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారతదేశంలో హిందూ మతానకి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేరితత్పన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑

ఆధ్యాత్మికం

## సభ్యత మరిచిన కొడాలి నాని: తెదేపా మహిళా నేతలు ధ్వజం

చిలకలూరిపేట, సెప్టెంబరు11,ప్రభాతవార్త: గుడివాడ వైయస్ఆర్ పార్టీ శాసనసభ్యుడు కొడాలినానిపై పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళ నేతలు మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకొనేది లేదు అని కొడాలి నానిని ఉద్దేశించి హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ శాసనసభ్యుడు కొడాలినాని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఖండించారు. వయసుకు కూడా మర్యాద ఇవ్వని సంస్కారం కొడాలినానిది అని,ఇద్దరు కూతుళ్ల ఉన్న కొడాలి నాని సభ్యత మరిచి చంద్రబాబునాయుడు గారి శ్రీమతి నారా భువనేశ్వరి గారి మీద పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడటం దారుణమన్నారు. ఇది తెలుగుజాతి మహిళలమీద దాడిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చ జరగకుండా వ్యక్తిగత దూషణలకు దిగటం మంచిదికాదన్నారు. తెలుగుదేశం పార్టీ మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జమాల్‌భాష, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నజీరున్నీసా బేగం, చిలకలూరిపేట నియోజకవర్గ టౌన్ మహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకురాలు వీరకుమారి తదితరులు పాల్గొన్నారు.



## కొడాలి నాని గడ్డిబొమ్మ దహనం





చిలకలూరిపేట, సెప్టెంబరు11,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులపై గుడివాడ శాసనసభ్యుడు కొడాలినాని చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ టిడిపి నాయకులు నరసరావుపేట సెంటర్‌లో ఉన్న జాతీయ రహదారిపై కొడాలి నాని దిష్టిబొమ్మ దహనంచేసి నిరసన వ్యక్తం చేశారు. కొడాలి నాని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ర్యాలీగా పట్టణపోలీస్ స్టేషన్‌కు వెళ్లి కొడాలి నానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అర్బన్ యస్ఐ మోహన్‌కు పిర్యాదుచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండరీపురం రోటరీక్లబ్ మెగా వైద్య శిబిరం

చిలకలూరిపేట, సెప్టెంబరు11,ప్రభాతవార్త: పట్టణంలో సాధినేని చౌదరయ్య హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం రోటరీక్లబ్ పండరీపురం, నరసరావుపేటకు చెందిన ప్రముఖ హస్పటల్ మహాత్మాగాంధి హస్పటల్ సంయుక్తంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి షుమారు వెయ్యిమంది రోగులు హజరై చికిత్స పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,రోటేరియన్ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి ధనలక్ష్మీ గ్రూఫ్ ఆఫ్ ఇండస్ట్రీస్ డైరక్టర్స్ హనుమంతరావు, మరియు రాఘవరెడ్డిగారు పాల్గొని శిబిరం ప్రారంబించారు. ఉదయం 9గంటలనుండి సాయంత్రం 4గంటల వరకూ వచ్చిన రోగులకు బిపి, షుగర్ పరీక్షలు, ఇసిజి, ఇతర పరీక్షలు నిర్వహించి రోగులను పరీక్షించి వారికి షుమారు రూ లక్ష విలువచేసే మందులను ఉచితంగా అందచేశారు. ఈ క్యాంపునందు గుండె, నరములు, కిడ్ని, చర్మవ్యాదులకు సంబంధించిన డాక్టర్లు డాక్టర్ కె శ్రీనివాసరెడ్డి, డాక్టర్ యస్ ప్రదీప్‌కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ ప్రసాద్, డాక్టర్ వై గాయత్రి పాల్గొని రోగులకు సేవలు అందించారు. క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి రాఘవయ్య, సెక్రటరీ రంగానాయక్, రఘురామిరెడ్డి, ఆదినారాయణ, అలంగార్ మోహన్,సుబ్రహ్మణ్యం, ప్రభాకరరెడ్డి, సింగారావు, బాస్కరరెడ్డి, రామకృష్ణ, వీరాంజనేయులు తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో 'అల్లూరి జయహే'

చిలకలూరిపేట, సెప్టెంబరు11,ప్రభాతవార్త: మండలంలోని పోతవరం కస్తూరిబా గాంధి బాలిక విద్యాలయంలో రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఆదివారం అల్లూరి జయహే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవం, 125 సంవత్సరాల అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని అల్లూరిజయహే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చరిత్ర ఉపన్యాసకులు, రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు తోటకూర వెంకటనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజు చేసినటువంటి పోరాటం గురించి వివరించారు. నేటి యువత అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి హరిదాసులు శ్రీనివాసరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గళ్లా సాంబశివరావు, ఆళ్ల వేమనరెడ్డి, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల ఉమ్మడి సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు: ఎస్టీయు డిమాండ్

చిలకలూరిపేట, సెప్టెంబరు11,ప్రభాతవార్త: ఉపాధ్యాయులు ఉమ్మడి సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని యస్టియు రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యస్టీయు భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌యంలకే డిడిఒ అధికారాలు ఇవ్వాలని, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, ప్రావిడెంట్ ఫండ్ నిధి మంజూరు చేయాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటయ్యే మండలానికి ఇద్దరు యంఇఒల విధానంలో భాగంగా 762 యంఇఒ పోస్టులు, మరియు ప్రస్తుత ఖాళీలు 248 మొత్తం 920 పోస్టులు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉమ్మడి సీనియారిటి ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలకు గరిష్ట పరిమితి 8 సంవత్సరాలు కొనసాగించాలని, పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని, యంటియస్ అయలు చేయాలని, మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు 010 హెడ్‌ద్వారా జీతాలు, పదోన్నతులు ఇవ్వాలన్నారు. అన్ని రకాల యాప్‌లు రద్దుచేయాలని అన్నారు.జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ నాయకులు జమీర్‌భాష, హనుమంతునాయక్, ఐ అంకమ్మరావు, పి సాగర్‌బాబు, యం చినవెంకటస్వామి, ఏడుకొండలు, జయప్రకాష్, అట్లూరి శ్రీనివాసరావు, సోంలానాయక్, టి రాజేష్, యం రామాంజనేయులు, ఫరిశా తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పద స్థితిలో ప్రైవేటు టీచర్ ఆత్మహత్య



చిలకలూరిపేట, సెప్టెంబరు11,ప్రభాతవార్త: అనుమానాస్పద స్థితిలో ప్రైవేటు టీచర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో రెడ్లబజారులో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రెడ్లబజారులో నివాసముంటున్న వివాహిత దీపిక ఒక ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తోంది. భర్త మణి ప్రకాష్ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు దీపిక ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినది. కాగా మధ్యాహ్నం రెండు గంటలకు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆమె తల్లికి అనారోగ్యంగా ఉండటం వలన మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఆమె భర్త మణిప్రకాష్ తెలిపారు.

## గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన



క్రోసూరు సెప్టెంబర్ 11 ప్రభాత వార్త : పౌష్టికాహార మాసోత్సవాలను మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల నందు అంగన్ వాడీ కార్యకర్తలు సామూహికంగా కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టిహారం తీసుకోవాలని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యం పదిలంగా ఉండడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ప్రతి తల్లి బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వడం వలన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఏడాది లోపు పిల్లలకు పౌష్టికాహార లోపం ఆకు కూరలు పాలు మాంసం, ఏ.సి విటమిన్‌లు ఉన్న ఆహారం ఇవ్వాలని అన్నారు. ఏడాది దాటిన చిన్నారులకు పౌష్టికాహార లోపం ఉంటే ఉబ్బు నంజు వ్యాధికి గురవుతారన్నారు. వ్యాధి నివారణకు పోషకాలున్న ఆహారం తప్పక ఇవ్వాలని అన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పఆల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## తాలూకా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : తాలూకా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయకచవితి ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవల్లిక సత్యం, వేణుమాధవరావు, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వాసవి సేవాసమితులు ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. నరసరావుపేట పల్నాడు జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పట్టణాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఐదు వేల ఉద్యోగుల కుటుంబాలు నరసరావుపేటకు తరలిరావడం జరిగిందన్నారు. కార్పోరేట్ సంస్థలు ఒక్కొక్కటిగా ఏర్పడుతున్నాయన్నారు. నరసరావుపేటకు మంచి భవిష్యత్తు ఉందని, ఇప్పటికే ఎడ్యుకేషనల్ సెంటర్‌గా, మెడికల్ హబ్‌గా కొనసాగుతుందన్నారు. వ్యాపార వర్గాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. దళారులు లేరన్నారు. నిబంధనల పేరుతో వ్యాపారులను అధికారులు ఎవరూ గత మూడేళ్ళలో ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవని, భవిష్యత్తులో ఉండబోవని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## నిబద్ధతతో సమాజానికి సతీష్ సేవలు



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : నిబద్ధతతో సమాజానికి సతీష్ సేవలు అందించారని బిజెపి పట్టణ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ అన్నారు. స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో రోడ్డు ప్రమాదంలో కనుమూసిన బిజెపి నాయకులు తాడువాయి వెంకట సతీష్ సంతాప సభను ఆదివారం రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సతీష్ కృషి చేశారని తెలిపారు. ఆయన మృతి పార్టీకి, సమాజానికి తీరని లోటన్నారు. వారిని స్మరించుకుంటూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సైదారావు, రవిశంకర్, కోటేశ్వరరావు, కామినేని హనుమంతరావు, రత్తయ్య, బాషా, దేవిశెట్టి శ్రీనివాసగుప్తా పాల్గొన్నారు.

## రొంపిచర్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన



రొంపిచర్ల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన గణపతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదే విధంగా గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను పుట్టిన గ్రామంలో ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ముద్దుబిడ్డగా తనను ఆదరించిన గ్రామంలోని అన్నివర్గాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు ఎన్నికల్లోనూ ఐకమత్యంతో గ్రామస్తులు మంచి మెజార్టీని అందించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ గ్రామస్తుల ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా, వై.ఎస్.జగన్ రెండవ సారి ముఖ్యమంత్రిగా విజయం సాధించేందుకు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పదవ తరగతి వరకు పాఠశాలను అభివృద్ధి చేసుకున్నామని, డిసెంబర్ నెలలో గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణాన్ని ప్రారంభించుకుందామన్నారు. భగవంతుణ్ణి ఆశీస్సులు, ప్రభుత్వ చేయూతతో, పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డుకు రాకేష్ ఎంపిక

నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు 2022కు పట్టణానికి చెందిన పల్నాడు కవి గూండాల రాకేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వివరాలను గూండాల రాకేష్ తెలియజేశారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీవిద్య వికాసిని ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ నిర్వహిస్తున్న తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. స్కోప్ ఫౌండేషన్ వారు ఈ అవార్డుకు తనను ఎంపిక చేశారని తెలిపారు. విద్యాధానం గొప్పదని భావించి ముందుకు వెళ్తున్నట్లు పల్నాడు కవి గూండాల రాకేష్ తెలియజేశారు.

## కొడాలి నానికి వ్యతిరేకంగా నిరసన ...పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : మాజీమంత్రి కొడాలి నానికి వ్యతిరేకంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ, దిష్టిబొమ్మ దగ్ధంతో పాటు పోలీస్‌స్టేషన్‌లో టిడిపి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుపై చేసిన అణుచిత వ్యాఖ్యలను డాక్టర్ అరవింద్‌బాబు ఖండించారు. ఆయన మానవత్వం లేని దుర్మార్గుడని విమర్శించారు. మహిళలను అగౌరవపరిచారని, త్వరలో ఆయనకు మహిళలు గట్టిగా బుద్ధి చెప్తారన్నారు. గంజాయి వ్యాపారం చేసే అతనికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు. చంద్రబాబు రాజకీయ బిక్ష పెడితే నయవంచన చేసి దూషణలు చేయడం శోచనీయమన్నారు. నిరసన కార్యక్రమం సందర్భంగా పోలీసులకు, టిడిపి నాయకులకు కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియాల రమేష్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, పులిమి రామిరెడ్డి, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ



నరసరావుపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : సిపిఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, నాగేశ్వరరావు, చంద్రపాల్, రాజు, గౌస్‌లు ఆదివారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి సిపిఐ జాతీయ మహాసభలు విజయవాడలో జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడ నగరంలో జరుగుతున్నాయన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సులవరం సుధాకరరెడ్డి, డి.రాజా, కె.నారాయణ, అనేక మంది జాతీయ నాయకులు, మేధావులు, ఇతర దేశాల నుండి కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు మహాసభలకు హాజరౌతారన్నారు. అక్టోబర్ 14 న జరిగే ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని కాసా రాంబాబు విజ్ఞప్తి చేశారు.

## బియ్యం, నిత్యావసర సరుకులు వితరణ



వినుకొండ,సెప్టెంబర్11,ప్రభాతవార్త: బ్రాహ్మణ సేవా సంఘం సమితి సేవా కార్యక్రమాల్లో పేద బ్రహ్మణ కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమ పట్టణంలోని జీ.వీ మాధవరావు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ప్రతి నెల ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న చింతలచెర్వు రఘు, చింతలచెర్వు భద్రయ్య, శ్రీనివాసుల శ్రవణ్‌కుమార్‌లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గాలి శ్రీనివాసరావు, డి. శ్రీనివాసచార్యుల, బి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని 130వ జయంత్యుత్సవాలు

మాచర్ల, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : వివేకానందుని 130 జయంతి సందర్భంగా పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో కన్వినర్ మెట్టు గోవిందరెడ్డి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి



నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివేకానందుని బాటలో నడవాలన్నారు. మంచి మార్గంలో నడిచేందుకు వివేకానందుని పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగలకుంటలో వ్యక్తి ఆత్మహత్య



మాచర్ల క్రైం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలోని గంగలకుంట గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీహరి పేర్కొన్నారు. శనివారం రాత్రి ఇంట్లోని వారు నిద్రిస్తున్న సమయంలో దుద్దేల రోశిరెడ్డి (42) ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మల్లేశ్వరి అనే మహిళ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదు: తెదేపానేత సురేష్ యాదవ్



కారంపూడి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నేత చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి మాజీ మంత్రి కొడాలి నానికి లేదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సభ్యసమాజం సిగ్గుపడేలా చంద్రబాబు కుటుంబం పై చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. నాని నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. కొడాలి నానికి విశ్వాసం లేని వ్యక్తిని బి ఫారం ఇచ్చి రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబునాయుడు గురించి మాట్లాడటం సబబుకాదన్నారు. ఆంధ్రుల ఆరాధ్యదైవమైన ఎన్‌టిఆర్ కుమార్తె గురించి అర్హతనీకుందాని ప్రశ్నించారు. నోరు అదుపులో పెట్టుకోకుంటే నడిరోడ్డు మీద పార్టీ కార్యకర్తలు బుద్ధి చెబుతారన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, పంగులూరి పుల్లయ్య, తండా మస్తాన్ జాని, కటికల బాలకృష్ణ, దొర్నాల నాగిరెడ్డి, బొల్నేడి మల్లిఖార్జున, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మయ్య, సాయి పవన్‌కుమార్‌లున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



కారంపూడి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం జరిగింది. కారంపూడికి చెందిన ఎన్ ఏసు(55) గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడని ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. వ్యక్తి గురించి తెలిసిన వారు బంధువులు పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

## కృష్ణంరాజుకు ఘన నివాళి



దుర్గి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : సినీనటులు, బిజెపి నాయకులు, మాజీ కేంద్ర మంత్రి కృష్ణంరాజు మృతి పట్ల స్థానిక బిజెపి నాయకులు తన సంతాపాన్ని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు మాట్లాడుతూ సినీరంగంలో రెబల్‌స్టార్‌గా, రాజకీయాలలో క్రమశిక్షణ గల వ్యక్తిగా, కేంద్ర మంత్రిగా దేశ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. బిజెపి నాయకులు వారణాసి నాగేశ్వరరావు, నాగెండ్ల మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలి



దుర్గి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : విజయవాడలో అక్టోబర్‌లో 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరిగే సిపిఐ 24వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి ప్రసాద్ పిలుపునిచ్చారు. సభల జయప్రదం కోసం జనసమీకరణలో భాగంగా ఆయన ఆదివారం దుర్గిలో ఆ పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తూ ప్రజల, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. దేశవ్యాప్తంగా 1975లో విజయవాడలో సిపిఐ మహాసభలు జరిగి 47 సంవత్సరాల అనంతరం తిరిగి అక్టోబర్ 14నుంచి 18వ వరకు విజయవాడలో మహాసభలు జరుగుతున్నాయన్నారు. అంతకముందు సిపిఐ సీనియర్ నేత కాసుల మహాలక్ష్మమ్మ ఇంటికి పార్టీ శ్రేణులతో కలసి ఆమెను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె సమక్షంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిట్టిప్రోలు ఆంజనేయులు, అమరేశ్వరరావు, కాలా శివయ్య, మారుగుండ్ల అమ్మోరయ్య, వెంకటేశ్వర్లు, కాసు లక్ష్మీనారాయణ, శేషయ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.25లక్షలు పలికిన వినాయకుని లడ్డు



దుర్గి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : దుర్గి వేణుగోపాలస్వామి దేవాలయం సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డుకు వేలంపాట నిర్వహించగా రూ.1.25లక్షలు పలికింది. గ్రామానికి చెందిన వెలిదండి చంద్రజ్యోతి అత్యధికంగా పాడి వినాయకుని లడ్డును సొంతం చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారిని అలంకరించేందుకు రూ.12వేల విలువ కరెన్సీ నోట్లతో ఏర్పాటు చేసిన దండను రూ.41వేలకు పగడాల యలమంద పాట పాడి సొంతం చేసుకున్నారు.

## జగనన్న కాలనీలు జలమయం





పెదకూరపాడు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త : కొద్దిపాటి వర్షానికే జలమయంగా మారిన జగనన్న కాలనీలు కనీస మౌలిక వసతుల కల్పనలో విఫలం. ప్రతి లబ్ధిదారుల నుంచి మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం రూ.70 వేల వరకు ప్రభుత్వం వెచ్చించినా నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని తీసుకెళ్ళేందుకు కూడా ఇబ్బందికరంగా ఉందని లబ్ధిదారులు వాపోతున్నారు. నియోజకవర్గం మొత్తం మీద ఒక్క బలుసుపాడు గ్రామంలో తప్ప మరే గ్రామంలో సరైన వసతుల కల్పన లేవు. బలుసుపాడు గ్రామంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో గృహాలు మంజూరైనప్పుడు సి.సి.రోడ్ల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. మిగిలిచన వెంచర్లలో ఏ రోడ్డు చూసినా బురదమయం. ప్లాట్‌లన్నీ జలమయంగా మారాయి. మరికొన్ని లేఅవుట్‌లలో విద్యుత్ తీగల చోరీకి గురై రాత్రి వేళల్లో నిర్మానుష్యంగా తయారయ్యాయి. మౌలిక వసతుల కల్పనలో పురోగతి లేకపోవడంతో లబ్ధిదారుల నిర్మాణాల ముందుకు సాగడం లేదు. ఇనుము, ఇటుక, కంకర రేట్లు అధిగమించడంతో ప్రభుత్వం అందించే రూ.1.80 లక్షలు లబ్ధిదారునికి సరిపోని పరిస్థితి ఏర్పడింది. అప్పులు చేసి నిర్మాణం చేపడదామంటే నిర్మాణాలకు వెళ్ళే దారులు జలమయమై ఇబ్బందులకు గురవుతున్నామని, మౌలిక వసతులు కల్పించాలని ఆయా గ్రామాల జగనన్న కాలనీవాసులు కోరుతున్నారు.

## 140మంది విజ్ఞాన్స్ లారా విద్యార్థులకు ఉద్యోగాలు



పొన్నూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలోని నాలుగో సంవత్సరానికి చెందిన 140మంది విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థలైన టీసీఎస్, డిజిటల్, ఇన్ఫోసిస్, యాక్సెంచేర్ వంటి కంపెనీలకు ఎంపికయ్యారని విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ యాక్సెంచర్ కంపెనీకి 85మంది విద్యార్థులు, టీసీఎస్ డిజిటల్‌కు 40మంది, ఇన్ఫోసిస్ హాక్ విత్ ఇన్ఫీ, ఇన్ఫీటీక్యూ 15మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన 140మంది విద్యార్థులు రూ.3.6లక్షల వార్షిక వేతనం నుంచి రూ.8లక్షల వార్షిక వేతనానికి ఎంపికయ్యారని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులలో సీఎస్ఈ విభాగం నుంచి 63మంది, ఈసీఈ విభాగం నుంచి 52మంది, ఐటీ విభాగం నుంచి 16మంది, ఈఈఈ విభాగం నుంచి 9మంది ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రిన్సిపాల్ ఫణీంద్రకుమార్, ఉపాధి కల్పనాధికారులు, ఆయా విభాగాల అధిపతులు పాల్గొని అభినందించారు.

## ఘనంగా గణపతి హోమం: భక్తిశ్రద్ధలతో నిమజ్జనం



పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: జై బోలో గణేష్ మహారాజ్‌కీ జైజై....గణపతి బప్పా....మోరియా....గణపతి బప్పా మోరియా...అనే భక్తుల నినాదాలతో ఇటికంపాడు రోడ్డులో వైకాపా పట్టణ ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునికి ఆదివారం నిమజ్జనోత్సవం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఇక్కడ ఏర్పాటు చేసిన గణనాధునికి 11వ రోజున నిమజ్జన కార్యక్రమం జరుగుతుంది. నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని గణపతి హోమం నిర్వహిస్తారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వట్టిప్రోలు రంగారావు మాట్లాడుతూ ప్రతి ఏటా అత్యంత భక్తిశద్ధలతో ఇక్కడ వినాయక ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఉత్సవాల పదకొండు రోజులు ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున తీర్థప్రసాదాలను భక్తులకు అందజేస్తామన్నారు. అదే విధంగా చివరి రోజు అయిన పదకొండవ రోజున భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తామని చెప్పారు. గణపతి హోమం నిర్వహించడం ద్వారా వర్షాలు పుష్కలంగా కురిసి ఈ ప్రాంతంలో పాడి పంటలు భారీగా పండుతాయని భక్తుల విశ్వాసమని చెప్పారు. నిమజ్జనోత్సవం సందర్భంగా భారీ ఎత్తున బాణా సంచా కాలుస్తూ, తీన్‌మార్, కనకతప్పెట్లతో పట్టణంలో ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టిప్రోలు రంగారావుతోపాటు ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే పీపుల్స్ డాక్టర్ ధ్యేయం



పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: ప్రజా సేవే పరమావధిగా క్రిష్టా క్రాప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో "పీపుల్స్ డాక్టర్" కృషి చేస్తోందని క్రిష్టా క్రాప్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్లు కాట్రగడ్డ క్రాంతికుమార్, సందీప్ బోయ పేర్కొన్నారు. నిడుబ్రోలు శ్రీ రాజరాజేశ్వరి దేవాలయ కళ్యాణ మండపంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్టా సొల్యూషన్స్ డైరెక్టర్లు మాట్లాడుతూ "సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే పీపుల్స్ డాక్టర్ వైద్య రంగంలో ప్రజల సేవ కోసం స్థాపించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న తమ రైతులు, ప్రజల కోసం ఉచితంగా వైద్య శిబిరాలను అవసరమైన చోట క్రిష్టా సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. పీపుల్స్ డాక్టర్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలు వైద్య పరమైన అభిప్రాయం కోసం సెల్ నెం:9553955678కు కాల్ చేయడం కానీ, మెసేజ్ చేయడం కానీ చేస్తే పీపుల్స్ డాక్టర్ సహాయాన్ని అందిస్తారని చెప్పారు. వైద్య పరమైన రెండవ అభిప్రాయాన్ని మీకు అందించేందుకు పీపుల్స్ డాక్టర్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. శిబిరంలో సుమారు 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ దుంపా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ మువ్వా ప్రదీప్, డాక్టర్ జగదీప్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బివి చౌదరి, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజు మృతి బిజెపికి తీరనిలోటు

పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి, సినీనటుడు కృష్ణంరాజు మృతి భారతీయ జనతాపార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు.



ఈ సందర్భంగా స్థానిక రూరల్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణంరాజు సినీ రంగంలో, రాజకీయ రంగంలో ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. మరీ ముఖ్యంగా అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి మంత్రి వర్గంలో కృష్ణంరాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలను కొనియాడారు. కృష్ణంరాజు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నివాళులర్పించినవారిలో ఆరె వెంకట్రావు, పూల సుబ్రహ్మణ్యం, పోతారి సోమేశ్వరరావు, దాసరి రమేష్, బుజ్జి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై పన్నుల బాదుడు: తెదేపా నేత బండ్లమూడి

పొన్నూరు, సెప్టెంబర్ 11,ప్రభాతవార్త: పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదలకు తీరని అన్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని జూపూడి, పెదపాలెం గ్రామాల్లో ఆదివారం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా బండ్లమూడి మాట్లాడుతూ డీజిల్, ఆర్టీసీ, విద్యుత్ చార్జీలను పెద్ద ఎత్తున పెంచారన్నారు.




పేద ప్రజలకు పట్టెడన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్లను కూలకొట్టారన్నారు. చెత్తపై పన్ను వేసి ప్రజల జీవితాలతో చెలగాట మాడుతు న్నారన్నారు. మౌళిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం వాటిని విస్మరించి పన్నుల మోతతో ప్రజల నడ్డి విరవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంటి నివేశన స్థలాలు ఎక్కడో లో తట్టు ప్రాంతంలో ఇస్తే పేదలు ఇళ్ళ నిర్మాణం ఎలా చేపడతారన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలు ఏ విధంగా సరిపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, చలసాని సీతారామయ్య, బొర్రు రామారావు, మండవ గౌతమ్, కంచర్ల రత్నమోహన్, మైలా జయరాజు, ఆశీర్వాదం, పెద్దన్న, రాజు, బుడ్డా బీరయ్య, పెందుర్తి శ్రీనివాస్, మున్నంగి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కరాటేలో మోహనసాయి ప్రతిభ

మంగళగిరి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు గారి బజారులో నివాసం ఉంటున్న జొన్నాదుల వెంకటరత్నం,రాజేశ్వరి దంపతుల కుమారుడు మోహనసాయి జాతీయస్థాయిలో పలు అవార్డులు మెడల్స్ సాధిస్తూ కరాటేలో ప్రతిభ చూపుతున్నారు. ఈనెల 4న ఒరుగల్లు డ్రాగన్ స్కూల్ ఆఫ్ జపాన్ కరాటే షుటోకాయ్‌వారు తెలంగాణా రాష్ట్రం కాజీపేటలో జాతీయస్థాయి నిర్వహించిన ఒరుగల్లు కప్ కరాటే పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి వరంగల్ ఏసీపీ తరుణ్ జోషిచే గోల్డ్ మెడల్ అందుకున్నాడు. సెప్టెంబర్ 10న ఏలూరు లో సీకో షుటోకాన్ అడ్వాన్స్ కరాటే డు ఇండియా వారు జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్-2022 పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచి సీకో షుటోకాన్ అడ్వాన్స్ కరాటే-ఇండియా జనరల్ సెక్రెటరి నాగం శివ చే గోల్డ్ మెడల్ మరియు అవార్డు అందుకున్నాడు. విజయవాడ శారదా కాలేజిలో ఇంటర్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న జొన్నాదుల మోహనసాయి మంగళగిరి కరాటే ప్రభాకర్ వద్ద గత 7సంవత్సరాల నుండి కరాటేలో శిక్షణ పొందుతున్నాడు. ఇప్పటికే పలు జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఎన్నో మెడల్స్ సాధించిన మోహనసాయి వారం రోజుల వ్యవధిలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అభినందనలు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందకుంటేఎలా -అధికారుల తీరుపై మోపిదేవి ఆగ్రహం

నిజాంపట్నం(రేపల్లె), సెప్టెంబరు 11, ప్రభాతవార్తః ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైనవారికి అందకపోతే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని ముత్తుపల్లిలో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయాలేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగిన ఓ వృద్ధురాలు తనకు గత 4 సంవత్సరాలుగా పింఛన్ రావటంలేదని తెలిపారు. తనకు వ్యవసాయ భూమిలేకపోయినా



ఉన్నట్లు రికార్డులలో నమోదైందని తనకు పింఛన్ ఇవ్వటంలేదని, తాను కడు పేదరాలినని చెప్పారు. స్పందించిన మోపిదేవి వెంటనే రెవెన్యూ, పంచాయితీ సిబ్బందిని పిలిపించారు. భూమిలేని పేద వృద్ధురాలికి భూమిలేదనే సర్టిఫికెట్ తీసుకుని పింఛన్ అందించలేకపోయారా మీరు పనిచేస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు ఇంత వరకు ఇలా అర్హులైనా ప్రభుత్వ పథకం అందలేదని ఎవరూ చెప్పలేదని తెలిపారు. ఇకనైనా మీరు పనిచేసి ఆ వృద్ధురాలికి పింఛన్ అందించాలని ఎంపిడిఓ నాగలక్ష్మిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి రాజీవ్, సర్పంచ్ పిట్టు లక్ష్మీ, పిట్టు ఏడుకొండలరెడ్డి, మోపిదేవి హరనాథ్, నర్రా సుబ్బయ్య, యార్లగడ్డ మదన్, నాజర్‌ఖాన్, విష్ణునారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## చినుకుపడితే చిత్తడే....

నగరం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త; రహదారుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ధూళిపూడి గ్రామంలోని తూర్పుబండెలవారిపాలెంలో సిసి రోడ్డు అస్తవ్యస్తంగా తయారైంది. చినుకు పడిందంటే రహదారిపై కాలినడకతో వెళ్లలంటే నరకమే కనబడుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. పాలకులు మారుతున్నారు, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ గ్రామంలోని అంతర్గత రహదారులు మాత్రము అలానే ఉంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వానా పడి వెలిసిన తరువాత నీరు అలానే రోజులతరబడి ఉంటున్నాయని, దీని వల్ల బురద ఏర్పడి దోమలుకు నిలయంగా మారుతున్నాయి. అసలే ప్రతి గ్రామంలోను సీజనల్ జ్వరాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వీటికి తోడు ఇలాంటి రోడ్ల వల్ల మరిన్ని సమస్యలు ఏర్పడుతున్నాయంటున్నారు. లక్షలాది రూపాయాలు పెట్టి వేసిన సిసి రోడ్డు నేడు రాకపోకలకు పనికిరాకుండా పోయిందని తెలుపుతున్నారు. దీనికి కారణం సిసి రోడ్ద వెంబడి డ్రెయినేజీ గతంలో ఉంది. కాలక్రమేణ అది కాస్త పూడుకుపోయి వర్షం పడినప్పుడు నీరు వెళ్లకపోవాటంతో రోడ్డు మీదనే మోకాళ్ల ఎత్తులో మురుగు నిలిచిపోతుంది. రోడ్డు వెంబడి పశువులను కట్టివేయటంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారుతుంది. రోడ్డు సమీపంలో ఉన్న రైతు మురుగునీరు తన భూమిలోకి వస్తాయని అడ్డువేయటంతో రోడ్డుపైనే నీరు రోజుల తరబడి నిలిచిపోయిన్నాయి. ఈ సీజన్‌లో ఇలా మురుగునీరు రోడ్ల మీదనే నిల్వ ఉంటే అంటువ్యాధులు వస్తాయని గ్రామస్తులు భయందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు లేకుండా రోడ్డుపైన నీరు నిల్లలేకుండా చర్యలు తీసుకుని, శానిటేషన్ చేస్తే కొన్ని సమస్యలు తగ్గుతాయని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలి: కంభంపాటి శిరీష


తుళ్లూరు సెప్టెంబర్11, ప్రభాతవార్తః మాజీ మంత్రి కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే ప్రజలే తరమికొడతారని టీడీపీ మహిళా విభాగం అధికార ప్రతినిధి కంభంపాటి శిరీష అన్నారు. ఆదివారం తుళ్లూరు మండల పరిధిలోని రాయపూడి సీడ్ యాక్సెస్ రోడ్డులో కొడాలి నాని అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా కంభంపాటి శిరీష మాట్లాడుతూ సీఎం జగన్‌కు నైతిక విలువలు ఉంటే తక్షణమే కొడాలి నానిని పార్టీనుంచి సస్పెండ్ చేయాలని.. కొడాలి నానికి మహిళపై ఏ మాత్రం గౌరవం అనేది ఉంటే ఆయనే రాజీనామా చేయాలన్నారు. మంత్రి పదవి పోయే సరికి కొడాలి నానికి మతిభ్రమించి.. నోటికొచ్చినట్టు మట్లాడుతున్నాడన్నారు. మహిళా సాధికారత అంటే ఇలా మహిళలను అవమానిండమేనా అని ప్రశ్నించారు. అనంతర నిరసన తెలిపిన తెదేపా నేతలను తుళ్లూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు.. కేసు నమాదు చేసి దర్యాప్తుచేస్తున్న తుళ్లూరు సిఐ ఆనంద్ తులిసానేజ

## సమాజసేవకుగానూ వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డు

గుంటూరు విద్య, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : గుంటూరు పండరీపురానికి చెందిన ఫర్ ది పూర్ పీపుల్స్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ నిర్వాహకులు గడ్డం ప్రసన్నలక్ష్మి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు అవార్డును అందుకున్నారు. ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గాను ఆమె ఈ అవార్డును దక్కించుకున్నారు. ఈ మేరకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ డాక్టర్ యు.ఎలియాజర్ లక్ష్మిప్రసన్న ఇంటికి వచ్చి అవార్డు ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఎదో చిన్నా చితక వ్యాపారాలు చేస్తూ తద్వారా వచ్చిన లాభాలలో కొంత మొత్తాన్ని ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవలకు కేటాయిస్తూ వస్తున్నానని ఈ నేపథ్యంలో ఇలా అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వైసీపీ నెల్లూరు జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన వివేకానంద



గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకా నంద అని భాజపా జిల్లా అధ్యక్షు డు పాటిబండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. వివేకానంద చికాగో నగరో పన్యాస దినోత్సవం గుంటూరు పట్టాభిపురం రింగు రోడ్డులోని వివేకానంద స్వామి విగ్రహం వద్ద భాజపా నేతలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య పోరాట వైఫల్యంతో నిస్పృహకు లోనైన సమరయోధులకు ఉత్తేజాన్ని కలిగించి స్ఫూర్తి నందించిన స్వామి వివేకానంద సేవలు ఎనలేనివన్నారు. వివేక భారతీ కార్యదర్శి డాక్టర్ కల్లగంటి నాగార్జున ప్రసంగిస్తూ స్వామి బోధనల ద్వారా తనలోని దేశభక్తి వెయ్యి రెట్లు పెరిగిందన్న గాంధీ మహాత్ముని మాటలే వివేకానందుడు దేశసేవకు నిదర్శనం అన్నారు. అనంతరం హీరో కృష్ణంరాజు మృతిపట్ల సంతాపం వ్యక్తంచేశారు.

ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ ఓ.వి.రమణ, బిజెపి నేతలు పాలపాటి రవి కుమార్, వనమా నరేంద్ర, భీమినేని చంద్రశేఖర్, చరక కుమార్ గౌడ్, వెలగలేటి గంగాధర్, బోరుగడ్డ

## పల్లె వీర్ అవార్డుకు కంతేటి ఎంపిక

పెదకాకాని, సెప్టెబంర్.11, ప్రభాతవార్త:గుంటూరు అంబేద్కర్ భవన్లో దళిత పల్లెదీరుల మహోత్సవం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు, ఎస్సి, ఎస్టీ, బీసి మైనార్టీల కోసం అలుపెరగని ఐఓరాటం చేస్తున్న భారతదేశం వ్యాప్తంగా బలమైన ఉద్యమకారులను గుర్తించి దళిత బహుజన ఫ్రంట్ 50మందికి ఈ అవార్డులను ఇవ్వటం జరిగిరాంది. మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో విశేషకృషి చేస్తున్నందుకు చుండూరు దళితపల్లె వీరుడు కొమ్మెర్ల అనిల్‌కుమార్ స్ఫూర్తిలో ఈ అవార్డ్ కంతేటి యలమందరావు కి బహుకరించారు.

## స్టెమ్ లో గ్రాండ్ పేరెంట్స్ డే



గుంటూరు విద్య, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని స్టెమ్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా పిల్లల యొక్క తాత, అమ్మమ్మ మరియు నాయనమ్మలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ భరత్, అకడమిక్ డైరెక్టర్ దిలిప్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పంట పొలాలు
### -ఉధృతంగా ప్రవహిస్తున్న మండలంలోని మేజర్ డ్రెయిన్లు



నిజాంపట్నం (రేపల్లె), సెప్టెంబరు 11, ప్రభాతవార్తః బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా మండలంలో భారీ వర్షాలు కురిసాయి. దీంతో మండలంలోని అనేక ప్రాంతాలలోని వరి పంట పొలాలు నీట మునిగాయి. ఎగువన కురుస్తున్న వర్షాలకు మండలంలో ఉన్న మేజర్ డ్రెయిన్లు నిండుకుండలా ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ కారణంగా మండలంలోని అనేక గ్రామాలలో ఉన్న పొలాలలోని నీరు బయటకు



డ్రెయిన్లలోకి వెళ్ళటంలేదు. అక్కడక్కడా డ్రెయిన్లు పంట పొలాలు కలిసిపోయినట్లుగా ఉన్నాయి. వర్షపునీరు బయటకు పోకపోతే పంట నష్టపోవాల్సి వస్తుందని వరి పంట వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టాం. పంటంతా నీటిలోనానుతున్నది. పంట నష్టపోవాల్సి వస్తుందేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆచార్య నాగార్జునకు విశ్వవ్యాప్త కీర్తి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : ఇంతింతై వటుడింతై అన్నట్లుగా కేవలం పట్టుమని పది కోర్సులతో ప్రారంభమైన నాగార్జున యూనివర్సిటీ ప్రస్థానం నేడు 50కి పైగా కోర్సులతో అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత ప్రమాణాలకు నెలవుగా నిలిచింది. గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ విశ్వవిద్యాలయం నిన్నా మొన్నటి వరకు గ్రామీణ యూనివర్సిటీగానే గుర్తింపు పొందింది. అయితే గడిచిన కొన్నేళ్ళుగా యూనివర్సిటీ సాధిస్తున్న ప్రగతి అత్యున్నత స్థాయికి చేరుకుంది. బోధన, పరిశోధన, క్రీడా, సాంస్కృతిక, మౌలిక సదుపాయాలు కల్పన, ఉద్యోగ, విద్యార్థి సంక్షేమం వంటి విషయాల్లో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు రోల్ మోడల్‌గా నిలిచే స్థాయిక చేరుకుంది. అభివృద్ధిని ఆచార్య నాగార్జున పేరుతో ముడి పెట్టుకున్న విశ్వవిద్యాలయం కీర్తి నేడు విశ్వవ్యాప్తంగా మారుమోగుతుంది. ఉన్నత విద్య కేటగిరిలో ఏ సంస్థ సర్వే చేసిన దేశస్థాయిలో 20వ లోపు రాష్ట్రస్థాయిలో మొదటి మూడు ర్యాంకుల్లో నిలవడం గమనార్హం. ఆటుపోట్లను అభివృద్ధి చిహ్నాలుగా మార్చుకున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆదివారం 46వ వసంతంలోనికి ప్రవేశించింది. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించి ప్రత్యేకతను చాటుకున్న జస్టిస్ ఎన్‌వి రమణ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థి కావడం మచ్చుతునక.

**--యూనివర్సిటీ ఆఫ్ ఎక్సలెన్స్‌గా నిలిపేలా ప్రణాళికలు : విసి రాజశేఖర్**

ముందుగా విశ్వవిద్యాలయ అధ్యాపకులకు, ఉద్యోగులకు, పరిశోధకులకు, విద్యార్థులకు, పాలకమండలి సభ్యులకు అధికారులకు వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు. బోధన, పరిశోధన రంగాల్లో తనకంటూ ప్రత్యేకత చాటుకున్న యూనివర్సిటీని యూనివర్సిటీ ఆఫ్ ఎక్సలెన్సుగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యం. 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతి ఉన్నత స్థాయికి చేరింది. ఈ క్రమంలో ఇక్కడ పనిచేసిన ఎంతోమంది వైస్ చాన్సలర్లు, రిజిస్ట్రార్లు, పాలకమండలం సభ్యులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు వర్సిటీ కీర్తిని పెంచేలా

## కృష్ణంరాజు మృతికి కళాకారుల సంతాపం



గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక గుజ్జనగుండ్ల శ్రీవిఘ్నేశ్వర డ్రామాడ్రెస్ కంపెనీ వేదికగా చింతామణి సొంత మొగుడు దర్శక నిర్మాత వీరేళ్ళ శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రముఖ హీరో కృష్ణంరాజు అకాల మరణానికి చింతిస్తూ పలువురు కళాకారులు, చెరుకూరి సాంబశివరావు, శ్రీలక్ష్మి, దీవి సత్యనారాయణ, అంగాల కుదుటి ప్రసాద్, వెంకటేష్, బలరామకృష్ణ, అబ్బూరి జాన్, విజయ్‌కుమార్, రాజాలు కృష్ణంరాజు చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెరుకూరి మాట్లాడుతూ కృష్ణంరాజు ఆర్థికంగా బలమైన కుటుంబంలో జన్మించి తనకు కళపై గల అభిరుచితో ఎన్నో ఆటుపోట్లతో సినీరంగ ప్రవేశం చేసి కృషితో చక్కటి పేరు ప్రతిష్టలు సాధించారన్నారు.

## సిపిఐ మహాసభల పోస్టర్ విడుదల



పెదకాకాని. సెప్టెబంర్11, ప్రభతవార్త: విజయవాడలో జరుగునున్న సిపిఐ జాతీయ 24వ మహాసభలు అక్టోబంర్14 నుండి 18 వరకు జరుగుతున్న సందర్భంగా పెదకాకాని సిపిఐ పార్టీఆధ్వర్యంలో ఆదివారం గోడపత్రికలు ఆవిష్కరించారు. సిపిఐపార్టి నియోజకవర్గ కార్యవర్గ సభ్యుల కేతినేని అగస్టీన్ అధ్యక్షత వహించారు, ఈ సంధర్భంగా సిపిఐపార్టి నియోజకవర్గ కార్యదర్శిపుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ విజయవాడ నగరంలో జరిగే సిపిఐ 24వ జాతీయ మహసభలను జయపద్రం చేయాలని, పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.పి.డి.రాజా, పోరాటాల్లో పాల్గొన్న జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకాకానిమహిళా మండలి నాయకురాలు రెంటాల కుమారి, గోపి సుబ్బారావు, సిహెచ్‌విజయలక్ష్మి, బండిశ్రీనివాసవావు తదితరులు పాల్గొన్నారు,

## రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ

వినుకొండ, సెప్టెంబర్11, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి ఆర్థిక సహకారంతో వినుకొండ పరిసర ప్రాంత పేద గృహిణులకు సుమారు రూ. 50వేలు విలువ గల 5 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అలాగే నిరుపేద విద్యార్థినులకు సుమారు రూ. 30వేలు విలువ గల 5 సైకిళ్ళు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో



జరిగిన ఈ పంపిణీ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయతి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కాకాని వెంకట సురేంద్ర హాజరయ్యారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ క్లబ్ అధ్యక్షులు ఆలా శ్రీనివాసరావు వ్యవహరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గన్నమనేని నారాయణరావు, క్లబ్ సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ మేడికొండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు రోటేలియన్స్ బొల్లా గిరిబాబు, చిరుమావిళ్ళ కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగరాజు, శ్రీకాంత్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలమూడి కళాశాల పూర్వ విద్యార్థులచే అమ్మ సందేశ సదస్సు



వినుకొండ, సెప్టెంబర్11, ప్రభాతవార్త:స్థానిక విష్ణుకుండి నగర్‌లోని తారకరామా కళ్యాణమండపం నందు గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాఘవ సహాయ సహకారంతో జిల్లెలమూడి కళాశాల పూర్వ విద్యార్థులచే అమ్మ సందేశ సదస్సు ఘనంగా ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా తెలుగు పండిట్ సి.వి కృష్ణయ్య హాజరై అమ్మతత్వాన్ని భక్తులకు తెలియజేశారు. జిల్లెలమూడి టెంపుల్ ట్రస్టీ చెక్క శ్రీమన్నారాయణ అమ్మ సందేశంలో ఆంతర్యాన్ని వివరించారు. నీకున్నది తృప్తిగా తిని ఇతరులకు ఉదారంగా పెట్టుకో అనే అమ్మ సందేశాన్ని వివరణాత్మకంగా వివరించారు. గంగినేని రాఘవ మాట్లాడుతూ వచ్చే కార్తీక మాసంలో జిల్లెలమూడి అమ్మవ్రతాలను నిర్వహించుకునేందుకు కృషి చేస్తానని అన్నారు. పూర్వ విద్యార్థులు శేషాద్రి, శేషయ్య, దుర్గారావు, వరప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకటాచారి, శ్రీను, రంగనాథ్, భక్త బృందం పాల్గొన్నారు.

## 15న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా.



వినుకొండ, సెప్టెంబర్11, ప్రభాతవార్త: కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ స్కీం వర్కర్స్‌కు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేది పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని కార్మికులు విజయవంతం చేయాలని సీఐటియు జిల్లా అధ్యక్షులు కె. హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. సీఐటియు నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, షేక్ రంజాన్‌బి వెంకటప్పయ్య పాల్గొన్నారు.

## మాలమహానాడు నూతన కార్యాలయం ప్రారంభం



వినుకొండ, సెప్టెంబర్11, ప్రభాతవార్త: మాలల సమస్యలు పరిష్కారం, సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా మాలమహానాడు కృషి చేస్తుందని మాలమహానాడు జాతీయ అధ్య క్షులు గోళ్ళ అరుణ్‌కుమార్ అన్నారు. మాలమహానాడు నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్‌పాల్, తదితరులు పాల్గొన్నారు.

## రవ్వారంలో ఆక్రమణల తొలగింపు



నూజెండ్ల, సెప్టెంబర్11, ప్రభాతవార్త: మండలంలోని పుచ్చనూతల సచివాలయం పరిధిలోని రవ్వారం గ్రామంలో ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను ఎక్స్‌కవేటర్తో అధికారులు ఆదివారం తొలగించారు. గడప-గడపకు మన ప్రభుత్వంలోఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామాన్ని సందర్శించినపుడు ఆక్రమణల వల్ల డ్రైనేజీ, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

# రెబల్‌స్టార్‌కి నిజమైన నిర్వచనం..



తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్రలో విషాదకరమైన ఆదివారం ఇది.. టాలీవుడ్ రెబల్ స్టార్ కృష్ణంరాజు (63) మృతిచెందారు.. ఆదివారం తెల్లవారుజామున 3.25 గంటలకు హైదరాబాద్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. 1940 జనవరి 20న పశ్చిమ గోదావరిజిల్లా మొగల్తూరులో ఆయన జన్మించారు. 187 సినిమాలు చేశారు. 1968లో 'చిలకా గోరింక' చిత్రంతో కృష్ణంరాజు తెలుగు చిత్రసీమ లోకి అడుగు పెట్టారు. నటుడిగానే కాకుండా రాజకీయాల్లో కూడ రాణించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ కేబినేట్‌లో కేంద్ర మంత్రిగా కృష్ణంరాజు పని చేశారు. వెటరన్ నటుడిగా, నిర్మాతగా ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు అలియాస్ కృష్ణంరాజు టాలీవుడ్‌లో సుదీర్ఘకాలం పాటు కెరీర్‌ను కొనసాగించారు. అనారోగ్య సమస్యలతో ఆయన కన్నుమూశారు.. కెరీర్ ఆరంభం నుంచి ఆయన విలన్‌గా నటించారు.. ఆయన చివరికి హీరోగా రూపాంతరం చెందారు. ఆ రోజుల్లో లక్షలాదిగా యువకుల హృదయాలను గెలుచుకున్నారు. కృష్ణంరాజు దాదాపు 183 సినిమాల్లో నటించారు. ఆయనలోని రెబలిజానికి అప్పట్లో యువత జేజేలు పలికింది.. అందుకే ఆయన రెబల్‌స్టార్‌గా ఎదిగారు.. ఆయన చివరిసారిగా ఈ ఏడాదిలో వచ్చిన ప్రభాస్ నటించిన చిత్రం రాధేశ్యామ్.. గోపీకృష్ణామూవీస్ ప్రొడక్షన్ బ్యానర్‌ను ఆయన ప్రారంభించారు. అనేక సినిమాలనునిర్మించారు. నటుడిగా కెరీర్‌లో అనే ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, ప్రతిష్టాత్మక నంది అవార్డులను కూడ దక్కించుకున్నారు. 'తాండ్ర పాపారాయుడు', భక్తకన్నప్ప', బొబ్బిలి బ్రహ్మన్న, బావ బావ మరిది , ధర్మాత్ముడు, జీవన తరంగాలు, కృష్ణ వేణి ఆయన నటించిన పాపులర్ చిత్రాలు..


**డైరెక్టు చేయాలనే కల నెరవేకుండానే..**

అబ్బాయ్‌ని డైరెక్టు చేయాలన్నది పెదనాన్న కృష్ణంరాజు ఆలోచన.. కానీ అది నెరవేరలేదు.. నిజానికి దీనికోసం ఆయన చాలా కసరత్తు చేశారు. కానీ ఒక్క అడుగు పడకుండానే ఆయన అంతర్ధానం అయ్యారు.. నింగిలో తారగా మెరిశారు.. మూడేళ్ల క్రితం బర్త్‌డే సందర్భంగా ప్రభాస్‌తో సినిమా గురించి కృష్ణంరాజు స్వయంగా వివరాలు వెల్లడించారు. ప్రభాస్ కటౌట్‌కు అదిరిపోయే స్క్రిప్టు రెడీ అయ్యిందని, చక్కని సామాజిక సందేశంతో కూడుకున్నసినిమా అవుతుందని, ఒక్క అడుగుతో వేయి అడుగులు పడేలా ఇన్‌స్పైర్ చేసే కథాంశం కుదిరిందని తెలిపారు. కృష్ణంరాజు స్వయంగా ఈకథను సిద్ధం చేసుకున్నట్టు వెల్లడిం చారు.. ఆ సందర్భంలో మీరే డైరెక్టు చేయెచ్చుకదా? అని మీడియా ప్రశ్నించగా, తాను ఆసక్తిగానే ఉన్నానని అన్నారు. కాగా నిజంగా ఆ ఒక్క అడుగు గనుక పడి ఉంటే పాన్‌ఇండియా రేంజ్‌లోనే ఉండేదేమో అనే చర్చ అభిమానుల్లో సాగింది. చివరికి కృష్ణంరాజు తన కల నెరవేరకుండానే అందని తీరాలకు చేరుకున్నారు.

























'డార్లింగ్' ప్రభాస్‌కు పెదనాన్న కృష్ణంరాజుతో ఉన్న సాన్నిహిత్యం, అనుబంధం ఎంతో గొప్పది.. ప్రభాస్‌ను హీరోగా నిలి బెట్టింది.. ఆయన కెరీర్‌ను ఒక్కోమెట్టు తీర్చిదిద్దింది పెదనాన్న కృష్ణంరాజు. ఇవాళ ప్రభాస్ భారతేదశంలో గొప్ప హీరోల్లో ఒక పాన్‌ఇండియా స్టార్‌గా ఉన్న సంగతి తెలిసిందే.. పెదనాన్న కృష్ణంరాజు మృతిని ప్రభాస్ తట్టుకోలేక కన్నీటి పర్యంత మయ్యారు.

కృష్ణంరాజు.. ఆ పేరు వినగానే తెలుగు తెరపై నిండైన ఆయన రూపం.. గంభీరమైన స్వరం... ఆకాశం ఎర్రబడిందా? అన్పించినట్టుగా ఉండే కళ్లు గుర్తుకొస్తాయి.. ఆయన నటన ఒక ఎత్తయితే. ఆయన నవ్వు ఒక ఎత్తు.. ఆయన డైలాగ్ డెలివరీ కూడ ప్రత్యేకమే.. ఉద్వేగం.. రౌద్రానికి సంబంధించిన సన్నివేశాల్లో ఆయన తన నట విశ్వరూపం చూపేవారు..















ఎన్టీఆర్, ఎఎన్నార్, కృష్ణ ఈ ముగ్గురూ కూడ హీరోలుగా ఒకస్థాయి వచ్చిన తర్వాత సొంత బ్యానర్‌ను ఏర్పాటు చేసుకుని సినిమాలు నిర్మిస్తూ వచ్చారు. కానీ కృష్ణంరాజు అలాకాదు.. హీరోగా సరైన బ్రేక్ కోసం చాలా కాలం వెయిట్ చేసిన ఆయన గోపీకృష్ణామూవీస్ పేరుతో సొంత నిర్మాణ సంస్థను స్థాపించారు.. సొంత నిర్మాణ సంస్థ ద్వారానే ఆయన ఒకింత నిలదొక్కుకున్నారు.. అప్పట్లో ఆ బ్యానర్‌లో ఆయన చేసిన ప్రతిసినిమా సూపర్‌హిట్ అయ్యాయి.. ఆయన సినిమా ల్లో పాటలు కూడ చాలా బాగుంటాయనే పేరుంది.

**సినీ ప్రముఖుల సంతాపం**

**పెద్దన్నలా ప్రోత్సహించారు: మెగాస్టార్ చిరంజీవి:** కృష్ణంరాజుగారు ఇక లేరు అనే మా ఎంతో విషాదకరం. మా ఊరి హీరో చిత్రపరిశ్రమలో నా తొలిర్జోఉల నుంచి పెద్దన్నలా ఆప్యాయంగా ప్రోత్సహించిన ఆయనతో నాటి 'మనవూరి పాండవులు' దగ్గర నుంచి నేటి వరకు నా అనుబంధం ఎంతో అత్మీయమైనది. కేంద్ర మంత్రిగా, ఎన్నో సేవలను అందించారు.. ఆయన లేని లోటు వ్యక్తిగతంగా నాకు సినీ పరిశ్రమకు లక్షలాది మంది అభిమానులకు ఎప్పటికీ తీరనిది.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా తమ్ముడు లాంటి ప్రభాస్‌కు సానుభూతి వ్యక్తం చేస్తు న్నాను.

**మంచి తనానికి మారుపేరు: బాలకృష్ణ:** మంచితనానికి మారుపేరైన కృష్ణంరాజుగారి మరణం తీవ్రంగా కలిచివేసింది. సినీ,రాజకీయ రంగాల్లో ఆయన చెరగని ముద్ర .విలక్షణమైన నటనతో ప్రేక్షకుల మదిలో రెబల్‌స్టార్‌గా శాశ్వత స్థానం సంపాదించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు..ఆయనతో కలిసి రెండుచిత్రాల్లో నటించటం ఎప్పటికీ మర్చిపోలేని గొప్ప అనుభవం. ఆయనతో మా కుటుంబానికి మంచి అనుబంధం ఉంది ఈరోజున ఆయన మనమధ్య లేక పోవటం దురదృష్టకరం..

**రౌద్రరస వీరుడు ఆయన: పవన్‌కల్యాణ్:** తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక పంథాను కలిగిన నటులు కృష్ణంరాజుగారు. రౌద్ర రస ప్రధానమైన పాత్రలను ఎంతగా మెప్పించే వారో కరుణ రసంతో కూడిన పాత్రల్లోనూ అలాగే ఒదిగిపోయేవారు. నటుడిగా, నిర్మాతగా, రాజకీయ నాయకుడిగా అందరి మన్ననలు పొందిన ఆయన తుదిశ్వాస విడిచారనే విషయం దిగ్భ్రాంతిని కల్గించింది. భక్తకన్నప్ప'లో అభినయం ప్రత్యేకం.. అందులో శివభక్తిని చాటే సన్నివేశాలను రక్తికట్టించారు.. బొబ్బిలి బ్రహ్మన్న, అమరదీపం, తాండ్ర పాపారా యుడు, మహ్మద్ బిన్ తుగ్లక్, పల్నాటి పౌరుషం లాంటి చిత్రాలు ఆయన శైలి నటనను చూపాయి.. ప్రజాజీవితంలో ఆయన ఎంతో హుందాగా మెలిగారు. కేంద్రమంత్రిగా సేవల ఒదించారు.

**సినీరంగానికి ఎనలేని కృషి చేశారు: మహేష్**

కృష్ణంరాజుగారు ఇక లేరని తెలిసి షాక్ అయ్యాను. నాకు, మొత్తం పరిశ్రమకు చాలా బాధాకరమైన రోజు. ఆయన జీవితం..ఆయన చేసిన పని.. సినిమా రంగానికి ఆయన చేసిన ఎనలేని కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయి.. ఈ కష్ట సమయంలో ప్రభాస్‌కు మరియు కుటుంబ సభ్యులందరికీ నా ప్రగాఢ సానుభూతి.



ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు 1940 జనవరి 20న జన్మించారు.. 1970, 60ల్లో దాదాపు 183 చిత్రాల్లో నటించారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించారు భాజపా తరపున 12వ లోక్‌సభ ఎన్నికల్లో కాకినాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 13వ లోక్‌సభకు కూడ నరసాపురం లోక్‌సభ నియోజవర్గం నుంచి ఎన్నికై అటల్ బిహారీ వాయ్‌పేయి మంత్రివర్గంలో స్థానం సంపాదించారు.. 2009 మార్చిలో భాజపాను వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. తర్వాత ఎన్నికల్లో రాజమండ్రి నుంచి లోక్‌సభకు పోటీ ఓటమిచెందారు.



కృష్ణంరాజు హీరోగా నిలదొక్కుకో వాలనుకునే సమయానికి పోటీ మామూలుగా ఉండేది కాదు. ఒకవైపు ఎన్టీఆర్, ఎఎన్నార్, మరోవైపు కృష్ణ, శోభన్‌బాబు, ఎవరి జోనర్‌లో వారు దూసుకు పోయేవారు. అలాంటి పరిస్థితుల్లో తాను నిలదొక్కుకోవాలంటే తనకంటూ ప్రత్యేకమైన జోనర్ ఉండాలి.. అందుకే వాళ్లకు భిన్నంగా కృష్ణంరాజు మాస్ యాక్షన్ సినిమాలపై ఆసక్తిచూపారు. అదే ప్లస్ పాయింట్ అయ్యింది. విలేజ్ నేపథ్యంలోని రౌడీయిజంలోనే హీరోయిజం చూపించే పాత్రలకు ఆయన కేరాఫ్‌గా మారిపోయారు.



కృష్ణంరాజుది దానగుణం.. ఆయన ఇంటికి వెళ్లినవారికి అత్యంత భారీగా భోజనం వడ్డిస్తారనే పేరుంది.. స్వతహాగా భోజన ప్రియుడు అయిన ఆయన షూటింగ్‌లో ఉన్నవారందరికీ ఇంటి నుంచి భోజనం తెప్పించేవారని చెబుతూ ఉంటారు. ఆయన ఓ సందర్భంలో చెప్పి సంగతి ప్రకారం.. దాదాపు 35 ఏళ్ల క్రితం లండన్ నుంచి ఖరీదైన కెమేరాను తెప్పించారు.. ఓ వేడుకలో దాన్ని చిరంజీవి చూసి ఆశ్చర్య పోయారు.. 'ఎక్కడిది అన్నయ్య ఇంత ఖరీదైన కెమేరా? ..లండన్‌లో దీన్ని చూశాను. ఇష్టపడినప్పటికీ కొందామంటే చాలా ఖరీదు అవుతుందని వదిలేశాను..అని కృష్ణంరాజుతో చిరంజీవి అన్నారు. ఈ మాటలు విన్న వెంటనే కృష్ణంరాజు ట్యాగ్‌తో ఉన్న కెమేరాను చిరంజీవి మెడలో వేశారు.అలా చిరంజీవికి కృష్ణంరాజు ఇచ్చిన ఖరీదైన బహుమతి అది.



'భక్త కన్నప్ప', 'త్రిశూలం', 'బొబ్బిలి బ్రహ్మన్న', 'తాండ్రపాపారాయుడు', 'విశ్వనాథ నాయకుడు', 'రంగూన్ రౌడీ' వంటి సినిమాలు ఆయన కెరీర్‌లో ప్రత్యేకమైనవిగా కన్పిస్తాయి.. పిసిరెడ్డి, వి.మధుసూదనరావు, దాసరి నారాయణ రావు, వంటి వారి దర్శకత్వంలో ఆయన ఎక్కువ సినిమాలు చేశారు. ఆయన సరసన హీరోయిన్లుగా చాలా మంది నటించినప్పటికీ హిట్‌పెయిర్‌గా జయసుధ, జయప్రద, రాధిక ఉన్నారు..



నటుడిగా కొన్ని తరాల ప్రేక్షకులను ప్రభావితం చేసిన కృష్ణంరాజు అభిమానులను వదిలివెళ్లటం విచారించదగ్గ విషయం.. రాజసం నిండిన రూపం, ఆదేశించే స్వరరో.. శాసించే కళ్లు నవ రసాలను అదిరించి, నడిపించే అలాంటి నటుడిని ఇకపై చూడటం కష్టమే.. తాను ఒక పచ్చని చెట్టుకింద పడుకుని ఆకాశం వంక చూస్తూ, ,ఎవరికీ ఎపుడూ ఎలాంటి అన్యాయం చేయలేదనే గర్వంతో గుండెలపై చేయి వేసుకుని తుది శ్వాస విడవాలనేది ..తన చివరి కోరిక అని కృష్ణంరాజు గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఆయన కోరుకున్నవిధంగాగానే వెండితెరపై, నిజజీవితంలో మచ్చలేని చంద్రుడిగా నిలిచిపోయారు.

—— కె.సురేష్ బాబు

# 'సైమా' వేడుకల సంబరం



ప్రతిష్టాత్మక సైమా (సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) ఏటా ఎంతోఘనంగా జరిగే ఈ అవార్డుల వేడుక ఈ ఏడాది బెంగళూరులో ఆరంభమైంది.. ఈ అవార్డుల ఎంపిక పోల్స్ ద్వారా జరగ్గా తెలుగు సినిమాల్లో గత ఏడాది రిలీజైన చిత్రాల్లో అనేక అంశాల్లో పలుచిత్రాలు అవార్డులను దక్కించుకున్నాయి. దాదాపుఅన్నివర్గాల్లో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ , దర్శకుడు సుకుమార్ నుంచి వచ్చిన 'పుష్ప' దుమ్మురేపింది.. ఉత్తమ చిత్రంగా పుష్ప, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్, ఉత్తమ నటుడు అల్లు అర్జున్, ఉత్తమ నటి పూజాహెగ్డే 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్), ఉత్తమ సహాయనటుడు జగదీష్ ప్రతాప్ బండారి(పుష్ప), ఉత్తమ సహాయనటి వరలక్ష్మీశరత్‌కుమార్ (క్రాక్), ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ (పుష్ప) ఉన్నారు. నటసింహ బాలకృష్ణ నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'అఖండ' గర్జించింది.. బెస్ట్ ఫీమేల్ సింగర్‌గా జై బాలయ్యసాంగ్‌కు గానూ గీతామాధురికి అవార్డు వరించింది. ఇక ఈసినిమాలో అద్భుతమైన విజువల్స్ చూపించిన సినిమాటోగ్రాఫర్ రామ్‌ప్రసాద్‌కు ఉత్తమ సినిమాటోగ్రఫీ అంశంలోఅవార్డు వచ్చింది..

# 'ది లైఫ్ ఆఫ్ ముత్తు' రిలీజ్ డేట్

తమిళ స్టార్ హీరో శింబు, స్టార్ డైరెక్టర్ గౌతమ్ మీనన్ కాంబినేషన్‌కు ఓ స్పెషల్ క్రేజ్ ఉంది.. వీరి కాంబినేషన్‌లో వచ్చిన రెండు చిత్రాలూ మంచి విజయాలను అందుకున్నాయి. ఇపుడు మూడో సినిమాగా , వెందు తనిందదు కాదు. రూపొం దింది..సిద్ధి ఇధ్నానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. రెండు భాగాలుగా తెరకెక్కిన ఈ చిత్రం ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై ఇషారి కె.గణేష్ భారీఎత్తున నిర్మించారు. ఈచిత్రాన్ని తెలుగులో ప్రసిద్ధ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేస్తోంది... ఈనెల 15న విడుదల కానున్న ఈచిత్రం గురించి నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడారు.. ట్రైలర్ చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అన్నారు. చాలా పాజిటివ్:గా ఉందనిపించిందన్నారు. శింబు యాక్టింగ్ గురించి, గౌతమ్ మీనన్ టేకింగ్ గురించి, రెహమాన్ మ్యూజిక్‌గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. శింబూకు తెలుగులో కూడ మంచి ఫాలోయింగ్ ఉందనే సంగతి తెలిసిందే..ఇపుడు ది లైఫ్ ఆఫ్ ముత్తు తో అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉందన్నారు..



# సమంత 'యశోద' టీజర్

పాన్ ఇండియా స్టార్ సమంత ప్రధాన పాత్రలో నటించిన చిత్రం యశోద... శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రొడక్షన్ నెం14గా శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు.. హరి–హరీష్ ఈచిత్రానికి దర్శకులు. వరలక్ష్మీశరత్‌కుమార్, ఉన్ని ముకుందన్, రావు రమేష్, మురళి శర్మ, సంపత్ రాజ్ కీలకపాత్రలు పోషించారు.. తాజాగా ఆదివారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు.. యశోదలో సమంత గర్భవతిగా కన్పించనున్నారని టీజర్‌ను చూస్తే తెలుస్తోంది.. గర్భిణీ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో లేడీ డాక్టర్ ఆమెకు చెబుతుంటే, అందుకు విరుద్ధంగా ఆమెజీవితంలో ఘటనలు జరుగుతున్నట్టు టీజర్‌లో చూపించారు. ఈసినిమాలో ఉన్ని ముకుందన్ డాక్టర్ రోల్ చేస్తున్నారు. టీజర్‌లో కంటెంట్ మాత్రమే కాదు, క్వాలిటీ అవుట్‌పుట్ కూడ ఉంది. విజువల్స్ రిచ్‌గా ఉన్నాయి.. లొకేషన్స్ అట్రాక్ట్ చేశాయి. మణిశర్మ నేపథ్య సంగీతం ఉత్కంఠ పెంచింది.. ఇందులో సమంత చాలా కొత్తగా కన్పించింది.. త్వరలో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడారు. జాతీయ స్థాయిలో అన్ని భాషల ప్రేక్షకుల నుంచి టీజర్‌కు మంచి స్పందన లభించింది.. జాతీయస్థాయిలో దాదాపు 1400కు పైగా థియేటర్లలో టీజర్‌ను విడుదల చేశారు.



# పవర్‌స్టార్‌చే ట్రైలర్ రిలీజ్



యంగ్‌హీరో కిరణ్ అబ్బవరం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. రాజావారు రాణిగారు, ఎస్ ఆర్ కల్యాణమండపం, సమ్మతమే చిత్రాలతో అలరించిన కిరణ్ హీరోగా ఇపుడు నేను మీకు బాగా కావాల్సిన వాడిని. చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.. కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్య దీప్తి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాకు ఎస్ఆర్ కల్యాణ మండపం డైరెక్టర్ శ్రీధర్ గాదె దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మూవీ టీం రిలీజ్ చేసిన ట్రైలర్ చూస్తుంటే సినిమాలోఅన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ సమపాళ్లలో ఉన్నట్టు తెలుస్తోంది. కిరణ్ మాస్ లుక్‌లో ఆకట్టుకున్నారు. కిరణ్ ఈసినిమాలో క్యాబ్ డ్రైవర్‌గా కన్పించనున్నారు. ప్రముఖ దర్శకుడు, నటుడు ఎస్వీ కృష్ణారెడ్డి ఈసినిమాలో కన్పిస్తున్నారు. కిరణ్ అబ్బవరంతో పాటు కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ కూడ కన్పించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రంలో కిరణ్‌కు జోడీగా సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటించింది.. ఈమూవీకి మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈసినిమా పాటలకు మంచి స్పందన వచ్చింది. కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈసినిమా ఈనెల 16న విడుదల కానుంది.

# 'దర్శకేంద్రుని' ప్రశంసలు



మధు క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా ప్రముఖ వ్యాపారవేత్త డి.మధు నిర్మించిన చిత్రం పంచతంత్ర కథలు.. నోయెల్, నందిని రాయ్, సాయిరోనక్, నిహాల్ కోదర్తి, అజయ్ కతుర్వర్ , గీతా భాస్కర్, ప్రణీత పట్నాయక్, సాదియ కీలకపాత్రలు పోషించారు.. ఐదు కథల సమాహారంగా రూపొందిన ఈచిత్రం ద్వారా గంగనమోని శేఖర్ దర్శకుడిగా పరిచయం అయ్యారు.. ప్రస్తుతం ఈచిత్రం తెలుగు ఓటిటి 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఇప్పటికే పలువరు సినీ ప్రముఖులు ఈ చిత్రానిన ప్రశంసించారు. తాజగా దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు ఈచిత్రాన్ని వీక్షించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. పంచతంత్ర కథలు చూశానని దాని గురించి ఐదు మాటల్లో చెబుతానని అన్నారు. మంచి లొకేషన్స్ మంచి మ్యూజిక్ , మంచి పాటలు , మంచి సెలక్షన్ ఆఫ్ ఆర్ట్ డిపార్ట్‌మెంట్ కుదిరిందన్నారు.. కులవ్యవస్థ గురంచి పెద్దకులం, చిన్న కులం–కాకుండా ప్రేమకు కులాలు అడ్డురావనే అంశాన్ని చాలాఅంశాన్ని సున్నితంగా ఎక్కువ మెలో డ్రామా లేకుండా చక్కగా చేశారన్నారు.. నూతన నటులు కూడ చాలా చక్కగా చేశారని అన్నారు.. కచ్చితంగా ఇది చూడాల్సి మూవీ అన్నారు..మూడో పాయింట్ అహల్య అనే మరో షార్ట్ స్టోరీలో తన బిడ్డను పోషించుకోవటం కోసం వ్యభిచారిణిగా మారిన అమ్మాయి, పెయింటర్ మధ్య జరిగే ఎపిసోడ్ చాలా అద్భుతంగా చిత్రీకరించటం జరిగిందన్నారు.

# ఎపి వైపే ఐటీ కంపెనీల చూపు

## ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం:** రాష్ట్రంలో ఐటీ పెట్టుబడులకు అనువైనవిగా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాలను ప్రోత్సహిస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, ఐటీ కంపెనీల చూపు ఇప్పుడు ఏపీ వైపు మళ్లిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. పెద్ద ఐటీ కంపెనీలు విశాఖ, విజయవాడలను ఎంచుకుంటుండగా చిన్నస్థాయి కంపెనీలు తిరుపతి వైపు మొగ్గు చూపుతున్నాయి. తాజాగా ఐజెన్ అమెరికా, కాన్ ఫ్లక్స్, మాగంటి సాఫ్ట్‌వేర్, నెట్ ల్యాబ్, లోమా, సాగర్ సాఫ్ట్ వేర్ మొదలగు ఏడు ఐటీ కంపెనీలు తిరుపతిలో తమ కార్యాలయాలు ఏర్పాటుకు ముందుకొచ్చాయని అన్నారు. ఈ కంపెనీల ఏర్పాటుద్వారా 4,720 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశం లభిస్తుందని అన్నారు.

**హామీల అమలులో వైఎస్సార్సీ రికార్డు:** స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.44 శాతం అమలుచేసిన ఏకైక పార్టీగా వైఎస్సార్సీపీ రికార్డు సృష్టించిందని విజయసాయిరెడ్డి అన్నారు. గతం కన్నా రెట్టింపు నగదుతో వచ్చేనెల ఒకటి నుంచి వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలు అమలు కానున్నట్టు తెలిపారు.

**ఇండియన్ ఆర్మీకి సెల్యూట్...** ఇండియన్ ఆర్మీ పవర్ తెలుసుకుని చైనా మూకలు తోకముడిచాయని, తూర్పు లద్దాఖ్ ప్రాంతం నుంచి వెనక్కు మళ్లిపోయాయని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. భారత్ - చైనా సరిహద్దుల్లో హద్దుమీరిన ప్రతి సారీ చైనా చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో విజయం సాధించిన భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నానని అన్నారు.

# మహిళలపై వివక్ష తగదు: పీవోడబ్ల్యు నాయకుల హెచ్చరిక






**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** మహిళలపై వివక్ష తగదని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) రాష్ట్ర రాజకీయ తరగతుల్లో వక్తలు హెచ్చరించారు. జంగారెడ్డిగూడెంలోని ధర్మన్న మెమోరియల్ హాలులో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర రాజకీయ తరగతులు ఆదివారంతో ముగిశాయి. మహిళ ఉద్యమాలు - కర్తవ్యాలు అనే అంశంపై రాష్ట్ర కార్యదర్శి ఎం.లక్ష్మి ప్రసంగించారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పీవోడబ్ల్యు జాతీయ కన్వీనర్ జి.ఝాన్సీ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.గంగాభవాని, ఎం.లక్ష్మిలు శిక్షణా తరగతులను గురించి, బోధించిన అంశాలను వివరించారు. సమావేశంలో బిల్ కిన్ బిన్ దోషులను విడుదల చేయడాన్ని ఖండిస్తూ తీర్మానించారు. సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేయాలని, దళిత విద్యార్థి కుండలో నీళ్ళు తాగడాన్ని కుల వివక్షతో కొట్టి చంపిన టీచర్‌ను కఠినంగా శిక్షించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన సబ్సిడీ స్కీమ్‌లను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన అటవీ సంరక్షన చట్టాన్ని 2022ను ఉపసంహరించాలని, ఆదివాసీలకు అటవీ పోడు భూములకు పట్టాలివ్వాలని, ఉద్యమంలో పాల్గొనాలని కోరుతూ పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు పి.పద్మ, వెట్టి భారతి, ఎస్.వెంకట లక్ష్మి, ఇందిరా రోహిణిదేవి, లత, దుర్గలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపిఎస్ వ్యవహారంలో నమ్మకద్రోహం చేసిన ప్రభుత్వం

### 16న విజయవాడలో మహాధర్నా

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** సిపిఎస్ వ్యవహారంలో ప్రభుత్వానిది నమ్మకద్రోహమే అని, ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి అన్నారు. ఆదివారం ఏపిటిఎఫ్ తిరుపతి జిల్లాశాఖ ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యంలు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్‌ను రద్దుచేస్తామని ప్రకటించిన జగన్ ఓట్లు వేసుకున్నాక తీరా అమలుచేయడం మరచిపోయారన్నారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలు రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాయని ఈ రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని ఏపిలో కూడా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్‌చేశారు. పాత పెన్షన్ విధానానికి ప్రత్యామ్నాయంగా ఏకొత్త పథకం తెచ్చినా ఉద్యోగులు అంగీకరించరని, ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దశాబ్దాల క్రితం ఏర్పడిన పాఠశాల వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ 3,4,5 తరగతులను తొలగించడం అమానుషమని, ప్రజలకు విద్యను అందుబాటులో ఉంచాలి కానీ వారిని విద్యకు దూరం చేయరాదని, ఈ శాస్త్రీయమైన తరలింపు వల్ల ఈఏడాది ఏడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేటు పాఠశాలకు తరలివెళ్ళిపోయారని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలకు గొడ్డలిపెట్టుగా ఉన్న 117 జివో తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో హాజరు వేసేందుకు తాము వ్యతిరేఖం కాదని, ఉపాధ్యాయుల సొంతమొబైల్ లో హాజరు వేసే విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులను అదేపనిగా వేధించే చర్యలకు ప్రభుత్వం తీసుకుంటోందని ప్రస్తుతం తాజాగా కోడిగుడ్లుసైజు లెక్కపెట్టే మరో అవమానకర పనికి పురమాయిస్తుందన్నారు. దీన్ని ఉపాధ్యాయ లోకం తీవ్రంగా వ్యతిరేంచాలని డిమాండ్‌చేశారు. అన్ని రకాల యాప్ సర్వీసులో నిలిపివేసే రోజు దగ్గర పడిందని ప్రభుత్వమే అందుకు బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. విద్యారంగంలో కీలక పాత్రదారులైన ఉపాధ్యాయులను అవమానించే చర్యలను విడనాడాలని చేపట్టే మార్పులను వారితో చర్చించి శాస్త్రీయమైన విధానాలను రూపొందించాలని ఆయన హితవు పలికారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేఖ విధానాలకు నిరసనగా ఈనెల 16న విజయవాడలో పెద్ద ఎత్తున మహాధరణ్ణా నిర్వహిస్తున్నామని ఇందుకు ఉపాధ్యాయులు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తిరుపతి ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి బి.బాలసుబ్రమణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.సుబ్రమణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు దావాల జయరాం, సీనియర్ నాయ కులు సుధాకర్, సబ్‌కమిటీ సభ్యులు బాలసుబ్ర మణ్యం, మరియు పట్టణ అధ్యక్షుడు వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, మరియు తిరుపతి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు, డివిజన్ కార్యదర్శులు పాల్గొన్నారు.


ఆదివారం తిరుపతిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి

# లోక క్షేమానికై ప్రతి ఆదివారం సూర్యారాధన

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఆది వారం మొత్తం 18 వేల మంది దర్శించుకున్నారు. శ్రీ స్వామిఅమ్మవార్లకు జరిగిన ఆర్జిత సేవల్లో 162 మంది భక్తులు పాల్గొన్నారు.

శ్రీ అమ్మవారికి జరిగిన ఖడ్గమాలార్చనలో 18 మంది, చండీ హోమంలో 63 మంది, లక్ష కుంకుమార్చనలో 21 మంది, శ్రీ చక్ర నవణార్చనలో 3 మంది, శాంతి కళ్యాణంలో 6మంది, పంచహారతులలో 30 మంది, పరోక్ష ఆర్జిత సేవల్లో 7 మంది, తలనీలాలు సమర్పణ 2690 మంది, అన్న ప్రసాద స్వీకరణలో భక్తులు 3544 మంది సేవల్లో మంది పాల్గొన్నారు.

దుర్గమ్మను శనివారం ఎమ్మెల్సీ విక్రాంత్ దర్శించుకున్నారు. ఇక దుర్గమ్మకు అన్నదాన ట్రస్టుద్వారా రు.1,30,469, ఇతర విరాళాల ద్వారా రు.56,932, ప్రసాదాల విక్రయం ద్వారా రు.9,44,395, దర్శన టికెట్ల ద్వారా రు.9,40,000, టోల్‌గేట్ ద్వారా రు.38,000,. ఆదాయం సమకూరినట్లు ఆలయ ఇఓ డి భ్రమరాంబ తెలిపారు. ఈనెల 26 నుండి అక్టోబర్ 5 వరకు దసరా ఉత్సవములు నిర్వహించడానికి శరవేగంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఇఓ పేర్కొన్నారు.

ఇక దసరా మహోత్సవాలకు సంబంధించిన టికెట్లు వివరములు దుర్గమ్మ ఆలయ వెబ్‌సైట్లో వుంచామని ఇఓ వెల్లడించారు.

పూజల బుకింగ్ ఇతర వివరాలకు "ఎపిటిఇఎంపి ఎల్ఇఎస్.ఎపి. జిఓవి.ఇన్" వెబ్‌సైట్ ద్వారా వివరాలు తెలుసుకో వచ్చని, దసరాలో నిర్వహించే ప్రత్యక్ష, పరోక్ష పూజలు మరియు ఇతర వివరాలకు 18004259099 టోల్‌ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

# బహుముఖ సాహితీ విరూపాక్షుడు విద్వాన్ విశ్వం

## సన్నాహక సమావేశంలో వక్తలు

**అనంతపురం, సెప్టెంబరు 11 ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమ మహాప్రస్థానంగా ఖ్యాతినొందిన పెన్నేటిపాట కావ్యగానం రచించిన బహుముఖ సాహితీ విరూపాక్షుడు విద్వాన్ విశ్వం అని కేంద్ర, సాహిత్య అకాడమి జనరల్ కౌన్సిల్ సభ్యులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ప్రాంతీయ అస్థిత్వాన్ని ప్రపంచానికి చాటిన విద్వాన్ విశ్వం 107వ జయంతి, 35వ వర్ధంతిని పురస్కరించుకుని విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం, సాహితీ స్రవంతి, ప్రజాశక్తి ప్రచురణల సంస్థ సంయుక్తంగా అక్టోబర్ 3వ వారంలో జరపతలపెట్టిన విశ్వం సంస్మరణ కార్యక్రమం కోసం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పాత్రికేయునిగా, రచయితగా, సీమ అస్థిత్వ వాదిగా వివిధ పార్శ్వాలలో ఆయన కృషి కొనసాగిందని అన్నారు.

అనంతపురంజిల్లా తరిమెల గ్రామంలో పుట్టిన మీసరగండ విశ్వరూపాచారి స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కాలమిస్టు విద్వాన్ విశ్వంగా ఎదిగిన వైనాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విశ్వం రచనలు పెన్నేటిపాట, ఒకనాడు, విరికన్నె మదలైన రచనలు, మాణిక్యవీణ వ్యాసాలు చదవడంతోపాటు నేటి ప్రాసంగికతను అర్థం చేసుకోవాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షురాలు ప్రగతి మాట్లాడుతూ.. విద్వాన్ విశ్వం జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయన రచనలు సంక్షిప్త వ్యాసాలతో పుస్తకం, విద్వాన్ విశ్వం కుమార్తె కాదంబరి రచించిన నాన్నతో నా జ్ఞాపకాలు అనే పుస్తకాన్ని ప్రచురిస్తున్నట్లు చెప్పారు. విశ్వం సాహిత్య కృషి, పత్రికా రంగంలో కృషి గురించి ప్రసంగాలు ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్వాన్ విశ్వం విజ్ఞాన్ కేంద్రం నాయకులు శ్రీనివాసరావు, ఎంఎన్‌టి.రాజు, వేణుగోపాల్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ రాధేయ, డాక్టర్ అంకె శ్రీనివాసులు, డా.ఎ.నాగేంద్ర, రవిచంద్ర, శివారెడ్డి, రియాజుద్దీన్, అడ్వొకేట్ సత్యనారా యణరెడ్డి, అనంత సాహిత్య ప్రస్థానం అశ్వర్థరెడ్డి, నగరూరు రసూల్, చంద్ర, ముకుందాపురం పెద్దన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంపై పచ్చమీడియా రాద్ధాంతం పనికిరాదు


## చంద్రబాబు హయాంలో ఇసుక ఆదాయం ఎవరికెళ్లింది: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై పచ్చమీడియా ప్రతి రోజు ఏదో ఒక రాద్ధాంతం చేస్తోందని రాష్ట్ర విద్యుత్, భూగర్భ గనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తిరుపతి మారుతీనగర్‌లోని తన నివాస గృహంలో ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై సంచలన వ్యాఖలు చేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం పచ్చమీడియా ప్రతినిధులు, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఇష్టలేదని, దీంతో జగన్ ప్రభుత్వంపై అవ్వాకులు చవ్వాకులు పేలుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఇసుకపై ఓ చట్టం తీసుకుని వచ్చి టెండర్ల ద్వారా జేపీ గ్రూపుకు కట్టబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జేపీ గ్రూపు అనేది సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చుకోవచ్చన్న ఇంకిత జ్ఞానం ఈనాడు రామోజీరావుకు, చంద్రబాబు నాయుడుకు తెలియదా అని ఎద్దేవాచేశారు. సీఎం జగన్ ప్రభుత్వ హయాంలో ఇసుక వలన ప్రభుత్వానికి రూ.4కోట్ల ఆదాయం వచ్చిందని, చంద్రబాబు నాయుడు హయాంలో ఆ నాలుగు కోట్ల ఆదాయం ఎక్కడికి పోయిందో చంద్రబాబు నాయుడు లెక్క చెప్పాలని సవాల్ విసిరారు. జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 98.44 శాతం నెరవేర్చారని, చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా అని విమర్శించారు. జగన్ రాష్ట్ర ప్రజల మేలుకోసం కల్యాణమస్తు, షాదీతోఫా లాంటి కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని, ప్రవేశపెట్టిన ఒకటి, రెండు రోజుల్లోనే పచ్చమీడియాల్లో ఇష్టానుసారంగా ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణమన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో తహాశీల్దార్ వనజాక్షికి జరిగిన అన్యాయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శంగా ఇసుకను రవాణా చేసేవిధంగా జేపీ గ్రూపు యాజమాన్యం చేస్తోందని, వాటిపై అజమాయిషీ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుందే తప్ప, సబ్ కాంట్రాక్టర్లపై ఉండదన్న విషయాన్ని చంద్రబాబు నాయుడు, పచ్చమీడియా గ్రహించాలన్నారు. వారానికి ఒక పర్యాయం ఇసుక రేట్లను పత్రికల్లో ప్రకటనల రూపంలో ఇస్తున్నామన్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు రీజనల్ విజిలెన్స్ దాడులు నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, వైసీపీ సీనియర్ నా యకులు ఎంఆర్.సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సూర్య ఉపాసన చేస్తున్న అర్చక స్వాములు





# ఏడుకొండలు భక్తులతో కిటకిట

## వరుస సెలవులు...వారాంతం

## వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,సెప్టెంబరు11 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో ఆదివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది.

వారాంతం రెండవ శని,ఆదివారాలు కలసి రావడంతో ఆదివారం ఉద యం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు నందకం వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలాది మంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



# తిరుచానూరు పద్మావతి అమ్మవారికి స్వర్ణపాదాలు విరాళం

**తిరుమల,సెప్టెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న స్థానిక ఆలయం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి ఓ భక్తుడు 4లక్షలు రూపాయలు విలువైన బంగారుపాదాలను విరాళ కానుకగా అందజేశారు. తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన భక్తుడు సత్యనారాయణ కుటుంబం ఆదివారం ఉదయం తిరుచానూరుకు చేరుకున్నాడు. పద్మావతిఅమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుల్లో భాగంగా అమ్మవారి ఆలయంలోజరిగే కల్యాణోత్సవం సేవలో శ్రీవేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తికి అలంకరించేందుకు 85గ్రాములబరువుతో బంగారుపాదాలను తయారుచేయించినట్లు దాత తెలిపారు. ఈ స్వర్ణపాదాలను అమ్మవారి ఆల యంలో ఆలయ ఏఇఓ ప్రభాకరరెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి, అర్చకులు బాబుస్వామికి అందజేశారు.





# బ్రహ్మోత్సవాల సమయంలో కల్యాణకట్టలో భక్తులకు సత్వర సేవలు

**తిరుమల,సెప్టెంబర్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 27నుంచి ప్రారంభమవుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు వీలుగా కల్యాణకట్టలో క్షురకులు సత్వరసేవలు అందించనున్నారు. ఇందుకోసం అవసరమైన క్షురకులను మూడుషిఫ్టుల్లో నియమిస్తూ టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, కల్యాణకట్ట విభాగం అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. సాధారణరోజుల్లోనే తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుండగా వారిలో 40వేలమంది వరకు రోజువారీగా తలనీలాలు సమర్పిస్తున్నారు. ఇకబ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు తిరుమలకు అశేషసంఖ్యలో భక్తులు రానున్నారు. ఇందుకు తమ మొక్కుల్లో భాగంగా స్వామివారికి తలనీలాలు సమర్పించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం గానీ, ఇబ్బందిగానీ లేకుండా క్షురకులకు విధులు కేటాయించారు. మొత్తం 1189మంది క్షురకులు ఉండగా వీరిలో 214మంది మహిళ క్షురకులు ఉన్నారు. రెగ్యులర్ క్షురకులు 337మంది, 336మంది పురుషులు ఒక మహిళ, పీస్‌రేట్ క్షురకులు 852మంది ఉండగా 639మంది పురుషులు, 213మంది మహిళా క్షురకులు సేవలందిస్తున్నారు. వీరంతా ప్రధాన కల్యాణకట్టతోబాటు 10 మినీకల్యాణకట్టల్లో ఎప్పటికప్పుడు సేవాభావంతో సేవలందించేలా పర్యవేక్షణకు ముగ్గురు సూపరింటెండెంట్‌లు, ముగ్గురుఅసిస్టెంట్‌లు, 20మంది రెగ్యులర్ మేస్త్రీలు, 46మంది సహాయకసిబ్బంది మూడుషిఫ్టుల్లో సేవలందిస్తారు.

# ఎన్‌ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మర్రి రాఘవయ్య

## ముగిసిన 30వ జాతీయ సమావేశాలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ (ఎన్ఎఫ్ఐఆర్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా మర్రి రాఘవయ్య, దక్షిణ మధ్య రైల్వే జోన్ కార్యదర్శిగా ఎం.భరణి భాను ప్రసాదులు ఏకాగ్రీవంగా ఎన్నుకయ్యారు. సికింద్రాబాదులో మూడు రోజులపాటు నిర్వహించిన ఎన్ఎఫ్ఐఆర్ 30వ జాతీయ సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి, 17 రైల్వే జోన్ల నుంచి భారీ స్థాయిలో తరలివచ్చిన దాదాపు 30వేలకుపైగా ఎన్ఎఫ్ఐఆర్ ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు రానున్న కాల వ్యవధికి ఎన్ఎఫ్ఐఆర్ తాజా కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. **తెలుగు రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధుల వివరాలు:** జాతీయ ప్రధాన కార్యదర్శిగా మర్రి రామయ్య, దక్షిణ మధ్య రైల్వే జోనల్‌కార్యదర్శిగా భరణి భానుప్రసాద్, వర్కింగ్‌కమిటీ సభ్యులుగా, ప్రభాకర్ ఆంద్రూస్, రాజగోపాల్, నాగేంద్రబాబు, రుద్రారెడ్డి, షేక్.రవూఫ్, భుజంగరావు, ప్రసాద్, వెంకటేశ్వర రావు, కె.ప్రభాకర్, వెంకటేశ్వర్లు, ఎంజి అరుణ్‌కుమార్‌లను సభ్యులు ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశాల్లో ప్రవేశ పెట్టిన దాదాపు 23 ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించివాటి సాధనకైయాజమాన్యంతో వ్యవహరించాల్సిన విధి విధానాలపైనిర్ణయంతీసుకున్నట్లుప్రతినిధులు తెలిపారు.

# గుంతకల్లు రైల్వే డివిజన్‌లో నేటి నుంచి 130 కి.మీల వేగంతో రైళ్లు

### జాబితా విడుదల చేసిన రైల్వే

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 11ప్రభాతవార్త :** భారతీయ రైల్వే పరిశోధన సంస్థ ప్రమాణాలకనుగుణంగా నేటి నుంచి దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో తిరిగే రైళ్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన, ఎల్‌హెచ్‌బి బోగీలతో కూడిన ప్రయాణికుల రైళ్లను ఈ నెల 12 సోమవారం నుంచి గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపేందుకు నిర్ణయించారు. ముంబై- చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలోని, గుంతకల్లు డివిజన్ పరిధిలో, వాడి-గుత్తిల మధ్య 254.99 కి.మీలు గుత్తి-రేణిగుంటల మధ్య 280.95 కి.మీలు వెరసి వాడి-రేణిగుంటలమధ్య మొత్తం 535.94 కి.మీ రైలు మార్గంలో ఎగువ, దిగువ రైలు మార్గాలపై గంటలకు 130 కిలోమీటర్ల వేగంతో తిరిగే రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. న్యూ ఢిల్లీ-బెంగుళూరు-న్యూ ఢిల్లీల మధ్య తిరిగే నెంబర్ 12628/27 కర్ణాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు-హజరత్ నిజాముద్దీన్-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 22691/92 రాజధాని ఎక్స్‌ప్రెస్. ఎల్‌టిటి ముంబై-చెన్నై ఎల్‌టిటిల మధ్య తిరిగే నెంబర్ 12163/64 చెన్నై సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, పూణే-కన్యాకుమారి-పూణేల మధ్య తిరిగే నెంబర్ 16381/82 జయంతి జనతా ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు-నాందేడ్-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 16593/94 నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల గుంతకల్లు రైల్వే డివిజన్‌లో తొలిదశలో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తనున్నాయి. ఈ రైళ్ల పర్యవేక్షణకై రైల్వే బోర్డు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

# కృష్ణం రాజు ఇకలేరు

≫ జన్మించారు..కృష్ణంరాజు జీవిత భాగస్వామి శ్యామలాదేవి. కృష్ణంరాజుకు ప్రసీద, ప్రకీర్తి, ప్రదీప్తి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన సోదరుడు ఉప్పలపాటి సూర్యనారాయణరాజు కుమారుడే ప్రముఖ హీరో ప్రభాస్. చదువు పూర్తికాగానే కొన్నేళ్లు జర్నలిస్టుగా పనిచేశారు. హీరోగా సినీరంగ ప్రవేశం చేసినప్పటికీ విలన్‌గానూ అలరించారు.

ఆస్పత్రి నుంచి ఆయన మృతదేహాన్ని జూబ్లీహిల్స్‌లో నివాసానికి తీసుకురాగా పలువురు సినీ రాజకీయ ప్రముఖులు కృష్ణంరాజు పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. విజయనగర సామ్రాజ్య క్షత్రియ రాజవంశానికి చెందిన.. రెబల్‌స్టార్‌గా పేరుగాంచిన కృష్ణంరాజు రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించారు. 1991లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1998 ఎన్నికలకు ముందు బిజెపిలో చేరిన ఆయన కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు.1999 మధ్యంతర ఎన్నికల్లో నర్సాపురం లోక్‌సభ స్థానం నుంచి గెలిచి వాజ్‌పేయి హయాంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. మార్చి 2009లో భారతీయ జనతా పార్టీని వీడి ప్రజారాజ్యం పార్టీలో చేరారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో రాజమండ్రి నుంచి లోక్‌సభకు పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత మరోసారి బిజెపిలో చేరారు. కృష్ణంరాజు 1966లో "చిలకా గోరింక " సినీరంగ ప్రవేశం చేశారు.చివరిసారి నటించిన చిత్రంలో రాధే శ్యామ్‌లో పరమ హంస పాత్రలో నటించారు. కృష్ణంరాజు దాదాపు 187 చిత్రాల్లో నటించారు. జీవన తరంగాలు, కృష్ణవేణి, భక్తకన్నప్ప, అమరదీపం, కటకటాల రుద్రయ్య, మన వూరి పాండవులు, రంగూన్ రౌడీ, త్రిశూలం, బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్ర పాపారాయుడు, బావ బావమరిది, పల్నాటి పౌరుషం రుద్రమదేవి వంటి చిత్రాలు ప్రజాదరణ పొందాయి. ఎన్టీఆర్‌తో కలిసి 7 సినిమాలు చేశారు. ఏఎన్నార్‌తో 6, కృష్ణతో 21 సినిమాలు, శోభన్‌బాబుతో కలిసి 8 సినిమాల్లో నటించారు.'అమరదీపం 'చిత్రంలో ప్రతి నాయకుడిగానూ నిరూపించుకున్నారు. 1977,1984 సంవత్సరంలో నంది అవార్డులు గెలుచుకున్నారు. 1986లోలో తాండ్ర పాపారాయుడు "చిత్రానికి ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు. 2006లో ఫిల్మ్‌ఫేర్ దక్షిణాది జీవిత సాఫల్య పురస్కారం పొందారు. భక్త కన్నప్ప, బొబ్బిలి బ్రహ్మన్న చిత్రాలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.తెలుగు రెబల్‌స్టార్ 'తెరపైన 'మర్యాద రామన్న'.. సినిమాల్లోని పాత్రల్లో గంభీరంగా కనిపిస్తూ తెరపై 'రెబల్ స్టార్‌'గా వెలుగొందిన కృష్ణంరాజు మనసు వెన్న. అతిథి మర్యాదల్లో ఆయనకు ఆయనే సాటి. తాను షూటింగ్‌లో పాల్గొన్నాంటే ఆసెట్‌లో ఉన్నవారందరికీ కృష్ణంరాజు ఇంటి నుంచే భోజనం వెళ్తుంది. తనతోపాటు అంతటా చూసుకునేవారాయన. తీసుకెళ్తుడమే కాదు 'ఇక వద్దు సర్ ..బాబు "అని అన్నా వినేవారు కాదట ..ప్రతి ఒక్కరూ కడుపునిండా తినేంత వరకు ఊరుకునే వారు కాదు. అందుకే ఆయన్ను కొందరు "మర్యాద రామన్న "అని పిలుస్తుంటారని ..కృష్ణంరాజు వారసుడు ప్రభాస్ సైతం ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నారని పలువురు సన్నిహితులు తెలుపుతున్నారు.

**మొయినాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు..**

సినీ నటుడు, కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు అంత్యక్రియలు మొయినాబాద్ కనకమామిడి ఫామ్ హౌస్‌లో అధికార లాంఛనాలతో నిర్వహించనున్నారు. తొలుత జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరపాలని కుటుంబసభ్యులు భావించారు. అనంతరం మొయినాబాద్‌లోని తమ ఫామ్ హౌస్‌లో కృష్ణంరాజు అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు కృష్ణంరాజు పార్థివదేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. తెలిపారు.



కృష్ణంరాజు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిరంజీవి, మంత్రి కెటిఆర్, సీనియర్ నటుడు కృష్ణ, మోహన్‌బాబు తదితరులు



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

# చిరంజీవి ప్రభృతుల నివాళులు

≫ సేవలందించారని కొనియాడారు. కృష్ణంరాజు భౌతిక కాయానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయన మరణం బిజెపికి,సమాజానికి సినిమా రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. కృష్ణంరాజు మరణం తెలుగు వెండి తెరకు తీరని లోటని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. రెబల్ స్టార్ మృతి పట్ల సిపిఐ సీనియర్ నేత నారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంతాపం తెలిపారు. కళామతల్లి సేవకు అంకితమైన రారాజుగా వారు అభివర్ణించారు.

**కృష్ణంరాజు మృతి సినీపరిశ్రమకు తీరని లోటు : సిఎం కెసిఆర్**

ప్రముఖ నటుడు,మాజీ కేంద్రమంత్రి కృష్ణంరాజు మృతికి తెలంగాణ సిఎం కెసిఆర్ సంతాపం తెలిపారు. తనయాభై ఏళ్ల సినీ ప్రస్థానంలో అనేక సినిమాల్లో కృష్ణంరాజు కథానాయకుడిగా నటించి విలక్షణ నటనాశైలితో రెబల్‌స్టార్‌గా పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. ఆయన మరణం తెలుగు సినీపిరశ్రమకు తీరని లోటు అని చెప్పారు. లోక్‌సభ సభ్యునిగా ,కేంద్రమంత్రిగానూ సేవలందించి కృష్ణంరాజు మృతి విచారకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

**మంచి తనానికి మారుపేరుగా నిలిచారు : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

'కేంద్ర మాజీ మంత్రి ప్రముఖ చలనచిత్ర నటుడు ఉప్పలపాటు వెంకట కృష్ణంరాజు పరమపదించడం అత్యంత విచారకరం. మంచితానికి మారు పేరుగా అనేకమంది అభిమానాన్ని చూరగొన్న వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులుకు, అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నా "అని వెంకయ్య నాయుడు సంతాప ప్రకటన చేశారు.

**విలక్షణ నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు : చంద్రబాబు నాయుడు**

కృష్ణంరాజు మృతికి టిడిపి అదినేత చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విలక్షణ నటనతో కృష్ణంరాజు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ..నటుడిగానే కాకుండా కేంద్రమంత్రిగానూ సేవలందించారని గుర్తుచేశారు.

**రెబల్ స్టార్‌కు నివాళి అర్పించిన మంత్రి కెటిఆర్,మంత్రి హరీష్‌రావు సంతాపం**

ప్రముఖ నటుడు రెబల్‌స్టార్ కృష్ణంరాజు మరణించారన్న వార్త దిగ్రాంతికి గురిచేసిందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ అన్నారు. ఈమేరకు కృష్ణంరాజు మృతదేహాన్ని సందర్శించిన ఆయన ఆయన కుటుంబసభ్యులకు,స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**కృష్ణంరాజు మనల్ని విడిచి వెళ్లడం బాధాకరం : కృష్ణ**

'ఈరోజు కృష్ణంరాజు మన మధ్య లేకపోవడం దురదృష్టకరం. 50 యేళ్ల స్నేహం మాది.'తేనే మనసు్స సినిమా ఆడిషన్స్ కు తానూ వచ్చాడు. నేను ఆసినిమాతో తెరంగేట్రం చేసేత ఆయన 'చిలకా గోరింక "తో నటుడిగా మారాడు. నేను నటంచినో 'నేనంటే నేనే " సినిమాలో కృష్ణంరాజు విలన్‌గా నటించాడు. ఆతర్వాత ఎన్నో సినిమాల్లో కలిసి నటించాం. మాకాంబినేషన్‌లో వచ్చినో ఇంద్రభవనరో 'యుద్ధం" అడవి సింహాలు"తదితర సినిమాలన్నీ విజయవంతమయ్యాయి. ఆయన ఇంత త్వరగా విడిచి వెళ్ళడం చాలా బాధగా ఉంది. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి " అని కృష్ణ అన్నారు.

**మాఅనుబంధం ఎంతో ఆత్మీయమైంది : చిరంజీవి**

'కృష్ణం రాజుగారు ఇకలేరు అనే మాట ఎంతో విషాదకరం. మా ఊరి హీరో, చిత్రపరిశ్రమలో నాతొలిరోజుల నుంచి పెద్దన్నలా ఆప్యాయంగా ప్రోత్సహించిన కృష్ణంరాజుగారితో నాటి 'మనవూరి పాండవులు 'దగ్గర్నుంచి నేటి వరకు నా అనుబంధం ఎంతో ఆత్మీయమైనది. ఆయన 'రెబల్‌స్టార్"స్టార్ అసలైన నిర్వహిచనం. కేంద్ర మంత్రిగానూ ఎన్నో సేవలందించారు. ఆయన లేనిలోటు వ్యక్తిగతంగా నాకూ , సినీపరిశ్రమకూ, లక్షలాది మంది అభిమానులకు ఎప్పటికీ తీరనిది. ఆయన ఆత్మశాంతించాలని ప్రార్థిస్తున్నా..ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా"నని చిరంజీవి అన్నారు.

**తెలుగు చిత్రపరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయింది : బాలకృష్ణ**

'సినీ నటుడు , కేంద్రమాజీ మంత్రి యు.వి కృష్ణంరాజు మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరనిలోటు. ఆయన మృతితో తెలుగు సినీపరిశ్రమ పెద్దదిక్కును కోల్పోయింది. కృష్ణంరాజు గొప్పనటుడు, మానవతావాది, అజాతశత్రువు. సాంఘీక పౌరాణిక ,చారిత్రక పాత్రల పోషణలో సాటులేని మేటి. నటుడిగా ,నిర్మాతగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి పాటుపడ్డారు. అయిదున్నర దశాబ్దాలుగా తెలుగు ప్రేక్షకులపై ఆయన చెరగని ముద్ర వేశారు. ఎంపిగా,కేంద్ర మంత్రిగా ఉమ్మడి ఎపిలో రాష్ట్రాభ్యున్నతికి కృషి చేశారు. కృష్ణంరాజు కుటుంబసభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా "అని బాలకృష్ణ అన్నారు.

**నటుడిగా ,నిర్మాతగా, రాజకీయ నేతగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి : పవన్ కళ్యాణ్**

చలన చిత్రపరిశ్రమలో ప్రత్యేక పంథా కలిగిన నటుడు కృష్ణంరాజు అని ఆయన మరణ వార్త దిగ్రాంతికి గురి చేసిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. నటుడిగా, నిర్మాతగా రాజకీయ నేతగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి కృష్ణంరాజు అన్నారు.తమ కుటుంబంతోనూ స్నేహబంధాలు ఉన్నాయని .. మొగల్తూరు గ్రామ వాసులు కావడంతో ఆప్యాయంగా ఉండేవారన్నారు. ప్రజాజీవితంలో ఎంతో హుందాగా మెలిగారని ..ప్రజారాజ్యం పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ తరపున బరిలో నిలిచారన్నారు.

'కృష్ణంరాజుగారి మరణవార్త కలచివేసింది...ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి " –వెంకటేష్

'కృష్ణంరాజు గారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా ..ఆయన కుటుంబానికి నాప్రగాఢ సానుభూతి" –నాగార్జున

'అద్భుతమైన ఒలెజెండ్‌ను కోల్పోవడం టాలీవుడ్‌కు తీరని లోటు. 50ఏళ్లకు పైగా ఎన్నో సేవలు అందించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆదేవున్ని ప్రార్థిస్తున్నా ..వారి కుటుంబ సభ్యులకు నాప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా " –అల్లు అర్జున్

'కృష్ణంరాజుగారి మృతి బాధాకరం. ఆయన కుటుంబ సభ్యులకు నాప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి " –జూనియర్ ఎన్టీఆర్

'కృష్ణంరాజుగారు ఇక లేరన్న వార్త షాక్‌కు గురిచేసింది. నిజంగా నాకు చిత్ర పరిశ్రమ దుర్దినం ఆయన జీవితం, పనిచేసిన విధానం ,సినిమాకు ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తిండిపోతాయి. ప్రభాస్ ,ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా " –హీరో మహేష్‌బాబు.

# కృష్ణంరాజు మృతికి గవర్నర్, సిఎం సంతాపం

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విలక్షణ నటుడు,మాజీ కేంద్రమంత్రి ఉప్పలపాటి కృష్ణంరాజు మృతి పట్ల ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు.రాజ్‌భవన్ నుంచి విడుదలచేసిన ప్రకటనలో నటుడిగా,కేంద్రమంత్రిగా మానతా వాదిగా కృష్ణంరాజు మరువలేని వ్యక్తి అని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు.ఆయన మృతి రాష్ట్రానికి,యావత్తు దేశానికి తీరని నష్టమని వ్యాఖ్యానించారు.ట్వీటరు వేదిక సీఎం జగన్ కృష్ణంరాజు మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.కేంద్రమాజీ మంత్రి,ప్రముఖ సినీ నటుడు రెబల్‌స్టార్ కృష్ణంరాజు మృతి బాధాకరమన్నారు.నటుడిగా,రాజకీయ నాయకుడిగా ఆయన ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.కృష్ణంరాజుగారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సీఎం జగన్‌లు తమ,తమ వేర్వేరు ప్రకటనల్లో నటుడిగా ప్రజలను ఎంత ప్రభావితం చేసారో,మానవతావాదిగా అంత గుర్తింపు పొందారని వ్యాఖ్యానించారు.ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేసారు,.

# గదులు గగనమే!

≫ బట్టి, గదుల లభ్యత బట్టి కేటాయింపు జరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో ఉన్నతాది .కారుల సిఫార్సు లేఖలను వసతికల్పన విభాగం అధికారులు ఖాతరుచేయలేకపోతున్నారంటే ఒత్తిడి ఏమేరకు ఉందో అర్థమవుతుంది. ఉన్నగదుల్లో రోజువారీగా పాలకమండలి పెద్దల సిఫార్సు లేఖ లతో ఒత్తిడి ఎక్కువ ఉన్నట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో సామాన్యభక్తులకు గదులు కేటాయింపు అంతంతమాత్రంగానే ఉంటుంది. ఇప్పుడు ఏకంగా రోజువారీగా తిరుమ లకు వచ్చే భక్తుల సంఖ్య 90వేలమందికిపైగా లక్షమంది వరకు వుంది. వారాంతంరోజుల్లో లక్షమందికిపైగానే భక్తులు వస్తున్నారు. తిరుమలలో ఉన్న గదులు కేటాయింపుకు 35వేలమంది వరకు భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉందనేది అధికారుల వాదన. ఆపై తిరుమలకు వస్తే యాత్రి కుల వసతి సముదాయాలు పిఎసి 1,పిఎసి 2, పిఎసి 3 లలో విశాలమైన హాళ్లు, లాకర్లు ,మరుగు దోడ్లు సౌకర్యం, స్నానపుగదులు ఇలా 15వేలమంది వరకు భక్తులకు వసతి పొందే వీలుంది. సామాన్యభక్తులు కొండకు సరాసరి 40వేలమందికి వరకు వస్తుంటారు. ఈ నేపథ్యంలో గదుల కోసం తంటాలు పడటం తప్పడం లేదు. గంటలుగంటలు నిరీక్షించినా గదులు దొరకక అవస్థలు పడుతున్న సామాన్యభక్తుల బాధలు వర్ణనాతీతంగా కనిపిస్తుంది. తాజాగా శనివారం జరిగిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలోనూ పలువురు భక్తులు కొండకు వస్తే గదులు దొరకడం లేదని, ఆన్‌లైన్‌లో గదులబుకింగ్‌కు ఖాళీలు లేవని ఏకంగా ఇఒ దృష్టికి తీసుకువచ్చారు.

ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా తిరుమలలో గదుల లభ్యత, కేటాయింపు వివరాలు వివరించారు. భక్తులు తిరుపతిలోనూ బసచేయాలని, వసతి పొందాలని సూచించారు. మరి రానున్న రోజుల్లో తిరుమలలో సామాన్యభక్తులకు వసతి సదుపాయం సులభమవుతుందా? పెద్దోళ్లకే గదులు దొరుకు తాయా! అనే వాదన ఇప్పుడు భక్తుల్లో చర్చ నీయాంశంగా మారింది.

# ఇంటింటికి రక్షిత నీరు

≫చారు. ఆయా,ఆయా అంశాలో అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలకు అనుగుణంగా సీఎంవో కార్యాలయం నుంచి గ్రామీణ మంచి సరఫరా శాఖాధికారులకు,పంచాయతీరాజ్‌శాఖకు ఉత్తర్వులు జారీ అయ్యాయి, గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమార్పులు తీసుకొని వస్తోంది.గ్రామాల్లో మంచినీటి ఎద్దడిలే కుండా చర్యలు చేపట్టింది.గ్రామీణ ప్రాంతాల్లో అన్ని తరుణాల్లో మంచినీటికి ఇబ్బంది పడాల్సి న పరిస్థితులే ఉంటున్నాయి.భూగర్భజలాలు తక్కువ కావడమో, సరైన నిర్వాహణలేనందు వలన మంచినీటికి బోర్లు కుడా సహకరించని పరిస్థితులు న్నాయి. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటి అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి జగన్ పలు పర్యా యాలు వెల్లడించారు.ప్రతి ఇంటికి మంచినీరు అందాలని జగన్ ఆదేశాలను అధికారులు జారీ చేసారు.మంచినీటిని మెరుగైన రీతిలో గ్రామీణ ఇళ్ళకు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో భాగంగా ఇంటింటికి కుళాయి కనెక్షను ఇచ్చేందుకు జలజీవన్ మిషన్ కింద ఏర్పాట్లు సంసిద్ధం చేస్తోంది. గ్రామాల్లోని అన్ని ఇళ్ళకు 2024నాటికి కల్లా మంచినీటి కుళాయిలు అమర్చి,ప్రతి రోజు ఒకొక్కక్క వ్యక్తికి 55లీటర్లు చోప్పున నీటి సరఫరా చేయాలన్నా లక్ష్యంతో జలజీవన్ మిషన్‌ను అమలు చేయాలని సీఎం జగన్ స్పష్టం చేసారు..గ్రామాల్లో వైద్యఆరోగ్య సిబ్బంది అన్నివేళల్లో అందుబాటులో ఉండాల న్నారు. ప్రజలందరి ఆరోగ్యసమస్యలు,వైద్య అవసరాలు ఉన్నా,కరోనా అనుమానిత లక్షణా లున్నా వెంటనే వైద్యసేవలు అందించాలి. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కోవిడ్ వ్యాక్సి న్ సదుపాయంతో పాటు పిల్లల్లో వచ్చే ప్రాణాంతక వ్యాధుల నియంత్రణకు 10 వ్యాక్సి న్‌లు అందుబాటులో ఉంచేదిశలో చర్యలు తీసుకుంటున్నారు, ప్రజలకు అవసరమైన అత్య వసర సేవలు అందించడానికి వీలుగా వారికి అత్యవసరంగా చేసే కాల్‌సెంటర్లు నెంబర్లు పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. 104,14410,1902 నెంబర్లుకు ఫోన్ చేసినా వెంటనే వెళ్లి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు.

టెలిమెడిసిన్,విలేజీ,వార్డు క్లినిక్‌లు,ఆరోగ్య ఉపకేంద్రాలు, పిహెచ్‌సీలు, సిహెచ్‌సీలు,ఏరియా ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రులు.జీజీహెచ్‌లు ఇతర త్రాలన్ని ఒక వ్యవస్థగా సమన్వయంగా ముందుకు సాగాలన్నారు.

# డాక్టర్లూ! 'టైమ్' పాటించండి

≫ తెలుసుకున్నారు. వార్డులో పనిచేస్తున్న డాక్టర్లతో మాట్లాడి కేస్ షీట్‌లను పరిశీలించి తగు సూచనలు చేశారు. వార్డు పరిసరాలను పరిశీలించారు. అక్కడ అందుతున్న వైద్య, ఇతర సేవలపై వైద్యులను ఆరా తీశారు. ఆరోగ్యమిత్ర నర్సులు వార్డుల్లో 24 గంటల అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం భావనగర్‌లో వార్డుకు చేరుకున్నారు. అక్కడ బయట నూతనంగా పేషంట్ బంధువులకు ఏర్పాటు చేసిన షెడ్డులను, వాటిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. శానిటరీ, భద్రతా సిబ్బంది గుర్తింపు కార్డులను తనిఖీ చేసి కార్డులు లేని వారికి ఎందుకు దరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గుర్తుంపు కార్డులు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా సిబ్బంది విధిగా సమయ పాలన పాటించాలని అన్నారు.

అక్కడ ఏర్పాటుచేసిన మంచినీటి యూనిట్‌ను మంత్రి పరిశీలించారు. వెయిటింగ్ హాల్‌లో ఉండే అటెండర్స్‌తో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పండని అడిగి, డాక్టర్స్‌కి ఎప్పుడూ అందు బాటులో ఉండాలని ఆదేశించారు. తరువాత స్త్రీలు, పురుషులు విభాగాలను అక్కడ ఉన్న మూత్రశాలలను మంత్రి పరిశీలించి తగు సూచనలు చేశారు. సరైన వైద్యం అందుతుందా అని, డాక్టర్స్ ముందు సమయానికి ఇస్తున్నారా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. కొన్నిచోట్ల చెత్త డబ్బాలపై మూతలు లేకపోవడంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. భావనగర్‌పై అంతస్తులో ఉన్న డెంగ్యూ పేషంట్స్ వద్దకు వెళ్ళారు. అందరికీ ఉచితంగా వైద్యం అందుతుందా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వార్డులు, పరిసరాల్లో శానిటేషన్ ఎప్పుడూ బాగుండాలని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలిని మంత్రి ఆదేశించారు. మరోసారి విజిట్‌కు వచ్చినప్పుడు అన్నీ సక్రమంగా ఉండాలంటూ అధికారులను హెచ్చరించారు.

## తెలంగాణలో తాజా కేసులు 88

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు11:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 88 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,941పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంట లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7938మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74, 89,385 మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30, 956 మంది కోలుకోగా (99.40శాతం) ఆదివారం 102 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసులసంఖ్య 874కు చేరింది. ఆది వారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధి లో 56క పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

**12-9-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
విదియ మ.12-46; ఉత్తరాభాద్ర ఉ.09-06
వర్జ్యం రా.09-03 ల 10-38
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఓర్పు చాలా అవసరం. ఖర్చులధికం.

**వృషభం:** ఉద్యోగం లభిస్తుంది. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి.

**మిథునం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వాహన యోగం.

**కర్కాటకం:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**సింహం:** విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**కన్య:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది.

**తుల:** చిన్ననాటి మిత్రులకు ఆర్థిక చేయూతని స్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా ఉండండి. మొండి బకాయిలు వసూలవుతాయి.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి.

**మకరం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

---

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:11/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 425342
2nd Prize Rs.7000/- 42205
3rd Prize Rs.3500/-
05602 10754 18798 23049 27086
27344 66591 83316 91225 97890
4th Prize Rs.200/-
0215 0236 2099 5543 6229 6343 7133
7547 7864 9361
5th Prize Rs.100/-
0064 2281 2812 3102 3176 3197 3325
3621 5742 6729
6th Prize Rs.50/-
0051 0966 2016 3668 6090 7590 8911
0068 0972 2162 3718 6102 7611 8955
0173 1070 2253 3807 6143 7716 9312
0178 1077 2258 3810 6254 7786 9365
0193 1124 2297 3941 6272 7912 9424
0246 1175 2505 4017 6405 7976 9448
0287 1297 2507 4040 6674 7999 9525
0402 1338 2701 4275 6747 8016 9575
0448 1490 2780 4600 6764 8081 9711
0520 1620 2924 4741 6770 8313 9759
0586 1625 3063 4964 7040 8376
0660 1671 3073 5448 7188 8394
0762 1806 3080 5662 7198 8592
0868 1939 3107 5842 7287 8748
0932 1951 3137 6088 7528 8757

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 652975
2nd Prize Rs.7000/- 83532
3rd Prize Rs.3500/-
14962 28961 30549 31015 38091
41617 56569 86197 88233 91509
4th Prize Rs.200/-
0195 0538 1201 3485 3825 4386 7219
7905 7926 9379
5th Prize Rs.100/-
0409 0929 1158 1760 5566 5785 6450
6541 7811 9181
6th Prize Rs.50/-
0269 1149 2919 4860 5873 7155 8577
0400 1400 3041 4868 5952 7184 8651
0412 1409 3101 4987 6113 7404 8680
0456 1613 3131 5039 6117 7420 9260
0616 1639 3190 5135 6128 7601 9373
0661 1800 3209 5173 6148 7634 9511
0682 1978 3237 5270 6189 7784 9618
0684 2017 3475 5311 6296 8115 9654
0701 2500 3548 5358 6300 8134 9798
0714 2504 3583 5374 6302 8199 9835
0728 2555 3943 5384 6339 8324
0878 2609 3969 5437 6382 8331
0955 2781 3987 5684 6719 8380
1002 2796 4577 5755 7054 8423
1021 2899 4678 5855 7112 8531

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:11/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 359729
2nd Prize Rs.7000/- 23218
3rd Prize Rs.3500/-
10927 18696 26661 31859 38411
46725 52132 64387 65777 89267
4th Prize Rs.200/-
1226 1310 1379 1453 1525 2317 4349
4806 4901 6453
5th Prize Rs.100/-
0482 5437 6001 6187 6936 7022 8286
8563 9148 9970
6th Prize Rs.50/-
0128 1028 2395 4480 5815 7676 9070
0215 1087 2591 4503 5889 8190 9145
0233 1225 2735 4547 6115 8235 9363
0259 1276 2801 4580 6241 8265 9622
0339 1567 3216 4637 6351 8345 9690
0414 1601 3612 4644 6514 8598 9707
0524 1706 3623 4717 6529 8620 9714
0543 1714 3663 4763 6537 8667 9755
0595 1811 3672 5344 6695 8695 9934
0633 2034 3759 5370 6741 8770 9940
0638 2064 3784 5380 6943 8808
0687 2149 3858 5432 7344 8847
0832 2187 3977 5474 7393 8866
1014 2290 4269 5562 7479 8905
1023 2321 4400 5695 7481 8921

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 285168
2nd Prize Rs.7000/- 32332
3rd Prize Rs.3500/-
21299 42216 47364 56296 61490
63245 66327 69938 75900 77092
4th Prize Rs.200/-
0847 0949 2010 3395 3846 4205 4915
8511 9017 9971
5th Prize Rs.100/-
1074 1543 2326 2353 4263 5093 5830
5914 8553 9419
6th Prize Rs.50/-
0087 1366 3285 4396 5160 6753 8619
0202 1389 3397 4459 5240 7126 8752
0203 1415 3439 4523 5265 7164 8784
0293 1507 3446 4654 5273 7237 9041
0346 1646 3456 4714 5311 7420 9310
0414 1745 3550 4777 5365 7465 9314
0573 1812 3648 4830 5540 7853 9539
0657 1957 3671 4854 5568 7952 9721
0895 1970 3708 4867 5739 8057 9804
0910 2020 3909 4907 6036 8074 9916
0911 2281 4016 4954 6113 8178
0923 2319 4098 4960 6299 8405
0954 2764 4120 4998 6349 8504
1236 3058 4142 5105 6664 8578
1358 3076 4342 5115 6742 8590

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:11/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 298337
2nd Prize Rs.7000/- 56962
3rd Prize Rs.3500/-
12739 16364 24758 45363 68516
73291 92630 94234 94343 96189
4th Prize Rs.200/-
0881 1981 2202 4118 6802 6976 7961
8429 8659 8811
5th Prize Rs.100/-
0028 0374 0572 2544 4919 6417 7033
7499 7850 9653
6th Prize Rs.50/-
0221 1884 3311 5041 6286 8063 9277
0433 2046 3593 5087 6291 8112 9315
0495 2292 3729 5136 6441 8165 9766
0775 2396 3748 5269 6643 8282 9785
0959 2423 3806 5282 6778 8329 9800
1163 2508 3960 5530 6820 8462 9867
1170 2645 3992 5545 7203 8484 9872
1207 2664 4019 5632 7394 8677 9906
1227 2703 4172 5682 7482 8782 9938
1239 2943 4473 5795 7627 8899 9969
1269 3064 4476 6062 7660 8930
1302 3225 4538 6077 7672 9014
1703 3277 4649 6142 7839 9131
1751 3285 4732 6206 7911 9135
1864 3303 4807 6233 7913 9268

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 147593
2nd Prize Rs.7000/- 57872
3rd Prize Rs.3500/-
13558 15755 18591 33591 41023
63863 65822 81858 94401 96053
4th Prize Rs.200/-
1215 1383 2384 2863 4495 5464 6120
6934 7302 9616
5th Prize Rs.100/-
1263 1634 1718 3056 3940 4193 7411
8186 9468 9944
6th Prize Rs.50/-
0069 1336 2581 4072 6105 7492 8952
0078 1342 2651 4248 6128 7531 8967
0136 1355 2728 4407 6139 7562 9003
0285 1467 2853 4424 6433 7602 9183
0363 1664 2885 4822 6443 7690 9218
0380 1747 2954 4902 6540 7769 9336
0466 1811 2997 4956 6562 7803 9400
0556 1863 3482 5029 6564 7947 9461
0791 2013 3703 5252 6626 8066 9545
0865 2104 3755 5430 7105 8106 9744
0869 2234 3769 5643 7143 8261
1033 2256 3789 5797 7160 8293
1190 2333 3792 5809 7305 8470
1193 2476 3948 5997 7408 8644
1248 2527 3994 6055 7427 8941

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:11/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 219677
2nd Prize Rs.7000/- 07994
3rd Prize Rs.3500/-
00428 04474 06755 11761 14773
38208 47054 61550 64178 88544
4th Prize Rs.200/-
0819 0863 2210 3036 3764 6735 8099
8854 9026 9660
5th Prize Rs.100/-
2611 2768 3647 4905 5196 7922 7993
8844 9684 9857
6th Prize Rs.50/-
0056 1773 3879 5639 6822 8043 9212
0294 1792 4023 5708 6929 8086 9265
0530 2213 4464 5718 6930 8199 9329
0635 2273 4604 5721 6991 8216 9330
0706 2709 4631 5739 7193 8441 9375
0983 2773 4637 5892 7209 8449 9579
1136 2967 4725 6037 7310 8617 9800
1137 3013 4803 6040 7313 8718 9802
1412 3194 4817 6109 7505 8855 9865
1539 3274 5010 6500 7622 8871 9872
1651 3319 5147 6508 7664 8893
1664 3519 5179 6576 7686 9016
1739 3620 5470 6622 7875 9121
1746 3655 5532 6705 7937 9137
1748 3877 5596 6796 8011 9139

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 786452
2nd Prize Rs.7000/- 37448
3rd Prize Rs.3500/-
10508 11330 26141 27423 37447
38755 45522 60824 86777 97513
4th Prize Rs.200/-
0009 1401 1706 1786 2892 3053 5538
5748 5868 9351
5th Prize Rs.100/-
1219 1517 4107 4185 5342 6811 7300
7939 8927 9769
6th Prize Rs.50/-
0101 1871 3017 4873 6462 7957 9282
0154 1932 3184 4906 6706 8192 9289
0748 2179 3234 5139 6722 8235 9408
0862 2213 3282 5154 7084 8236 9415
0889 2215 3552 5248 7121 8329 9471
1085 2396 3607 5488 7164 8456 9525
1105 2425 3622 5559 7167 8604 9623
1131 2433 3993 5612 7170 8817 9673
1170 2469 4073 5798 7319 8852 9742
1185 2584 4164 6162 7367 8900 9949
1230 2690 4261 6215 7396 8903
1394 2755 4418 6231 7455 8997
1564 2785 4558 6233 7492 9083
1635 2846 4788 6256 7656 9173
1834 2959 4830 6377 7754 9183

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:11/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 879760
2nd Prize Rs.7000/- 67283
3rd Prize Rs.3500/-
06597 11903 13239 16108 16853
32037 57423 75976 79855 82724
4th Prize Rs.200/-
1391 1760 1895 3337 4247 5589 7520
7758 7763 7964
5th Prize Rs.100/-
0244 1125 3000 5486 5747 8462 9050
9319 9567 9775
6th Prize Rs.50/-
0112 0953 3286 3989 6110 7556 9327
0142 1243 3357 4041 6131 7572 9450
0159 1324 3358 4220 6245 7712 9478
0277 1504 3388 4334 6587 7798 9538
0313 1543 3477 4404 6651 7819 9551
0409 1779 3493 4652 6676 8083 9614
0583 2576 3524 4667 6689 8255 9719
0632 2605 3584 4698 6754 8262 9900
0635 2640 3589 4733 6894 8391 9913
0650 2771 3631 4781 6940 8445 9935
0722 2929 3684 4798 7062 8514
0779 3040 3690 4976 7127 9121
0894 3104 3771 5573 7133 9128
0935 3117 3787 5957 7386 9160
0945 3242 3842 6070 7482 9264

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 132425
2nd Prize Rs.7000/- 43471
3rd Prize Rs.3500/-
01515 03430 07591 24597 28803
46789 50637 58012 70080 89967
4th Prize Rs.200/-
0142 0659 0843 2200 2727 7202 7467
7582 7758 8474
5th Prize Rs.100/-
1112 3458 3631 4453 5454 6527 6589
7011 8922 9779
6th Prize Rs.50/-
0108 1176 2834 4138 6232 7365 8811
0124 1185 2866 4431 6286 7522 8893
0317 1220 2946 4459 6572 7547 9063
0352 1241 2979 4535 6618 7619 9286
0462 1316 3193 4554 6681 7674 9333
0472 1378 3288 4619 6762 7701 9525
0641 1408 3427 4685 6792 7732 9722
0792 1417 3463 4759 6864 7770 9727
0807 1863 3467 4761 6890 7872 9851
0918 2085 3485 4923 6949 7935 9971
0919 2179 3629 4926 7070 8210
0921 2209 3636 5496 7216 8622
0971 2322 3653 5705 7226 8632
1039 2703 3768 5928 7307 8659
1161 2742 3997 6213 7355 8773

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:11/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 697631
2nd Prize Rs.7000/- 29705
3rd Prize Rs.3500/-
18777 29454 31260 42416 53560
64666 75454 86209 86981 97448
4th Prize Rs.200/-
1014 1404 1956 3683 4630 6597 7330
7936 8193 9647
5th Prize Rs.100/-
2652 3806 4935 5843 6514 7912 8163
8415 8490 9973
6th Prize Rs.50/-
0062 1595 2941 4569 5902 7611 8871
0170 1631 2962 4717 6023 7707 9039
0295 1764 3086 4763 6199 7765 9137
0296 1821 3112 4828 6382 7907 9427
0370 1864 3138 4921 6395 8042 9483
0393 2021 3158 4951 6476 8062 9627
0497 2281 3250 4992 6508 8121 9657
0635 2284 3850 5056 6531 8195 9856
1020 2365 3888 5074 6562 8257 9928
1127 2435 3902 5144 6647 8264 9999
1257 2441 4003 5224 7091 8435
1343 2590 4143 5333 7280 8548
1385 2612 4176 5347 7375 8697
1506 2641 4361 5366 7451 8716
1553 2770 4527 5379 7557 8816

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 863620
2nd Prize Rs.7000/- 96539
3rd Prize Rs.3500/-
17483 28226 28754 39462 41445
52721 63886 74659 85148 85938
4th Prize Rs.200/-
0072 1298 1428 3039 4276 4647 5382
8820 9268 9279
5th Prize Rs.100/-
0105 0375 0608 0616 2247 2327 2455
5194 6901 7179
6th Prize Rs.50/-
0027 1155 2482 4327 6333 7380 8721
0034 1284 2528 4472 6363 7388 8831
0133 1293 2558 4614 6445 7413 8944
0189 1325 2653 4627 6567 7475 8963
0443 1400 2862 4747 6579 7487 8999
0493 1476 3259 5247 6658 7529 9016
0528 1484 3324 5369 6745 7574 9189
0597 1500 3402 5644 6758 7597 9689
0653 1508 3719 5870 6877 7745 9710
0766 1533 3737 6127 7033 7804 9923
0922 1560 3944 6170 7130 7855
0957 1624 4096 6221 7190 7955
0994 1885 4139 6224 7268 8162
1014 2023 4183 6244 7271 8466
1050 2196 4200 6305 7367 8619





## ఏలూరు జిల్లా ఏజెన్సీ, మెట్ట ప్రాంతంతో కృష్ణంరాజుకు అవినాభావ సంబంధం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ, మెట్ట ప్రాంతాలైన జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెంలతో రెబల్‌స్టార్ ఉప్పలపాటి కృష్ణంరాజుకు ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. సినీ పరిశ్రమలో నిలదొక్కుకుంటున్న సమయంలో సొంతంగా కృష్ణంరాజు గోపీకృష్ణ మూవీస్ అనే సంస్థను స్థాపించి ఈ మూవీస్ ద్వారా భక్తకన్నప్ప సినిమా తీయాలని ప్రయత్నించారు. ఆ సమయంలో ఆయన బాల్య మిత్రుడు, చిన్నతనంలో భీమవరం హైస్కూలులోని తన సహచర విద్యార్థి అల్లం శివరామకృష్ణ భక్తకన్నప్ప సినిమాను సహజంగా ఉన్న అటవీ ప్రాంతంలోనే తీయాలని సముచితమైన సలహాను కృష్ణంరాజు స్వీకరించారు. దీంతో 1976లో కృష్ణంరాజు ఏజెన్సీ ప్రాంతం, దట్టమైన అడవులతో నిండియున్న బుట్టాయగూడెంలో ప్రముఖ దర్శకుడు బాపు దర్శకత్వంలో ప్రముఖ సినీనటి వాణీశ్రీ హీరోయిన్‌గా భక్త కన్నప్ప చిత్రాన్ని,బుట్టాయగూడెం అటవీ ప్రాంతంలో రూపకల్పన చేసి, కొండ దేవత లాంటి భారీ సెట్టింగులతో సినిమాను తీశారు. ఈ సినిమాను గోదావరి నదీ మధ్యస్తంగా ఉన్న శ్రీపట్టిసాచల క్షేత్రంలోని వీర భద్రేశ్వరుని దేవాలయం వద్ద కూడా కొంత భాగాన్ని చిత్రీకరించారు. ఈ సినిమా విజయవంతం కావడంతో 1976 నుంచి ఆయన స్వర్గస్తులయ్యేవరకు ఎంతో అనుబంధాన్ని ఏర్పర్చుకున్నారు. బుట్టాయగూడెంలో భక్తకన్నప్పసినిమా తీసే సమయంలో స్వర్గీయ కరాటం చంద్రయ్య, కరాటం కృష్ణమూర్తి సోదరులు కృష్ణంరాజుకు, ఆయన సినిమా బృందానికి అన్ని విధాలుగా సహకరించారు. కరాటం చంద్రయ్య కుమారులైన బాబ్జీ, రాంబాబు, మురళీ, రెడ్డి బాబు, ఉమాలు చేదోడు వాదోడుగా ఉండే వారు. అదే విధంగా సమితి మాజీ ప్రెసిడెంట్‌గా, రాజకీయ నాయకుడిగా ఉన్న కరాటం కృష్ణమూర్తితో పాటు వారి కుమారులు జానకీరామ్, సోమేశ్వరరావులు కృష్ణంరాజును తన ఆత్మీయునిగా 40 రోజులుకు పైగా సినిమా చిత్రీకరణకు ఎంతో సహకరించారు.

**సౌభాగ్య థియేటర్ ప్రారంభం :** జంగారెడ్డిగూడెంలో కరాటం రాంబాబు సోదరులచే నిర్మించిన సౌభాగ్య థియేటర్‌ను 1979 అక్టోబరులో కృష్ణంరాజు ప్రారంభించారు. **సెల్ సౌకర్యం కల్పించారు :** 1998లో కాకినాడ నుంచి, 1999లో నర్సాపురం నుంచి బీజేపీ ఎం.పీ గా గెలుపొందిన కృష్ణంరాజు తన స్వగ్రామమైన మొగల్తూరుకు మంజూరైన సెల్ ఫోన్ టవర్‌ను ఈ ప్రాంత నాయకుల అభ్యర్థన మేరకు జంగారెడ్డిగూ డెంలో ఏర్పాటు చేసి, టెలిఫోన్ సేవలను విస్తృతపరిచారు. **బంగారు లక్ష్మణ్ రాక :** బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బంగారు లక్ష్మణ్‌ను జంగారెడ్డిగూడెం తీసుకొచ్చి బీజేపీ శ్రేణులకు ఆనందం కల్పించారు.

**కేంద్ర మంత్రిగా రహదారులు మంజూరు :** కేంద్ర మంత్రిగా ఎన్నో శాఖలను స్వీకరించిన కృష్ణంరాజు తాను ఎంతో అభిమానించే ఏజెన్సీ, మెట్ట ప్రాంతాల్లో భారత్ నిర్మాణ్ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద జంగారెడ్డిగూడెం నుంచి పంగిడిగూడెం వరకు, బయ్యనగూడెం నుంచి కేతవరం, నర్సన్నపాలెం నుంచి వేదాంతపురం, శ్రీనివాసపురం నుంచి మైసన్నగూడెం తదితర ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడానికి రోడ్లు నిర్మించారు.

**రాజుల కాలనీలో వాటర్ ట్యాంకు :** జంగారెడ్డిగూడెంలోని రాజుల కాలనీలో ప్రప్రథమంగా వాటర్ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. జలపావారిగూడెం, అప్పలరాజుగూడెంలలో కూడా వాటర్ ట్యాంకులను నిర్మించి నీటి సౌకర్యం కల్పించిన రాజకీయ నాయకుడిగా, కేంద్ర మంత్రిగా కృష్ణంరాజు చిరస్థాయిగా పేరొందారు.

**కృష్ణంరాజు మృతికి పలువురు సంతాపం :** కేంద్ర మాజీ మంత్రి, సినీ నటుడు కృష్ణంరాజు ఆకస్మిక మృతికి సినీ నిర్మాత, డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, బీజేపీ నాయకులు ఎంఎస్.రామారావు, కొప్పాక శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాస్ అల్లం చిన్ని, కరాటం జానకీరామ్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు.

## మత్స్యపరిశ్రమ అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం కృషి

### కేంద్రమంత్రి డాక్టర్ మురుగన్

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త:** దేశంలో మత్స్యపరిశ్రమ అభ్యున్నతికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోందని.. అందులో భాగంగానే మత్స్యశాఖకు ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించడంతోపాటు బడ్జెట్‌లో ఆ శాఖకు అధిక నిధులు కేటాయించడం జరుగుతోందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, సమాచారశాఖల సహాయమంత్రి డాక్టర్ మురుగన్ పేర్కొన్నారు. మత్స్యకార సహకార సమితి ఆధ్వర్యంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని విఆర్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫిష్ ఫెస్టివల్‌ను మంత్రి ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఫిష్ వంటకాల స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్యశాఖ అభ్యున్నతికి, మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తోందన్నారు. మత్స్యపరిశ్రమను మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేకశాఖనే ఏర్పాటు చేశారన్న ఆయన గడచిన 8 సంవత్సరాలలో మత్స్యపరిశ్రమ కోసం ఏకంగా రూ. 32 వేల కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో అన్ని రంగాలు కుదేలయిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతి కోసం రూ. 20 వేలకోట్లు ఖర్చుచేసిందన్నారు. ప్రత్యేకించి రూ. 1.20 లక్షల విలువైన డీప్‌సీ వెజల్స్‌ను 60 శాతం సబ్సిడీతో అందిస్తూ మత్స్య ఉత్పత్తుల అభివృద్ధి కోసం పాటుపడుతుందన్నారు. ప్రపంచంలో మత్స్య ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్న కేంద్రమంత్రి గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం 30 శాతం ఎగుమతులు పెరిగాయన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల పాత్ర ఎంతగానో వుందన్న ఆయన ఆంధ్ర మత్స్యకారుల నిబద్ధత, కష్టపడే తత్వం కారణంగా భారతదేశం ఈ లక్ష్యాలను చేరుకుందన్నారు. అందువల్లే ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యరంగ అభివృద్ధికి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలుచేస్తోందన్న డాక్టర్ మురుగన్ ఇందులో భాగంగానే విశాఖపట్నంలో రూ. 100 కోట్లతో ప్రపంచస్థాయి సౌకర్యాలతో ఫిషింగ్‌హార్బర్ నిర్మించడం జరుగుతోందన్నారు.



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి మురుగన్

**ప్రజలలో అవగాహన పెంచాలి:** చేపలు తదితర మత్స్య అనుబంధ రంగాల ఆహారం గురించి ప్రజలలో మరింత అవగాహన కల్పించేందుకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా వుందని కేంద్రమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. నెల్లూరులో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ పేరట మత్స్య అనుబంధ రంగాల ఆహారం పట్ల అవగాహన కల్పిచేందుకు చొరవ తీసుకున్న మత్స్య సహకారసమితి సభ్యులను డాక్టర్ మురుగన్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తెలుగుభాషలో ముద్రించిన ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం వివరాలను తెలిపే పుస్తకాలు, పోస్టర్లను కేంద్రమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, మత్స్యశాఖ జాయింట్ డైరక్టర్ నాగేశ్వరరావు, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, మత్స్యకార సంక్షేమసమితి రాష్ట్ర అధ్యక్షులు కోలంగారి పోలయ్య, నెల్లూరుజిల్లా అధ్యక్షులు సామంజి మురళి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్రరెడ్డి, అధికసంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## తెలుగులో తొలితరం అభ్యుదయ, విప్లవ చిత్రాల కథనాయకుడు కృష్ణంరాజు

**విజయకుమార్ ఘంటా/విజయవాడ**

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రెబెల్‌స్టార్‌గా తాను ఆయా చలనచిత్రాల్లో నటించిన పాత్రల ద్వారా గుర్తింపు పొందిన విలక్షణ నటుడు ఉప్పలపాటి కృష్ణంరాజు. నటుడిగా ఆయన మాస్, క్లాసిక్ చిత్రాల్లో నటించి మెప్పించారు. ఒకరకంగా ఆయన తెలుగు చలనచిత్రరంగంలో అభ్యుదయ, విప్లవ చిత్రాల ద్వారా మంచి గుర్తింపు పొందిన కథానాయకుడు కృష్ణంరాజు, కథనాయకునిగా జీవితాన్ని ఆరంభించి ప్రతినాయకుని, పాత్రోచిత నటునిగా గుర్తింపును పొందిన కృష్ణంరాజుకు తన ఆహార్యం నటనే గుర్తింపు తెచ్చాయి. వాటిలో ఆయనను నటుడిగా నిలద్రొక్కునేందుకు అవకాశం కల్పించిన పా త్రలన్ని అభ్యుదయ, విప్ల ్లవ చిత్రాల్లోనివే!. ఈ రకమైన చిత్రాలకు, నటులకు గుర్తింపు ప్రజల్లో బలీయంగా వస్తుందనే నమ్మకాన్ని కలిగించిన నటుడు ఆయన. హిందీలో నరీ ్గస్, సునీల్‌దత్ నటించిన మదర్ ఇండియాను తెలుగులో జమున కథానాయకా రీమేక్ చేసారు. హిందీలో సునీల్‌దత్ చేసిన పాత్ర ఎవ్వరు చేస్తారనే ప్రశ్న తలెత్తినప్పుడు ఆ క్యారెక్టర్ కృష్ణంరాజుకు అవకాశం దక్కింది, 70వ దశక ంలో ఆర్థికంగా విజయం సాధించిన చిత్రంలో జమున చిన్నకుమారుడు నటించిన కృష్ణంరాజు అద్భు తమైన నటనను ఆవిష్కరించారు. తమ కుటుం బాన్ని చిద్రం చేసిన ప్రతినాయక వ్యవస్థపై తెగబ డిన పాత్రలో కృష్ణంరాజు జీవించారు. ఈ పాత్రలో ఈతను ఏమిటీ అని ముక్కున వేలేసుకున్న సినిమా విశ్లేషకులు కృష్ణంరాజు ఆయన నట విశ్వరూపాన్ని చూసి అవ్వాక్కయిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పాత్రతో కృష్ణంరాజు అభ్యుదయ. విప్లవ చిత్రాలవైపు యువత దృష్టిని మళ్ళించింది. మహ ్మద్‌బీన్ తుగ్లక్ చిత్రంలోను కృష్ణంరాజు సమకాలీన వ్యవస్థలో మార్పు కోసం తాపత్రాయం పడిన అభ్యుదయ యువకునిగా ఆయన ఈ చిత్రంలో నటించారు. వ్యవస్థలో మార్పు కోసం తన సహచర మి త్రుడిని తుగ్లక్‌గా జనం మధ్యకు తీసుకుని వచ్చిన పాత్రలో కృష్ణంరాజు అద్భుతంగా నటిస్తారు. అధికార దాహంతో తన మిత్రుడు మారిన సందర్భంలో ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చే క్రమంలో మరణించే యువకుని పాత్రలో కృష్ణంరాజు కనబర్చిన నటన ఆ తరువాత అభ్యుదయ, విప్లవ చిత్రాల్లో నటించిన నటులుకు ఆదర్శంగా నిలిచింది. ఈ చిత్రానికి మాటలు అందించడంలో కీలక సహకరించిన దాసరి నారాయణరావు ఆ తరువాత, తరువాత అనేక చిత్రాల్లో కృష్ణంరాజు రేబల్‌స్టార్ ఇమేజ్‌ను తీసుకుని వచ్చింది. గణేష్‌పాత్రో రచించిన రేడియోలో మంచి గుర్తింపు పొందిన పావలా, మరో నాటకాలను కలిపి "ం నాకు స్వాతం త్ర్యవచ్చింది" అనే చిత్రాన్ని నిర్మించారు. ఇందులోనే కృష్ణంరాజు తన వీరోచిత నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. అంతకు ముందు సంవత్సరాల్లో వచ్చిన మేము మనుషలమే అనే సినిమాలో ఆయన కనబర్చిన నటన మరువలేనిది. ఈ తరహా అనేక చిత్రాల్లో కృష్ణంరాజు నటించారు. ఆయన ఆయా పాత్రలో ఒదిగి పోయేవారు. ఆయన ఆయా పాత్రలకు చెప్పిన డైలాగులు ప్రేక్షకులచేత చప్పట్లు కొట్టించేవి. 1977 ప్రాంతంలో హీరో కృష్ణ నిర్మించిన కురుక్షే త్రం, విశ్వనటసార్వభౌము దాన వీర శూర కర్ణ" చిత్రాల నడుమ మంచి పోటీ వాతావరణం నెలకుంది. ఆసందర్భంలో కురుక్షేత్రంలో కర్ణునిగా నటించిన కృష్ణంరాజు వహ్వా అనే రీతిలో నటించారు. ఆయన నటనకు ఎన్టీఆర్ స్వయంగా మంత్రముగ్ధుడయ్యారంటారు. త్రిశూలం చిత్రంలోను కృష్ణంరాజు సామాజిక చైతన్యం కలిగించే పాత్రలో ఆయన మెప్పిస్తారు. ఆయన చిరంజీవిలోని నటప్రతిభకు ఆవిష్కరించే అవకాశాన్ని కల్పిస్తూ అభ్యుదయ చిత్రంగా మనవూరి పాండవులు నిర్మించారు. ఈ చిత్రంలో భారతంలో శ్రీకృష్ణుని పాత్రకు సింబాలిక్‌గా ఉండే క్యారెక్టర్‌లో నటించిన పాత్రలో కృష్ణంరాజు రాణించారు. భక్త కన్నప్ప చిత్రంలో తొలుత నాస్తికునిగా, ఆ తరువాత శివభక్తునిగా ఆయన అద్భుత నటనను ప్రదర్శించారు. శివైక్యమయ్యే ఘట్టంలో తన కళ్ళను శివయ్యకు అమర్చే క్రమం లో కృష్ణంరాజులోని మహానటుడు కన్పిస్తాడు. ప్రేక్షకుల చేత ఆయన ఈ ఘట్టంలో కంటతడి పెట్టిస్తారు. విశ్వనాథనాయకుడు చిత్రంలో ఆయన శ్రీకృష్ణదేవ రాయలు పాత్రలో నటించి ఆలరిం చారు. ఆయన ఆహార్యం పలువురి ప్రశంసలం దుకుంది. సాత్వికమై నటనలోను కృష్ణంరాజు ప్రత్యేక ముద్ర ఉంది. ఎవ్వడే సుబ్రహ్మణ్యం చిత్రంలో ఆయన పాత్ర నిడివి కొద్దిసేపు అయినప్పటికి అద్భుతంగా నటించారు. తాండ్రపాపారాయుడు పాత్రలో కృష్ణంరాజు నటించిన తీరు విమర్శకుల చేత అభినందనలు అందిపుచ్చుకుంది. కృష్ణవేణి, అమరదీపం చిత్రాలు ఆయన అపూర్వనటన నిలువటద్దం పట్టాయి. గువ్వల జంట, కొండవీటి నాగులు చిత్రాల్లోను కృష్ణంరాజు నటన చిరస్థాయిగా నిలిచిపోతుంది, దాసరి నారాయణరావు. కృష్ణంరాజుల కాంబినేషన్‌లో వచ్చిన చిత్రాల్లో అత్యధిక భాగంలో అభ్యుదయ తరహా భావజాలంతో కూడిన కథానాయకుని పాత్రల్లోనే ఆయన నటించారు. ఎన్నో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్న కృష్ణంరాజు తొలుత వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమ అభిమానిగా ఉన్నప్పటికి కాంగ్రెస్ వైపు ఆకర్షితులయ్యారు. నర్సాపురం నుంచి ఆ పార్టీ తరుపున ఎంపీగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.




తరువాత దశలో భారతీయ జనతాపార్టీలో చేరి ఎంపి అయ్యారు. వాజ్‌పాయ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేసారు. తరువాత పరిణామాల్లో 2009 నాటికి చిరంజీవిపై అభిమానంతో ఆయన వ్యవస్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ తరువాత ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తరువాత ప్రజారాజ్యం పార్టీని విడిచి పెట్టి బయటకు వచ్చారు. రాజకీయంగా గుర్తింపునిచ్చిన భారతీయ జనతాపార్టీకి మద్దతుగా నిలిచారు. అయితే రాజకీయాల్లో అంత క్రియాశీలకంగా పాల్గొనలేదు, మగ పిల్లలులేని కృష్ణంరాజు తన తమ్ముడి కుమారుడు ప్రభాస్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తన నటవారసునిగా గుర్తింపు పొందడాన్ని చూసి మురిసిపోయారు.

## 30 ఐఐటీ సీట్లను సాధించిన ఎస్సీ గురుకుల విద్యార్థులు: మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం సెప్టెంబరు 11, ప్రభాతవార్త:** జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి 30 ఐఐటీ సీట్లను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. రాష్ట్రంలో చిన్న టేకూరు, ఈడ్పుగల్లు, అడవి తక్కెళ్ళపాడులో ఉన్న మూడు జేఈఈ శిక్షణా కేంద్రాలు నుంచి మొత్తం 72 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షలు రాయగా వారిలో 37 మంది అర్హత సాధించారని ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జేఈఈ అడ్వాన్స్ పరీక్షలలో అర్హత సాధించినవారిలో చిన్నటేకూరు కేంద్రం నుంచి 15మంది, అడవి తక్కెళ్లపాడు నుంచి 10 మంది, ఈడ్పుగల్లు నుంచి 5మంది ఐఐటీ సీట్లను సాధించారని చెప్పారు. మిగిలిన విద్యార్థులకు కూడా వారు జేఈఈ అడ్వాన్స్ పరీక్షలలో సాధించిన మార్కుల ప్రకారంగా ఎన్ఐటీతో సహా ఇతర కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలలో సీట్లు వస్తాయని వివరించారు. ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా నాగార్జున అభినందించారు.



## రష్యా ఆధీనంలోని ప్రాంతాలపై పట్టుసాధిస్తున్న ఉక్రెయిన్

### కీవ్ సమీపంలోని ఇజియం బేస్‌ను ఖాళీచేసిన రష్యాదళాలు



**క్యీవ్, సెప్టెంబరు 11:** ఉక్రెయిన్‌దళాలు ముందుక దూసుకురావడంతో మాస్కో ఇపుడు ఉక్రెయిన్‌లోని ఈశాన్యప్రాంతంలో తన స్థావరాలను నిలిపివేసింది. ఖర్కివ్ ప్రావిన్స్‌లోని లిజియమ్ ప్రాంతంలో మాస్కో ఘోరంగా ఓటమి చెందింది. మార్చినెలలో రాజధాని క్యీవ్‌నగరంవైపునకు దూసుకువచ్చిన దళాలకు క్యీవ్ సమీపంలోనే ఇజియమ్ ప్రాంతంలో గట్టిషాక్ తగిలింది. ఆరునెలలపాటు కొనసాగుతున్న ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు ఇదొక కీలక విజయమనే చెప్పాలి. వేలాదిమంది రష్యా సైనికులు అక్కడినుంచి తరలిపోతుండటమే కాకుండా అక్కడ నిల్వచేసిన ఆయుధసామగ్రిని కూడా తమవైపునకు తరలించారు. రష్యా శక్తులు లిజియమ్‌ను తమ రవాణా బేస్‌గా వినియోగిస్తున్నాయి. ఉత్తరంవైపునుంచి, సమీపంలోని డాన్‌బాస్ ప్రాంతంనుంచి వస్తున్న దాడులకు అనుగునంగా ఈ ఆయుధసామగ్రి బేస్‌గా లిజియమ్‌ను ఎంపికచేసుకున్నారు. రష్యా ప్రభుత్వ అధీనంలోని టాస్ వార్తా సంస్థ ఇందుకు సంబంధించి వివరాలు ప్రస్తావిస్తూ రష్యా రక్షణమంత్రిత్వశాఖ ఈప్రాంతంనుంచి తమ దళాలను వచ్చేయాలని ఆదేశించిందని, పొరుగుననే ఉన్న డోనెట్స్క్‌లో ఉండాలని సూచించినట్లు వెల్లడించింది. ఖర్కివ్‌లోని రష్యా అధిపతి అక్కడి నివాసితులను ఖాళీచేయాలని, రష్యాకువెళ్లిపోయి ప్రాణాలు కాపాడుకోవాలని కూడా హుకుం జారీచేసారు. రష్యా అధీనంలోని ప్రాంతంనుంచి ప్రజలు కార్లలో తరలి పోతుండటంతో ట్రాఫిక్‌జామ్ కూడా ఏర్పడినట్లు అక్కడి దృశ్యాలు కళ్లకు కట్టినట్లు తెలిపాయి. ప్రతిదాడుల ద్వారా ఉక్రెయిన్ సాయుధ దళాలు సుమారు రెండువేల చదరపు కిలోమీటర్ల స్థలాన్ని రష్యా అధీనంనుంచి విముక్తి చేసినట్లు ప్రకటించాయి. ఇజియమ్‌ను తాము మళ్లీ అధీనంలోకి తీసుకున్నామని ఉక్రెయిన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ మాట్లాడుతూ దళాలు ఇప్పటికే ఉక్రెయిన్‌సరిహద్దును వీడి వెళుతున్నట్లు ఫోటోలను విడుదలచేసారు. ఉత్తరంవైపు దూరంగా ఉన్న కుపియాన్స్క్ నగరాన్ని ఉక్రెయిన్‌దళాలు మళ్లీ స్వాధీనంచేసుకోవడంతో రష్యాదళాలు వెనకడుగు వేయక తప్పడంలేదు. రష్యాదళాలకు సరఫరాను కట్టడిచేయడంలో విజయవంతం కావడంతో క్రమేపీ ఈ నగరాన్ని స్వాధీనం చేసుకుని తన దేశ పతాకాన్ని ఎగురవేసింది. అలాగే తూర్పువైపు ఉన్న ప్రాంతాల్లోకూడా రష్యా దళాలు ప్రతిఘటనను ఎదుర్కొంటున్నాయి. దేశంలోని విభిన్న ప్రాంతాల్లో తమ దళాలు మరింత దూకుడుగా ముందుకుపోతున్నాయని అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు.

## 104 హెల్త్‌కేర్ సర్వీసుల కోసం

### కొత్తగా 432 వాహనాలు కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందిస్తోన్న 104 హెల్త్‌కేర్‌సేవలు మరింత విస్తృతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 104 వాహనాలను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకొంది. కొత్త వాహనాలతో పాటు అందులో




అవసరమైన పరికరాలు, ఎక్విప్‌మెంట్ కూడా ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు కొత్త వాహనాలు కొనుగోలు, ఎక్విప్‌మెంట్ సమకూర్చేందుకు రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎంఎస్ఐడిసి) టెండర్లను పిలిచింది. నెలాఖరు నాటికి టెండరు పూర్తి కానుంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5072, మృతులు 7

### దేశంలో మొత్తం బాధితులు 4,44,92,779

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5072కేసులు నమోదయ్యాయి. 7మంది మరణించారు. ఇప్పటి వరకు దేశంలో కరోనాబారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,92,779కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,19,264మంది కోలుకోగా 45,365మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,150కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,10,131కి చేరగా, 79,55,268మంది వరకు కోలుకున్నారు. 1,48,285మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,69,332కి చేరింది. అందులో 66,88,107మంది కోలుకున్నారు. 70,904 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,58,178కి చేరింది. అందులో 40,13,541 మంది కోలుకున్నారు. 40,258మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,73,236కి చేరింది. అందులో 35,30,302 మంది కోలుకున్నారు. 38,038 మంది మరణించారు.

## వెయ్యిబస్సుల కొనుగోలుపై సిబిఐ విచారణకు ఆదేశం

### ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐకి పంపించిన సిఎస్ నివేదిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఎక్సైజ్‌పాలసీలోని లోపాలు అవినీతి జరిగిందని దర్యాప్తు ప్రారంభించిన సిబిఐకి మరో కేసును లెఫ్టినెంట్ గవర్నర్ అప్పగించారు. కొత్తగా వెయ్యి బస్సులకొనుగోలులో అవకతవకలు, అవినీతిజరిగిందన్న అభియోగాలను పరిశీలించి దర్యాప్తుచేసి నివేదిక ఇవ్వాలని లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా సిబిఐకి లేఖరాయడంతో ఇపుడు ఆప్‌ప్రభుత్వం మరో కేసును ఎదుర్కొంటున్నది. ఢిల్లీ రవాణాశాఖ వెయ్యికిపైగా లోఫ్లోర్ బస్సులు కొనుగోలు చేసింది. ఈ దర్యాప్తులు కేవలం రాజకీయంగా ప్రేరేపితం అయినవేనని లెఫ్టినెంట్ గవర్నర్ ముందు తనపై వచ్చిన అవినీతి పక్షపాత ఫిర్యాదులను ప్రక్షాళనచేసుకోవాలంటూ ఆమ్ ఆద్మీపార్టీ ఎదురుదాడికి దిగింది. అయితే సక్సేనా మాత్రం వెయ్యిబస్సుల కొనుగోలుపై దర్యాప్తుచేయాలని సిబిఐకి సిఫారసుచేసారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ సిఫారసుతో ఈకేసును సిబిఐకి అప్పగిస్తున్నట్లు తేలింది. ఈ ఏడాదిజూన్‌లోనే లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదులువెళ్లాయి. ఢిల్లీ రవాణా మంత్రిని కొనుగోలు కమిటీకి చైర్మన్‌గా నియమించడంలోనే అవకతవకలు జరిగాయని, బస్సుల టెండర్లు, కొనుగోలుకు సంబంధించిన కమిటీలో రవాణామంత్రిని నియమించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఢిల్లీలో ఇంటిగ్రేటెడ్ మల్టీమోడల్ ట్రాన్సిట్ సిస్టమ్(డిఐఎంటిఎస్)ను అమలుచేయడంద్వారా బస్సుల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చినట్లు తేలింది. లెఫ్టినెంట్ గవర్నర్ తనవద్దకు వచ్చిన ఈ ఫిర్యాదును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జులైలోనే పంపించారు. ఆ తర్వాత సిఎస్‌నుంచి ఆగస్టులో నివేదికవ వెళ్లింది. తన నివేదికలో ప్రధాన కార్యదర్శి కొన్ని లోపాలను గుర్తించారు. టెండర్‌ప్రక్రియలోనే లోపాలున్నాయని వెల్లడించారు. సివిసి నిబంధనలు, మార్గదర్శకాలను ఉల్లంఘించారని, సహజసిద్ధమైన ఆర్థికనిబంధనలు కూడా పాటించలేదని తెలిపారు. డిఐఎంటిఎస్ ఇందుకోసం ఒక కన్సల్టెంట్‌ను నియమించిందని, మొత్తం టెండరు ప్రక్రియలో లోపాలన్నింటినీ దాచిపెట్టారని సిఎస్ తన నివేదికలో వివరించారు. ఈ నివేదిక ఆధారంగా లెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐకి బదలీచేసి దర్యాప్తుచేయాలనికోరారు. ఇప్పటికే సిబిఐ ఈప్రక్రియపై ప్రాథమిక దర్యాప్తును పూర్తిచేసింది. అంతేకాకుండా ఎల్జీ సక్సేనా ఇప్పటికే దర్యాప్తు చేస్తున్న కేసుకు జతచేసి ఈకేసును కూడా దర్యాప్తుచేయాలని కోరారు. టెండర్లు రద్దుచేసామని, బస్సులను ఎప్పుడూ కొనుగోలుచేయలేదని ఆప్ వివరించింది.

# ఆసియాకప్ విజేత శ్రీలంక

## 23 పరుగుల తేడాతో పాక్‌జట్టు ఓటమి




**దుబాయి:** ప్రతిష్టాత్మకంగాజరిగిన శ్రీలంక పాకిస్థాన్ జట్లమధ్య జరిగిన ఫైనల్‌పోరులో చివరకు శ్రీలంక గెలిచింది. శ్రీలంక జట్టుకు మంచి అనుభవం కలిగిన జట్టుగా పేరుతెచ్చుకున్న పాకిస్థాన్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన శ్రీలంకనిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 170 పరుగులుచేసి పాక్‌జట్టుకు 171 పరుగుల లక్ష్యం విధించింది. అటు బ్యాటింగ్‌లోను, బౌలింగ్‌లోను కూడా శ్రీలంకను ఎంతమాత్రం కట్టడిచేయలేక పోయింది. పైగా శ్రీలంక అటు బౌలింగ్‌లోను, ఇటు బ్యాటింగ్‌లోను కూడా మంచి ప్రతిభనుచూపించి పాక్ బ్యాటర్లను కట్టడిచేయడంలో మంచి ఫలితం సాధించింది. చివరకు 23 పరుగుల తేడాతో శ్రీలంక గెలిచి ఆరోసారి ఆసియాకప్‌ను చేజిక్కించుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో చివరకు ఆసియాకప్‌ను గెలచుకుంది. 1984నుంచి ఆసియా కప్ జరుగుతుంటే చివరిగా 2014లో శ్రీలంక టైటిల్ గెలిచింది.

శ్రీలంక టీమ్‌లో భానుక రాజపక్సే 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 45 బంతుల్లో ఆరుఫోర్లు, మూడు సిక్స్‌లతో అర్ధసెంచరీచేసి ఆరు వికెట్ల నష్టానికి 170 పరుగులుచేసింది. పాకిస్థాన్ బౌలర్లలో హ్యారిస్ రవూఫ్ మూడు వికెట్లు తీయగా నసీమ్‌షా, షదాబ్‌ఖాన్ ఇఫ్తికర్ అహ్మద్‌లు తలోవికెట్‌తీసారు. టాస్‌గెలిచిన పాకిస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు నిశాంక, కుశాల్‌మెండిస్‌లు ప్రారంభించారు. తర్వాత వచ్చిన దనుష్కగుణతిలక, కెప్టెన్ దసున్ షనక కేవలం ఒకటి రెండుపరుగులతోనే వెనక్కివెళ్లారు. పాక్ బౌలర్లు వీరిని ఒక ఆటాడుకున్నారనే చెప్పాలి. ఈదశలోక్రీజులోనిలిచిన రాజపక్సె ధనంజయ డిసిల్వా(28), వనిందు హసరంగ(36)తో కలిసి శ్రీలంకకు మంచి స్కోరును అందించారు. భానుకరాజపక్సె చివరిలో ఇచ్చిన రెండు సులువైన క్యాచ్‌ల్ని పాక్ జట్టులో షాదాబ్‌ఖాన్ జారవిడిచాడు. దీనితో చివరి ఓవర్‌లో ఒక ఫోర్, సిక్స్ బాదిన రాజపక్సె 15 పరుగులు రాబట్టాడు. హసరంగాతోకలిసి 36 బంతుల్లోనే 58 పరుగులు భాగస్వామ్యం తెచ్చిన రాజపక్సె చివరిలో కరుణరత్నెతో కలిసి 31 బంతుల్లోనే 51పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఛేదనకు దిగిన పాకిస్థాన్ జట్టులో మహ్మద్‌రిజ్వాన్ 49 బంతుల్లో 55పరుగులుచేసాడు. నాలుగు ఫోర్లు, ఒకసిక్స్‌తోసహా మంచి స్కోరుచేసాడు.

ఇఫ్తికర్ అహ్మద్ 32 పరుగులుచేసి పాక్‌టీమ్‌లో వీరుమాత్రమే చెప్పుకోదగిన స్కోరుచేసారు. కెప్టెన్ బాబర్ ఆజమ్ ఐదు పరుగులతో పేలవఫామ్‌ని కొనసాగించగా ఫకార్‌జమాన్, మహ్మద్‌నవాజ్(6), ఖుష్‌దిల్‌షా(2), షాదాబ్‌ఖాన్ ఎనిమిదిపరుగులతో తేలిపోయారు. ఇక ఫకార్‌జమాన్, ఆసిక్‌ఫ్అలీ అయితే పరుగులులేకుండానే పెవిలియన్‌కు చేరారు. 17వ ఓవర్‌లోనే పాకిస్థాన్ ఓటమి ఖరారయయింది. చివరిలో హ్యారిస్ రవూఫ్ 13, నసీమ్‌షా నాలుగు పరుగులుచేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. లంకబౌలర్లలో మదుషాన్ నాలుగు వికెట్లు తీయగా వనిందు హసరంగ మూడు, కరుణరత్నె రెండు, థీక్షణ ఒక వికెట్ తీసారు. పాకిస్థాన్ ఆఖరి ఓవర్‌లో చివరి బంతికి ఆలౌట్ అయింది. ఆసియాకప్ టైటిల్ విజేతగా భారత్ ఏడుసార్లు గెలిస్తే శ్రీలంక ఆరుసార్లుగెలిచింది. రెండు సార్లు పాకిస్థాన్ కప్పును గెలిచింది.



## షాంఘై సహకార సంస్థ సదస్సుకు ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 15,16 తేదీల్లో ఉజ్బెకిస్తాన్‌లోజరిగే షాంఘై సహకారసంస్థ సమావేశాల్లో పాల్గొనేందుకువెళుతున్నారు. గడచిన రెండుదశాబ్దాల్లో ఎస్‌సిఒ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, నిర్ణయాలు అమలు ప్రగతిని పరిశీలించినతర్వాతఅంతర్జాతీ యంగా అందుకునే పరస్పరసహకారంపై కూడా చర్చలు జరుపుతారని తేలింది. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయేవ్ ఆహ్వానంమేరకు ఉజ్బెకిస్తాన్ రాజధాని సామర్ కండ్‌లోజరిగే ఎస్‌సిఒ సమావేశాలకు హాజరవు తున్నట్లు భారత విదేశాంగశాఖప్రకటించింది. సదస్సులో ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రాధా న్యతకలిగిన అంశాలన్నింటిపైనా చర్చలు జరు పుతారు. ఈసదస్సుతోపాటే ప్రధానిమోడీ ద్వైపాక్షిక సమావేశాలుకూడా నిర్వహిస్తారని తేలింది.

## పాక్‌కు అమెరికా సాయంపై భారత్ నిరసన

**వాషింగ్టన్, సెప్టెంబరు 11:** పాకిస్థాన్‌కు సైనిక సాయం అందించాలన్న అమెరికా నిర్ణయంపై భారత్ తీవ్రనిరసన వ్యక్తంచేసింది. ఈమేరకు ఆదేశ విదేశాంగశాఖప్రతినిధుల్లో ఒకరైన డొనాల్డ్ ల్యాకు తమ అభ్యంతరాలను తెలియజేసింది. ప్రస్తుతపరిస్థితుల్లో పాకిస్తాన్‌కు సైనికసాయం చేయడంపై ఆందోళన వ్యక్తంచేసింది. ల్యాసహా మరికొందరు ఉన్నతాధికారులతో భారత్ అమెరికా మధ్యఈనెల 7,8తేదీల్లో టూప్లస్‌టూ ఉన్నతస్థాయి సమావేశంజరిగింది. ఆ మరుసటి రోజే పాక్‌కు అగ్రరాజ్యం సాయం అందించాలని నిర్ణయించడం గమనార్హం. ఉగ్రవాదంపై ప్రస్తుత భావిపోరులో అమెరికా, నాటోదళాలతో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్‌కు ఈ సాయం ఉపకరిస్తుందని తెలిపింది.

### జమ్ముకాశ్మీర్‌ప్రత్యేక హోదా

# పునరుద్ధరణ అసాధ్యం

### భారీ ర్యాలీలో సీనియర్‌నేత గులాంనబీ ఆజాద్



**శ్రీనగర్, సెప్టెంబరు 11:** కాంగ్రెస్ మాజీ సీనియర్ నాయకుడు జమ్ముకాశ్మీర్‌మాజీ ముఖ్యమంత్రి గులామ్‌నబీ ఆజాద్ మాట్లాడుతూ కాశ్మీర్‌కు కోల్పోయిన ప్రత్యేక హోదా మళ్లీ రావడం కష్టమేనని పేర్కొన్నారు. 370వ అధికరణంప్రకారం జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని మంజూరుచేసారని, మూడేళ్లక్రితమే బిజెపి ఈ అధికరణాన్ని రద్దుచేసిందని, మళ్లీ పునరుద్ధరించడం కష్టమేనని ఆజాద్ వెల్లడించారు. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లాలో ఆజాద్ ఒకరాలీలో మాట్లాడుతూప్రాంతీయ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, 370వ అధికరణం పునరుద్ధరింపచేస్తామని భీరాలు పోతున్నాయని వాస్తవానికి అది సాధ్యం కాదని తెగేసి చెప్పారు. గులామ్‌నబీ ఆజాద్‌గా తాను ఎవ్వరినీ తప్పుదోవ పట్టించబోనని, ఓట్లకోసం ప్రజలనను మభ్యపెట్టలేనని, మోసంచేయలేనని అన్నారు. అమలుకాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను మోసం చేయడం తనకు రాదని, 370వ అధికరణం పునరుద్ధరణ అనేది సాధ్యం కానిపని అని ఆయన అన్నారు. అదిజరగాలంటే పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుందని ఆజాద్ తన ఉద్వేగభరిత ప్రసంగంలో చెప్పారు. ప్రతి ఎన్నికలోను కాంగ్రెస్‌పార్టీ మరింత దిగజారుతోందని, 370వ అధికరణం పునరుద్ధరించేందుకు అవసరమైన మెజార్టీసాధించేందుకు భారత్‌లో ఏ ఒక్కపార్టీకి సాధ్యం కాదని, ఎందుకంటే పార్లమెంటులో మెజార్టీలేదన్నారు. జమ్ములో తాను సొంతపార్టీని ప్రారంబిస్తున్నానని, వచ్చే పదిరోజుల్లో తాను ప్రారంభించే పార్టీతోనే అబద్ధాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభిస్తామన్నారు. ప్రజలను మోసం చేసే రాజకీయాల కారణంగానే కాశ్మీర్‌లో లక్షమంది చనిపోయారని, ఐదులక్షలమంది చిన్నారులు అనాథలుగా మారిపోయారని భారీ విధ్వంసం చోటుచేసుకుందని ఆజాద్ పేర్కొన్నారు. జమ్ములోని కొన్ని పార్టీలు ప్రజలను రెచ్చగొడుతున్నాయని, ఫలితంగా వారుచనిపోతున్నారని, ఆజాద్ బతికున్నంతకాలం ఆపనులకు పూనుకోబోనని గులాం నబీ స్పష్టంచేసారు. జమ్ము కాశ్మీర్‌కు రాష్ట్రహోదా తీసుకురావడంతోపాటు, నిరుద్యోగులకు ఉపాధి, జమ్ముకాశ్మీర్ నివాసితులకే ఇక్కడి భూమినీరు అనిసాధించేంతవరకూ పోరాటం చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రహోదా వచ్చినవెంటనే ప్రభుత్వం ఉపాధి, భూములకోసం చట్టాలు రూపొందిస్తుందని, ఈ రెండుఅంశాలు పార్లమెంటు ఆమోదం అవసరం లేదని అన్నారు. ప్రస్తుత కేంద్రపాలితప్రాంతంలో మానవహక్కుల పరిరక్షణ, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. తన హయాంలో బోగస్ ఎన్‌కౌంటర్లను ఏవిధంగా కట్టడిచేసిందీ, నిందితులయిన పోలీస్ అధికారులను ఎలా శిక్షించిందీకూడా తన ర్యాలీలో వివరించారు.

## ఎడిన్‌బరోకు తరలిన ఎలిజబెత్‌రాణి పార్థివదేహం

**లండన్, సెప్టెంబరు 11:** బ్రిటన్‌రాణి ఎలిజబెత్2 పార్థివదేహాన్ని స్కాటిష్‌హైలాండ్స్‌లోని ఆమె నివాసం నుంచి ఎడిన్‌బరోకు తరలించారు. ఆరుగంటలపాటు ప్రయాణించిన ఈ పార్థివదేహం ఉంచిన శవపేటికను ప్రత్యేక వాహనంలో ఉంచి ఎడిన్‌బరోకు తరలించారు. రోడ్లకిరువైపులా జనంగుంపులుగుంపులుగాచేరి చివరిసారి గౌరవ వందనంచేసారు. ఈనెల 19వ తేదీ ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. బల్మోరల్‌కోటలోని బాల్‌రూమ్‌లో ఉన్న ఎలిజబెత్‌రాణి పార్థివదేహాన్ని స్కాట్‌లాండ్ రాయల్‌ప్రమాణాలను అనుసరించి అలంకరించారు. అంతేకాకుండాపుష్పగుచ్ఛాలను శవపేటికపై ఉంచి ఆరుగురుని అక్కడ భద్రతకోసం ఉంచారు. ఆ తర్వాత బల్మోరల్ క్యాజిల్‌నుంచి స్కాటిష్ రాజధానికి తరలింది. అనంతరం ఎడిన్‌బరోకు ఆరుగంటలపాటుప్రయాణించి చేరుకుంది. లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ అబ్బే వద్దనే ఆమె భర్త ఫిలిప్ సమాధి పక్కనే ఆమె అంత్యక్రియలునిర్వహిస్తారు. 19వ తేదీ బ్రిటన్‌లో ప్రభుత్వశెలవుదినంగా ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కూడా ఆమె అంత్యక్రియలకు హాజరుకానున్నట్లు ప్రకటించారు. అయితే ప్రపంచదేశాలనుంచి విశిష్టప్రముఖులుహాజరవుతున్నా వారిపేర్లనుమాత్రం గోప్యంగానే ఉంచారు. అంత్యక్రియలకు ముందు ఆమె పార్థివదేహాన్ని లండన్‌లో కొంతప్రదర్శనగా నిర్వహిస్తారు. బకింగ్‌హామ్ ప్యాలెస్ నుంచి వెస్ట్‌మినిష్టర్‌హాల్‌వరకూ వెళుతుంది. అక్కడ నాలుగురోజులపాటు ప్రభుత్వ లాంఛనాలతో భద్రపరుస్తారు.

# పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ బిజినెస్ రూ.94వేల కోట్లు

**ముంబై, సెప్టెంబరు 11:** దేశవ్యాప్తంగా ఇ-కామర్స్ కంపెనీల జోరు కొనసాగుతోంది. దీపావళితో ముగిసే నెల రోజుల పండుగల సీజన్లో ఆన్‌లైన్ వేదికగా రూ.94 వేల కోట్ల వ్యాపారం జరిగే



అవకాశం ఉందని రెడ్‌సీర్ అంచనా వేస్తోంది. గతేడాది సీజన్‌తో పోలిస్తే ఇది 28శాతం అధికమని వెల్లడించింది. పెరిగిన వినియోగదార్ల సంఖ్యకు అనుగుణంగా అమ్మకాలు అధికంగా ఉంటాయని రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ అసోసియేట్ పార్ట్‌నర్ సంజయ్ కొఠారీ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ పండుగల సీజన్‌లో ఆన్‌లైన్ షాపర్స్ రెండింతలు కానున్నారని వివరించారు. ఫెస్టివ్ సేల్స్ పట్ల అవగాహన, విస్తృతి పెరగడం, కస్టమర్ల లక్ష్యంగా ఎంపికలు, ఉత్పత్తుల శ్రేణి విరివిగా అందుబాటు ధరలో ఉండడం ఇందుకు కారణమన్నారు. 2021లో ఆన్‌లైన్ సేల్స్ రూ.4,14,232 కోట్లు నమోదైంది. ప్రస్తుత సంవత్సరం ఇది 30శాతం అధికమై రూ.5,41,688 కోట్లకు చేరనుందని రెడ్‌సీర్ అంచనా వేస్తోంది. ఆన్‌లైన్ కస్టమర్ల సంఖ్య 2018తో పోలిస్తే ఈ యేడాది నాలుగింతల వృద్ధి నమోదు కానుందని రెడ్‌సీర్ తెలిపింది. డిజిటల్ వైపు కస్టమర్లు బాటపట్టడం, ద్వితీయ శ్రేణి నగరాల్లో వినియోగదార్ల సంఖ్య పెరగడం ఈ స్థాయి వృద్ధికి దోహదం చేయనుంది. సీజన్ తొలి వారం రూ.47 వేల కోట్ల వ్యాపారం జరిగే ఛాన్స్ ఉంది. ఫ్యాషన్ విభాగం గణనీయంగా దూసుకెళ్లనుంది. ద్వితీయ శ్రేణి నగరాల నుంచి కస్టమర్లు పెరగడమే ఇందుకు కారణం. అలాగే తొలిసారిగా ఆన్‌లైన్‌కు మళ్లిన వారు ఫ్యాషన్‌ను ఎంచుకుంటారు. ఫ్యాషన్‌బ్రాండ్స్ ఎక్కువ మొత్తంలో రంగ ప్రవేశం చేయనున్నాయి. మెరుగైన డీల్స్, నూతన ఆవిష్కరణల కారణంగా మొబైల్, ఎలక్ట్రానిక్స్ విభాగం బలమైన పనితీరు కనబర్చనుంది. లైవ్,విడియో కామర్స్‌తో ఆన్‌లైన్ షాపర్స్ సంఖ్య మరింత పెరుగుతుందని వివరించింది.

# ఈక్విటీ ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడుల రాక క్రమంగా తగ్గుతోంది. ఆగస్టులో కేవలం రూ.6,120 కోట్ల వరకే వచ్చాయి. అంతకు ముందు నెలలో వచ్చిన రూ.8,898 కోట్లతో పోలిస్తే 30శాతం తగ్గాయి. అంతే కాకుండా ఈ యేడాది ఏప్రిల్‌లో రూ.15,890 కోట్లు, మే నెలలో రూ.18,529 కోట్లు, జూన్‌లో రూ.15,495 కోట్ల చొప్పున వచ్చిన పెట్టుబడులు, తర్వాతి రెండు నెలల్లో గణనీయంగా తగ్గుముఖం పట్టినట్టు తెలుస్తోంది. మ్యూచువల్ ఫండ్స్ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫి) విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే, ఆగస్టులో వచ్చిన పెట్టుబడులు 2021 అక్టోబర్ తర్వాత అత్యంత కనిష్టస్థాయి కావడం విశేషం. అయితే ఈక్విటీల్లోకి నికర పెట్టుబడుల రాక 18వ నెలలోనూ నమోదైంది. సిప్ ద్వారా రూ.12,693 కోట్లు: ఫ్లెక్సీక్యాప్, లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మిడ్‌క్యాప్స్, స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి ఎక్కువ పెట్టుబడులు వచ్చాయి.




కొత్త పథకాల ఆవిష్కరణపై సెబి నియంత్రణ ఎత్తివేయడంతో ఎఎంసిలు పలు కొత్త పథకాల ద్వారా నిధులు సమీకరించాయి. హైబ్రిడ్ పథకాల నుంచి ఇన్వెస్టర్లు రూ.6,601 కోట్లను వెనక్కి తీసుకున్నారు. బంగారం ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ నుంచి రూ.38కోట్లు బయటకు వెళ్లిపోయాయి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో ఆగస్టులో రూ.12,693 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సిప్ ఖాతాల సంఖ్య అత్యంత గరిష్టస్థాయి 5.71కోట్లకు చేరింది. ఇక డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి ఆగస్టులో రూ.49,164 కోట్లు వచ్చాయి. జులైలో వచ్చిన రూ.4,930 కోట్లతో పోలిస్తే 10 రెట్లు పెరిగాయి.


## రెండేళ్లలో 18వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** దేశీయంగా సుస్థిరమైన విద్యుత్ వాహనాల వ్యవస్థను తీర్చిదిద్దాలంటే స్థానిక సరఫరా వ్యవస్థలను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారుల సమాఖ్య ఎస్ఎంఈవీ పేర్కొంది. పర్యావరణహిత వాహనాల అవసరంపై ప్రజలు తమ కుటుంబాలు, మిత్రుల్లో అవగాహన పెంచాలని సూచించింది. వరల్డ్ ఈవీ డే సందర్భంగా ఎస్ఎంఈవీ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 2024 నాటికి 18వేల చార్జింగ్ స్టేషన్లను కొత్తగా నెలకొల్పాలన్న ఢిల్లీ ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళికను ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇనిస్టిట్యూట్ (టెరి), ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ క్లీన్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రశంసించాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు ఇతర రాష్ట్రాలు కూడా ఈ తరహా వ్యూహాలు అమలు చేయాలని కోరాయి. ఈవీల వినియోగం పెద్ద ఎత్తున పెరగాలంటే చార్జింగ్ మౌలిక సదుపాయాలు సులభంగా అందుబాటులో ఉండేలా అభివృద్ధి చేయాల్సి ఉంటుందని టాటా పవర్ హెడ్ వీరేందర్ గోయల్ చెప్పారు. దేశీయంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింతగా పెరుగుతుందని మహీంద్రా అండ్ మహీంద్రా ఈడీ పేర్కొన్నారు. ఎంఅండ్ఎం వచ్చే యేడాది జనవరిలో తమ తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యువి మోడల్ ఎక్స్‌యూవీ 400ను వచ్చే యేడాది జనవరిలో ప్రవేశపెట్టే ప్రణాళికల్లో ఉంది.



## తెలుగు వాయిస్‌తో యుపిఐ చెల్లింపులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** యుపిఐ చెల్లింపు వ్యవస్థ గతంలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండేది. కానీ 'యుపిఐ 123పే' సేవలను ప్రారంభించిన తర్వాత ఫీచర్ ఫోన్ వినియోగదారులకూ ఆ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు ఫీచర్ ఫోన్ వినియోగదారులు తమకు నచ్చిన భాషలో మాట్లాడి యుపిఐ చెల్లింపులు చేయొచ్చు. ఇందుకోసం టోన్ ట్యాగ్ సంస్థ కొత్త సదుపాయాన్ని తీసుకొచ్చింది. ఈ సంస్థ దేశంలోని పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుల భాగస్వామ్యంతో యుపిఐ 123 పే సేవలను ఈ యేడాది ప్రారంభంలో లాంచ్ చేసింది. ప్రస్తుతం టోన్ ట్యాగ్ ఫస్ట్ వాయిస్ సొల్యూషన్‌తో ఈ సేవలను మరింత విస్తరించనున్నట్లు తెలిపింది. ఇది పట్టణ, గ్రామీణ భారతదేశం మధ్య ఉన్న డిజిటల్ చెల్లింపుల అంతరాన్ని తగ్గిస్తుందని ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, బెంగాలీ వంటి ప్రాంతీయ భాషల్లో యుపిఐ చెల్లింపులు చేసేందుకు అనుమతిస్తుందని పేర్కొంది. ప్రస్తుతం ఈ సేలు కొన్ని ప్రాంతీయ భాషలలో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే గుజరాతీ, మరాఠీ, పంజాబీ వంటి మరికొన్ని భాషలలో కూడా అందుబాటులోకి తీసుకొస్తామని ఆ సంస్థ వెల్లడించింది.




# వాణిజ్యం

## నికాన్ ఇండియా టార్గెట్ రూ.వెయ్యి కోట్లు !

**కోల్‌కతా, సెప్టెంబరు 11:** ఇమేజింగ్ ఉత్పత్తుల కంపెనీ నికాన్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.900 కోట్ల టర్నోవర్ సాధిస్తానన్న అంచనాతో ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.వెయ్యి కోట్ల టర్నోవర్ సాధించాలన్న లక్ష్యంతో ఉంది. ఈ వివరాలను నికాన్ ఇండియా ఎండి సజ్జన్ కుమార్ వెల్లడించారు. సరఫరా పరంగా సమస్యలు ఉన్నా, తయారీ వ్యయాలు పెరిగి మార్జిన్లపై ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, పండుగల విక్రయాలను దృష్టిలో పెట్టుకుని ధరలను పెంచ లేదని చెప్పారు. వార్షిక అమ్మకాల్లో 30-35 శాతం మేర ఓనమ్ నుంచి దీపావళి మధ్య నమోదవుతాయన్నా రు. కరోనా ముందస్తు అమ్మకాలను ఈ యేడాది అధిగమిస్తామని చెప్పారు. కెమెరా మార్కెట్ వార్షిక పరిమాణం రూ.3వేల కోట్లుగా ఉంటుందన్నారు. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లు, నిపుణులే తమ ఉత్పత్తుల విక్రయాలకు మద్దతు దారులుగా చెప్పారు. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్లు ఉపయోగించే ఆరంభస్థాయి నుంచి మధ్యస్థాయి కెమెరాల విక్రయాల్లో 45శాతం వృద్ధి ఉన్నట్లు తెలిపారు. విలువ పరంగా చూస్తే ఈ విభాగం వాటా ఇమేజింగ్ మార్కెట్లో 25శాతం ఉంటుందన్నారు. ఈ విభాగంలో తమకు మార్కెట్‌ను శాసించే నికాన్ జెడ్ 30 కెమెరా ఉన్నట్లు ప్రకటించారు. నిపుణులు వినియోగించే కెమెరాల విక్రయాల్లోనూ 20శాతం వృద్ధి ఉందని సజ్జన్ కుమార్ తెలిపారు.




### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 116 |
| డ్రెస్డ్ | (Dressed) | 138 |
| విత్ స్కిన్ | (with skin) | 200 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 228 |

## రిఫర్బిష్డ్ ఐఫోన్లకు ఆపిల్ చెక్ !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** రిఫర్బిష్డ్ ఐఫోన్లు (వినియోగించిన లేదా సెకండ్‌హ్యాండ్ ఫోన్లు) భారత్ మార్కెట్లో డంప్ చేయాలన్న వ్యూహాలను ఆపిల్ చెక్ చెప్పింది. రిఫర్బిష్డ్ ఐఫోన్లను దిగుమతి చేసుకుని భారతలో అమ్మేందుకు మేక్ ఇన్ ఇండియా వ్యూహంలో భారత ప్రభుత్వం నిరాకరించింది. అంతేకాకుండా ఇ-వ్యర్థాల ఉత్పత్తికి సంబంధించిన ఆందోళనల కారణంగా సెకండ్‌హ్యాండ్ ఐఫోన్ల దిగుమతికి ఆపిల్ అభ్యర్థనను కేంద్రం తిరస్కరించిన నేపథ్యంలో ఇలాంటి ఐఫోన్లను విక్రయించే ప్రణాళికలను ఆపిల్ రద్దు చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. భారత్ ఆపిల్ స్టోర్లు, సెకండ్‌హ్యాండ్ ఐఫోన్ల దిగుమతి విక్రయాల ద్వారా వినియోగదారులకు మరింత చేరువ కావడంతోపాటు, ఇక్కడి అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో విస్తరించాలనేది ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ ప్రణాళిక. ఈ క్రమంలో ఆపిల్ గత కొన్నేళ్లుగా సెకండ్ హ్యాండ్ ఐఫోన్‌లను దిగుమతి, విక్రయాల అనుమతిపై ప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. తక్కువ ధరకే 'ప్రీ-ఓన్డ్, సర్టిఫైడ్ ఫోన్ల విక్రయం ద్వారా మార్కెట్ వాటాను విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ కథ ముగిసినట్లు తెలుస్తోంది. కానీ భారతదేశంలో స్థానిక తయారీపై ప్రధానంగా దృష్టిపెడుతోందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఒకరు వెల్లడించారు. అయితే ఈ వార్తలపై ఆపిల్ అధికారికంగా స్పందించాల్సి ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96, ,Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14